25-04-2024
గురువారం
ఖమ్మం

సంపుటి 07, సంచిక: 144
పేజీలు: 8+8
వెల రూ. 5.00

Published from:
Khammam, Hyderabad,
Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

పద్నాలుగు వందల
నలభై రెండు నిమిషాలు
రూ॥100/- పేజీలు:96



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

# ALPHORES
## JUNIOR COLLEGES

**SUCCESS always Stands Firm. It's proven A"GAIN"
with TOP MARKS in IPE 1st & 2nd YEAR RESULTS 2024**



The Most Effectual Academician Dr.V.NARENDER REDDY garu, Chairman, with the ATTAINERS of the STATE TOP MARKS IPE 2nd YEAR 2024 RESULTS

991 M. PALLAVI H.T. No.2458269100 HYD-KRMGT CCode : 58396
991 D. SHIVANJALI H.T. No.2435208332 KNR-KTPL CCode : 35259
991 P. VISHWANI H.T. No.2435200663 KNR-KTPL CCode : 35259
991 KUNDARAPU MISRA H.T. No.2435212092 KNR-KTPL CCode : 35259
991 L. ASHMITHA H.T. No.2435201340 KNR-KTPL CCode : 35259
991 SANAVAR SHIFALI H.T. No.2433201615 MNCL CCode : 33214
991 M. MAHVEEN H.T. No.2431203567 NRML CCode : 31209
991 G. UMAKANTH H.T. No.2435207436 KNR-RK CCode : 35260
990 K. SRUTHI H.T. No.2435201331 KNR-BNR CCode : 35239
990 N. JOGESHWAR H.T. No.2459263596 HYD-GTKS CCode : 59352
990 P. JAGADEESH H.T. No.2438206463 HNK CCode : 38271
990 A. ANVITHA H.T. No.2436200519 JGTL CCode : 36202
990 A. PRASANNA H.T. No.2435207628 KNR-KTPL CCode : 35259
990 P. SATHWIKA H.T. No.2435211514 KNR-KTPL CCode : 35259
990 P. VARSHINI H.T. No.2435207256 KNR-MMT CCode : 35228
990 A. SAI SHASHANK H.T. No.2435211714 KNR-KB CCode : 35260

**MPC II YEAR**

993 K. KARTHIK BABU H.T. No.2435212426 KNR-KTPL CCode : 35231
993 T. SAHITHYA H.T. No.2435200757 KNR-KTPL CCode : 35259
992 L. HARSHITHA REDDY H.T. No.2435208183 KNR-MC CCode : 35230
992 B. NIHARIKA H.T. No.2435207660 KNR-KTPL CCode : 35259

**BiPC II YEAR**

990 CH. NIKHIL H.T. No.2459261612 HYD-GTKS CCode : 59352
990 B. AMITHA H.T. No.2435203127 KNR-MMT CCode : 35228
990 A. SRINIDHI H.T. No.2435211744 KNR-MMT CCode : 35228
989 M. SADHANA H.T. No.2431203640 NRML CCode : 31209
988 G. SNEHITHA H.T. No.2435212023 KNR-MC CCode : 35230
988 ASNA MAHVISH H.T. No.2435204154 KNR-MC CCode : 35230
988 A. SAHER H.T. No.2435203159 KNR-MMT CCode : 35228
987 V. HASINI H.T. No.2458268206 HYD-KRGT CCode : 58396
987 A. SAI NISHMA H.T. No.2435211059 KNR-MMT CCode : 35228

**MEC II YEAR**

974 M. VINAMRATHA H.T. No.2435202289 KNR-BNR CCode : 35239
974 G. MAHESH KUMAR H.T. No.2435201260 KNR-BNR CCode : 35231

**CEC II YEAR**

978 NIMRA AZMI H.T. No.2433201445 MNCL CCode : 33214
976 M. NASEER H.T. No.2436200494 JGTL CCode : 36206
974 N. JANVI H.T. No.2435209102 MNCL CCode : 35239

& Many More

**MPC I YEAR**

468 T. SHRUTHI H.T. No.2435100037 KNR-BNR CCode : 35239
468 CH. SRIHITHA H.T. No.2435112509 KNR-MC CCode : 35230
468 V. PRANAVI H.T. No.2435112617 KNR-MC CCode : 35230
468 A. SHASHI PREETHAM H.T. No.2435112514 KNR-APL CCode : 35262
468 K. VARSHITH H.T. No.2435100061 KNR-RK CCode : 35260
468 K. RUTHWIK H.T. No.2435112438 KNR-KTPL CCode : 35231
468 S. KARTHIKEYA H.T. No.2435112393 KNR-KTPL CCode : 35231
468 K. SUJAL H.T. No.2435100002 KNR-RK CCode : 35260



The Inspirational Dr.V.NARENDER REDDY garu, Chairman, with the ACHIEVERS of SPLENDOROUS ACCOMPLISHMENTS WITH THE STATE TOP MARKS in IPE I Year -2024 Results

**Congratulations ! Victorious ALPHORESIANS**

468 T. VARSHITHA H.T. No.2435101806 KNR-KTPL CCode : 35259
468 M. SRIVARSHA H.T. No.2435112475 KNR-KTPL CCode : 35259
468 P. GAYATHRI PRIYAMRUTHA H.T. No. 2435103234 KNR-KTPL CCode : 35259
468 E. PRASANNA H.T. No.2435100072 KNR-KTPL CCode : 35259
468 M. RUTHWIKA H.T. No.2435112624 KNR-KTPL CCode : 35259
468 G. LAXMIPRASANNA H.T. No.2435113896 KNR-MC CCode : 35230
468 K. ABHILASH H.T. No.2433100611 MNCL CCode : 33214
468 M. YASHWANTH H.T. No.2435103485 KNR-APL CCode : 35262

**MPC I YEAR**
**467**
**64 ALPHORESIANS**

**BiPC I YEAR**

438 B. NEELIMA H.T. No.2435100173 KNR-KTPL CCode : 35259
437 MD. ABDUL RAFAY AHMED H.T. No.2435100005 HNK CCode : 38271
437 N. JASHWANTH SAI H.T. No.2438111236 HNK CCode : 38271
437 K. AKSHAYA H.T. No.2435102026 KNR-KTPL CCode : 35259
437 G. RISHITHA H.T. No.2435102245 KNR-KTPL CCode : 35259
437 N. MALIHA H.T. No.2435108763 KNR-MC CCode : 31230
437 M. PREETHI H.T. No.2431102435 NRML CCode : 31209
437 S. KAVALPREETH KOUR H.T. No.2431102194 NRML CCode : 31209
437 HARSHITHA H.T. No.2436100516 JGTL CCode : 36202

**MEC I YEAR**

494 T. AKHIL H.T. No.2435104717 KNR-APL CCode : 35262
493 M. SAHASRA REDDY H.T. No.2435103525 KNR-BNR CCode : 35239
493 V. AKSHAY VARDHAN H.T. No.2435103312 KNR-APL CCode : 35262
490 M. SRIVALLIKA PATEL H.T. No.2433100079 MNCL CCode : 33214
490 V. RISHITHA H.T. No.2433102959 MNCL CCode : 33214

**CEC I YEAR**

492 S. SRUSTITHA H.T. No.2435105072 KNR-BNR CCode : 35239
491 B. GREESHMA H.T. No.2435105088 KNR-BNR CCode : 35239
490 K. SHIVACHARAN H.T. No.2436100660 JGTL CCode : 36202

THANKS TO PARENTS & STAFF

& Many More

KARIMNAGAR ✆ 91335 88857 | HANAMKONDA ✆ 91333 12830 | MANCHERIAL ✆ 91602 64443 | JAGTIAL ✆ 91602 74447 | NIRMAL ✆ 91602 94446 | HYDERABAD ✆ 92468 34441

# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

## ఇసిఐపైనే అందరి దృష్టి

ఏడు దశల సార్వత్రిక ఎన్నికల పర్వంలో ఒక ఘట్టం పూర్తయింది. రెండో దశకు రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)పై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అందుకు కారణం లేకపోలేదు. 'జై భవానీ', 'హిందూ' వంటి పదాలు వాడినందుకు శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాకరేకు నోటీసులు పంపిన ఇసిఐ, ప్రధాని నరేంద్ర మోదీ విషయంలో మాత్రం స్పందించలేదు. ముస్లింలను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫిర్యాదు చేసినా, ఇంత వరకూ నోటీసు పంపలేదు. అందుకే, నిష్పాక్షకంగా ఎన్నికలను జరిపిస్తుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వాస్తవానికి 1950 నుండి, ఇసిఐ ఒక అంపైర్‌గా వ్యవహరిస్తున్నది. స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థ ఎన్నికల తేదీలను నిర్ధారించడం, ఏర్పాట్లు చేయడం, వసతులు సమకూర్చడం మాత్రమే కాదు.. పక్షపాతం లేకుండా, న్యాయంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2023) కేసులో, ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల ఎంపికను ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ నిర్వహిస్తుందని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తిని ప్యానెల్ నుంచి తొలగించడంపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. ఏదిఏమైనా, ఇసిఐకి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన స్వతంత్ర ప్రతిపత్తిని ఎవరూ తీసివేయలేరు. ఎవరికీ భయపడకుండా, ఎవరి పంచన చేరకుండా ఇసిఐ తన కర్తవ్యాన్ని ఇసిఐ నిర్వర్తించాలి. ప్రజల నమ్మకాన్ని సంపాదించుకోవాలి.

## ఎంఇసి అమలవుతున్నదా?

మోడల్ ఎలక్షన్ కోడ్ (ఎంఇసి) సమర్థవంతంగా అమలవుతున్నదా అన్నది అనుమానంగానే ఉంది. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత, గత వారం చివరి నాటికి సుమారు మూడు లక్షల ఫిర్యాదులు అందాయి. వీటిలో ఎక్కువ శాతం ప్రధాని నరేంద్ర మోదీపై వచ్చినవే కావడం విశేషం.

పశ్చిమ బెంగాల్‌లో ఆయన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)ను తన రాజకీయ ప్రయోజనాలకు దుర్వినియోగం చేశారన్న ఫిర్యాదులు ఉన్నాయి.

రాజస్థాన్‌లో, ఛత్తీస్‌గఢ్‌లో ముస్లింలకు వ్యతిరేకంగా మోదీ చేసిన పలు వ్యాఖ్యలు, ఆరోపణలపైన కూడా ఎక్కువ మంది పౌరులు ఇసిఐకి ఫిర్యాదు చేశారు. అయితే, ఎన్నికల కోడ్‌ను అనుసరించడం లేదని పేర్కొంటూ, ప్రధానికి ఇసిఐ ఇప్పటి వరకూ ఒక్క నోటీసు కూడా జారీ చేయలేదు. కనీసం, అలాంటి మాటలను వాడొద్దని హితవు కూడా పలకలేదు.

బిజెపి నేతృత్వం వహిస్తున్న ఎన్‌డిఎలోని పార్టీలకు చెందిన నాయకులపై వచ్చిన ఏ ఒక్క ఫిర్యాదుపైన కూడా ఇసిఐ దృష్టి పెట్టలేదు. ఎంఇసికి, కొన్ని పార్టీలు, అభ్యర్థులు వ్యవహరిస్తున్న తీరుకు ఎక్కడా సారూప్యం లేదు. అందుకే, ఎన్నికల కోడ్ అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇవిఎంల వయసు ఇరవై ఏళ్లు



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం)ల పనితీరు, నిర్వహణ, హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం వంటి అంశాలపై విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ అంశం సుప్రీం కోర్టు వరకూ చేరిన నేపథ్యంలో, ఇవిఎంల రంగ ప్రవేశం నుంచి ఇప్పటి వరకూ కొనసాగిన ప్రస్థానాన్ని ప్రస్తావించుకుందాం. దేశంలో ఇవిఎంలను ప్రవేశపెట్టి రెండు దశాబ్దాలు పూర్తయింది. ఈ రెండు దశాబ్దాలకాలంలో ఇవిఎంలు ప్రశంసల జల్లులతో ప్రారంభమై చివరకు సందేహాస్పదంగా మారిపోయాయి. 2004లో మొదటిసారి పార్లమెంటు ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం)లు రంగ ప్రవేశం చేశాయి. ఒక్క బటన్ నొక్కితే చాలు మన ఓటు కోరిన పార్టీకి చేరుతుంది. అప్పటివరకూ చదువుకున్న ఓటర్లు, చదువుకోని ఓటర్లు ఎదుర్కొన్న సమస్యలన్నీ పరిష్కారమైపోయాయని అదరూ సంతోషించారు. కానీ అసలు సమస్యలు, సందేహాలు, అనుమానాలు, ఆరోపణలు, విమర్శలు, ప్రతివిమర్శలు ఆ తర్వాతే ప్రారంభమయ్యాయి. ఇప్పటికీ ఆ సందేహాలు అలాగే మిగిలిపోయాయి. ఈ రెండు దశాబ్దాల కాలంలో ఇవిఎంల ప్రయాణం ఎంతో సంఘటనాభరింతంగా, చరిత్రాత్మకంగా గడిచింది. ఒకనాడు ఇవిఎంలు రాకముందు రిగ్గింగ్ జరిగేది. ఓటర్లకు ఓట్లు వేసే అవకాశం ఉండేదికాదు, చివరి గంటల్లో ఓటు వేయని ఓటర్ల ఓట్లు ఇష్టానుసారంగా వేసుకునేవారు. ఓట్ల లెక్కింపులో గందరగోళం చెలరేగేది. మళ్ళీ మొదటినుండీ కౌంటింగ్ చేయాలనే డిమాండ్లు ఉండేవి. ఇవిఎంలు వచ్చాక అంతా సర్దుమణిగిపోయిందని భావించారు. చాలా తక్కువ సమయంలోనే ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయనీ, అక్రమాలకు చాలా చాలా తక్కువ అవకాశాలు ఉన్నాయనీ సమస్యలు పరిష్కారమయ్యాయనీ అంతా అనుకున్నారు. 1977లో మొదటిసారి ఇవిఎం భావన పురుడుపోసుకుంది. అణుశక్తి విభాగం మార్గదర్శకత్వంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఇసిఐఎల్) మొదటిసారి 1979లో ఇవిఎంను తయారు చేసింది.

1980 ఆగస్టు 6వ తేదీన అన్ని రాజకీయపార్టీల నాయకుల సమక్షంలోనూ ఎన్నికల సంఘం ఇవిఎంల పనితీరును ప్రదర్శించి చూపించింది. అందరూ ఈ విషయంలో పూర్తిగా సంతృప్తి చెందిన తర్వాత రాజ్యాంగంలోని 324వ అధికరణరకు అనుగుణంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1982 మే 19న ప్రయోగ ప్రాతిపదికపై కేరళలోని పరూర్ నియోజకవర్గంలోని 50 పోలింగ్ కేంద్రాలలో ఇవిఎంలను ప్రవేశపెట్టారు. ఐతే తర్వాత ఇవిఎంల నిబంధన చట్టంలో చేర్చకుండావాడుతున్నారని సుప్రీంకోర్టులో కేసు దాఖలైంది. ఐతే కోర్టు అదితమ పరిధిలో కిరాదని పేర్కొన్నప్పటికీ ఎన్నికను నిలిపివేసింది. తర్వాత ఆ ఫలితాలను పక్కన పెట్టేశారు. 1988 డిసెంబరులో ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణ చేశారు. 61 ఎ పేరుతో ఇవిఎంలను అమలులోకి తెచ్చేందుకు వీలుగా ఒక కొత్త నిబంధనను చేర్చారు. 1989 మార్చి 15 వ తేదీన ఈ సవరణ అమలులోకి వచ్చింది. బెంగళూరులోని రక్షణ రంగ ప్రభుత్వ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ప్రోటోటైప్ ఇవిఎంను ప్రదర్శించి చూపించింది. తర్వాత ఇసిఐఎల్‌తోపాటు దానిని కూడా ఉపయోగించేందుకు ఎంపిక చేశారు. 1990లో కేంద్ర ప్రభుత్వం దినేశ్ గోస్వామి నాయకత్వంలో ఎన్నికల సంస్కరణలకోసం ఒక కమిటీ వేసింది. దేశంలోని జాతయ రాష్ట్రస్థాయీ పార్టీల నాయకులు ఈ కమిటీలో ఉన్నారు. సాంకేతిక నిపుణుల బృందం పర్యవేక్షణలో ఇవిఎంలను తనిఖీ చేయాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. ఇక తర్వాత ఎలాంటి ఆలస్యం లేకుండా 1998లో సాధారణ ఏకాభిప్రాయం వచ్చింది. దాంతో మధ్యప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇవిఎంలను ప్రవేశపెట్టారు. 1999లో 46 పార్లమెంటరీ నియోజకవర్గాలకు, 2000 ఫిబ్రవరిలో హర్యానా ఎన్నికల్లో 45 నియోజకవర్గాల్లో ఇవిఎంలను ఉపయోగించారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో 543 నియోజకవర్గాలలో ఇవిఎంలను అమలులోకి తీసుకువచ్చారు. 2001లో ఇవిఎంలలో సాంకేతికంగా చాలా మార్పులు చేశారు. 2006లో ఇవిఎంలను మరింతగా మార్పులు చేసి ఉన్నంతంగా తీర్చిదిద్దారు. 2006కు ముందు ఉపయోగించిన ఇవిఎంలను ఎం 1 ఇవిఎంలుగా పిలిచారు.2006–2010 మధ్యకాలంలో తయారుచేసిన ఇవిఎంలను ఎం 2 లుగా పిలిచారు. 2013లో తాజాగా తయారు చేసిన ఇవిఎంలను ఎం 3 గా పిలుస్తున్నారు. క్రమంగా వీటిని మెరుగుపరుస్తూ వచ్చారు. వివిప్యాట్‌లను ప్రవేశపెట్టేందుకు 2013లో ఎన్నికల సంఘం నిబంధనలను (1961) మార్పు చేశారు. నాగాలాండ్‌లో మొదటిసారి అసెంబ్లీ ఉప ఎన్నికల్లో వాటిని ఉపయోగించారు. ఇవిఎం ఖరీదు తాత్కాలికంగా రూ.7,900 (ఒక బ్యాలెట్ యూనిట్)లుగా, ఒక కంట్రోల్ యూనిట్ ఖరీదు రూ.9,800లుగా, ఒక వివిప్యాట్ ఖరీదు రూ.16,000 గా ఉండేది. ఎన్నికల సంఘం ప్రకారం ఇప్పటివరకూ బాహాటత్వంలో లోపం లేదు. దేశంలో ప్రతిపక్షంలో ఉన్న పలు పార్టీలు, ''ఇండియా'' కూటమి పార్టీ నాయకులు అన్ని నియోజకవర్గాలలో ఇవిఎంలతో స్లిప్పులు కూడా జత సరిపోవాలని డిమాండ్ చేశాయి. ఇవిఎంల చెల్లుబాటున, బాహాటత్వాన్ని ప్రశ్నించాయయి.కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ కూడా ఇవిఎంలపై సందేహాలు వ్యక్తం చేశారు. వీటిని ఆయన ''మోడీ ఓటింగ్ మెషీన్లు'' (ఎంవిఎం) గా అభివర్ణించారు. ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి కూడా బ్యాలట్ పద్ధతిలో ఓట్లు వేసే విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఐతే ఎన్నికల సంఘం ఈ డిమాండ్‌ను తిరస్కరించింది. పార్లమెంటుఈ విధానాన్ని ఆమోదించిందని, చట్టపరంగా ఇవి చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. ఇవిఎంలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు రాజకీయపార్టీలకు సర్దిచెప్పే బాధ్యత తమదేనని ప్రస్తుత భారత ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ ఇటీవల ప్రకటన చేశారు. ఇరవై సంవత్సరాలుగా ఎన్నికల్లో ఇవిఎంలను ఉపయోగిస్తున్నామనీ, వీటి విశ్వసనీయతను ప్రశ్నించిన అందరికీ అనుకూలంగానే ఇన్నాళ్ళూ ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతూ వస్తున్నాయనీ రాజీవ్ కుమార్ అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు తమ ఓటమికి ఇవిఎంలే బాధ్యత అంటూ వాటిని ఫుట్‌బాల్ ఆడుకుంటున్నాయని భారత ఎన్నికల సంఘం విశ్రాంత ప్రధాన అధికారి సునిల్ ఆరోరా వ్యాఖ్యానించారు. ''ఇవిఎంలలో అవకతవకలు చేయడం సాధ్యంకాదు, అవి యంత్రాలు, కుట్రలు వంటి భయాలకు అవన్నీ అతీతం, చాలా కట్టుదిట్టమైన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ యంత్రాలు పనిచేస్తాయి, కాకపోతే అప్పుడప్పుడు సాంకేతికంగా సమస్యలవల్ల కాసేపు మొరాయిస్తూ ఉంటాయి, ఈ విధమైన సాంకేతిక సమస్యలు సహజం'' అని ఆయన అన్నారు. ఐతే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇవిఎంలు కేవలం ప్రత్యక్ష ఎన్నికలకు తప్ప రాజ్యసభ ఎన్నికలకు, రాష్ట్రపతి ఎన్నికలకు మాత్రం పనిచేయవు!!

## రాష్ట్రంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు వీరే

| లోక్‌సభ స్థానం | కాంగ్రెస్ | బిఆర్ఎస్ | బిజెపి |
|---|---|---|---|
| ఆదిలాబాద్(ఎస్‌టి) | ఆత్రం సుగుణ | ఆత్రం సక్కు | జి.నగేశ్ |
| పెద్దపల్లి (ఎస్‌సి) | గడ్డం వంశీ కృష్ణ | కొప్పుల ఈశ్వర్ | గోమాస శ్రీనివాస్ |
| కరీంనగర్ | వి.రాజేందర్‌రావు | బి.వినోద్‌కుమార్ | బండి సంజయ్ |
| నిజామాబాద్ | టి.జీవన్‌రెడ్డి | బాజిరెడ్డి గోవర్ధన్ | ధర్మపురి అరవింద్ |
| జహీరాబాద్ | సురేశ్ శెట్కార్ | గాలి అనిల్‌కుమార్ | బి.బి.పాటిల్ |
| మెదక్ | నీలం మధు | పి.వెంకట్రామిరెడ్డి | రఘునందన్‌రావు |
| మల్కాజిగిరి | పట్నం సునీత | రాగిడి లక్ష్మారెడ్డి | ఈటల రాజేందర్ |
| సికింద‌రాబాద్ | దానంనాగేందర్ | టి.పద్మారావు | జి.కిషన్‌రెడ్డి |
| హైదరాబాద్ | వలీవుల్లా సమీర్ | జి.శ్రీనివాస్‌యాదవ్ | కె.మాధవి లత |
| చేవెళ్ళ | జి.రంజిత్‌రెడ్డి | కాసాని జ్ఞానేశ్వర్ | కొండా విశ్వేశ్వర్‌రెడ్డి |
| మహబూబ్‌నగర్ | వంశీచంద్‌రెడ్డి | ఎం.శ్రీనివాస్‌రెడ్డి | డి.కె.అరుణ |
| నాగర్‌కర్నూల్(ఎస్‌సి) | మల్లు రవి | ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ | పి.భరత్‌ప్రసాద్ |
| నల్లగొండ | కె.రఘువీర్‌రెడ్డి | కంచర్ల కృష్ణారెడ్డి | సైదిరెడ్డి |
| భువనగిరి | చామల కిరణ్‌రెడ్డి | క్యామ మల్లేశ్ | బూర నర్సయ్య గౌడ్ |
| వరంగల్ (ఎస్‌సి) | కడియం కావ్య | ఎం.సుధీర్ కుమార్ | ఆరూరి రమేశ్ |
| మహబూబాబాద్(ఎస్‌టి) | బలరామ్ నాయక్ | మాలోత్‌కవిత | అజ్మీరాసీతారామ్ నాయక్ |
| ఖమ్మం | ఆర్.రఘురామ్‌రెడ్డి | నామ నాగేశ్వరరావు | తాండ్ర వినోద్ రావు |

## కాంగ్రెస్‌కు కలిసి రానున్న సిపిఐ పొత్తు

### సింగరేణిలో బలంగా ఎఐటియుసి క్యాడర్

### వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధిః** వరంగల్ ఎంపి సెగ్మెంట్‌లో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భూపాలపల్లి నియోజకవర్గం కీలకం కానుంది. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంఎల్‌ఏగా పోటీచేసిన గండ్ర సత్యనారాణరావు కు నియోజకవర్గ ప్రజలు 50వేల ఓట్ల మెజార్టీని ఇచ్చి ఆశీర్వదించారు. నియోజకరవర్గంలో 2,34,620 వేల ఓట్లు ఉండగా అందులో గండ్ర సత్యనారాయణరావుకు 1,23,116 వేల ఓట్లు వేశారు. ఈ వరంగల్ ఎంపి ఎన్నికలలో అదిష్టానం ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ తగ్గకుండా ఓట్లు వేయించాలని అదిష్టానం గండ్ర సత్యనారాయణరావుకు ఆదేశాలు ఇచ్చారు. దానికి అనుగుణంగా తగ్గేదేలే.. అంటు సత్యనారాయణరావు లక్షమెజారీటి లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దీనికితోడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సిపిఐతో పొత్తు పెట్టుకోవడంతో నియోజకవర్గంలో బలమైన ఎఐటియుసి సింగరేణి ఓట్లు మరింత కలిసొచ్చే అవకాశం ఉంది. భూపాలపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే బిఆర్ఎస్ నుండి వలసలజోరు కొసాగుతూనే ఉంది. ఈ మధ్య కాలం లో ఇంకా చేరికలు కాంగ్రెస్ పార్టీలో పెరిగాయి. ఇంకా ఈ చేరికలు ఆగడంలేదు. జెడ్‌పిటిసిలు,ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో గులాబి పార్టీ ఊపిరి సలపకుండా ఉక్కిరి బిక్కిరి అవుతుంది. నియోజకవర్గం మొత్తం ఖాళీ అయ్యే అవకాశం ఉన్న ది. దీనికి తోడు నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణరావుతో టిడిపిలో ఉన్న పాత క్యాడర్ మొత్తం కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవలే సర్పంచ్‌ల పదవీకాలం ముగియదంతో తాజా మాజీలంతా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి బలమైన క్యాడర్‌ను పార్టీలో చేర్చకొని కొత్తపాత తేడా లేకుండా సమన్వయంతో పనిచేసే విధం గా సత్యనారాయణరావు పావులు కదుపుతున్నాడు. ఇప్పటికే నియోజవర్గంలో మండల, జిల్లా స్థాయిలో కార్యకర్తల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. అట్లాగే జిల్లా, నియోజకవర్గంలో మండల, గ్రామ స్థాయిలో కార్యకర్తలతో బూత్ కమిటీలు ఏర్పాటు చేసి ఎంపి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి మంత్రంపై గురిపెట్టారు. నియోజవర్గంలో గత ప్రభుత్వం చేసిన అవినీతి భూకబ్జాలు ప్రజల్లోకి తీసుకెల్లె ప్రయత్నం చేస్తున్నారు. నూతన ఒరవడితో పేదవాడి సమస్యలు తీర్చే విధంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ పరిపాలన సాగిస్తున్నారు.

భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో వివిధ ప్రాంతాల ప్రజలు, విభిన్న రకాల మనస్తత్వాల ప్రజలు ఉంటారు. ఒక పక్క జెన్కో, మరొక పక్క సింగరేణి ఉద్యోగులు ఉన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇదిలాఉంటే భూపాలపల్లిలో సింగరేణి కార్మికుల ఓట్లు సుమారు 12వేలు ఉంటాయి. గెలుపు ఓటమిలు డిసైడ్ చేసేది సింగరేణి కార్మిక ఓట్లే పట్టణంలో కీలకంగా మారనున్నాయి.

**కాంగ్రెస్‌కు కలిసిరానున్న సిపిఐ పొత్తు :** భూపాలపల్లి నియోజకవర్గం ఏర్పాటు కంటే ముందు భూపాలపల్లి పరకాల నియోజకవర్గం కింద ఉండేది. గతంలో పరకాల నియోజకవర్గం నుండి సిపిఐ ఎంఎల్‌ఏగా పోతరాజు సారయ్య ప్రాతినిధ్యం ఉండేది. దీంతో భూపాలపల్లి నియోజకవర్గంలో కొన్ని మండలాల్లో సిపిఐ కి మొగుళ్లపల్లి, చిట్యాల, రేగొండ మండలాల్లో కొంత ప్రభావం ఉంటుంది. అట్లాగే భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ అనుబంధ సంఘమైన ఎఐటియుసి క్యాడర్ బలంగా ఉంటుంది. ఈ మధ్యకాలంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్‌తో పొత్తుపై స్పష్టత ను ఇచ్చారు. మతతత్వ పార్టీ బిజెపిని ఓడించాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేయాలని నిర్ణయించడంతో ఎఐటియుసి సింగరేణి కార్మిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశం ఎక్కువగా ఉంది.

కమ్యూనిస్టులుగా మనం ప్రజలకు న్యాయం జరిగే విధంగా బిజెపి అవలంబిస్తున్న విధానాలు ప్రభుత్వ రంగసంస్థలను ఆదాని అంబానికి అప్పజెప్పి ప్రభుత్వ రంగసంస్థలను నిర్వర్యం చేస్తున్న బిజెపిని ఓడిస్తేనే రైతులకు ప్రజలకు కార్మికులకు న్యాయం జరిగే విధం గా సిపిఐ నిర్ణం తీసుకోవడం జరిగింది. గత అసెంబ్లి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతుతోనే ఇక్కడ గండ్ర సత్యనారాయణరావు భారీ మెజార్టీ వచ్చిందని అదే మళ్లీ ఈ ఎంపి ఎన్నికల్లో రిపీట్ అవుతుందని చెప్పవచ్చు. ఏదేమైన కాంగ్రెస్ పార్టీకి సిపిఐ మద్దతు కలిసివచ్చే అంశంగా ఉందని ప్రజల్లో చర్చ జరుగుతుంది.

## కూలీలకు ఉపాధిమార్గం వేసింది మేమే

### కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మిదేవి పల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కూలీలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని, నిరుపేద గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో సోనియా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రుపొందించారని గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికి వంద రోజులకు మించి పని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారీ వేతనం రూ.లు 400 పెంచుతామని హామీ ఇచ్చారు. వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీల బోనస్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పక్షపాతి అని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. రాబోయే ఎంపి ఎన్నికలలో తనకు అండగా నిలవాలని కోరారు. నిరుపేద కూలీలకు పని కల్పించాలని సంకల్పంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి ఏటా నిధులు కేటాయింపు తగ్గిస్తూ మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళల సాదికారికత కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, రూ.500కే సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.

రాబోయే ఖరీఫ్ నాటికి రుణ మాఫీ చేస్తామని అన్నారు. నిజామాబాద్ ఎంపి గా తనకు ఓటు వేసి గెలిపించాలని, అన్ని వర్గాల సమస్యలపై పార్లమెంట్‌లో గళం ఎత్తి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలా జెమున శ్రీనివాస్, బీర్పూర్ ఎంపిపి మాసర్తి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రా రాంచందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భూక్య సరళ, పిఎసిఎస్ చైర్మన్ నరసింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పూర్ణ చందర్ రెడ్డి, ఎంపిటిసిలు తాజా మాజీ సర్పంచులు పంపార్తి లక్ష్మి, బొడ్డు పల్లి రాజన్న, ఆకుల జెమున రాజారెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, నాయకులు రంజిత్, బాధినేని లక్ష్మి నారాయణ, రమణ, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రేమానందం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు కాంగ్రెస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎఐసిసి నిర్ధిష్టమైన ఆదేశాల మేరకు చేరికల కోసం కమిటీ ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ పార్టీ భావ సారూప్యత, సిద్ధాంతం నమ్మకం, అవగాహన ఉన్న నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని అధిష్టానం నిర్ణయించింది. కమిటీలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌లు జగ్గారెడ్డి, ఎంఎల్‌సి మహేశ్ కుమార్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యాక్షుడు కోదండ రెడ్డిలను నియమించారు. 25, 26 తేదీలలో గురు, శుక్రవారం రెండు రోజుల పాటు గాంధీ భవన్‌లో చేరికలు ఉంటాయని టిపిసిసి వర్గాలు వెల్లడించాయి.

## పాలమూరును ఎడారిగా మార్చి మళ్లీ ఓట్లు అడగడం విడ్డూరం

### కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** 10 ఏండ్లు నిర్లక్ష్యంతో పాలమూరు జిల్లాను ఎండబెట్టి ప్రజల అభివృద్ధిని అడ్డుకున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలే మళ్లీ గ్రామాల్లో ఓట్లు అడగడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సిడబ్ల్యుసి సభ్యుడు చల్లా వంశీచందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్లమెంటు స్థాయి బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. పేరుకే డికె అరుణ జాతీయ నాయకురాలు సిద్ధాంతాలు పట్ల నిబద్ధత ఉండదు, ప్రాంతం పట్ల మమకారం ఉండదని ఆయన అన్నారు. ప్రజలంటే ఓటేసే గొర్రెలుగా భావించే బిజెపి నాయకులకు ప్రజల విలువ, ప్రజాస్వామ్య స్ఫూర్తి, అభివృద్ధి సూత్రం తెలియదని ఇలాంటి నాయకుల వల్ల అభివృద్ధిని ఆశించడం శూన్యమని ప్రజలందరూ గ్రహించాలని ప్రజలను కోరారు. తన స్వార్థ రాజకీయాల కోసం ఈ ప్రాంతాన్ని అంగట్లో సరుకుల వలె అమ్మేస్తుందే తప్పా పాలమూరు అభివృద్ధి కోసం పనిచేయదని అన్నారు. అలా పనిచేస్తే నరేంద్ర మోడీ ప్రభుత్వంతో మాట్లాడి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీ య హోదా తెచ్చేందని గుర్తు చేశారు. బిజెపి పార్టీకి, డికె అరుణకు ఓటేస్తే ప్రజలందరిని బలిపశువులను చేస్తారె తప్పా ఈ ప్రాంతాన్ని ప్రగతి రథ చక్రాలుగా ఆమె మార్చలేరని ఆరోపించారు.

పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసే అవకాశం అనాడు బూర్గుల రామకృష్ణరావుకు, నేడు రేవంత్‌రెడ్డికి వచ్చిన ఈ తరుణంలో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా మహబూబ్‌నగర్ ఎంపి స్థానాన్ని గెలిపించి మన ఆత్మగౌరవాన్ని పాలమూరు జిల్లా ప్రతిష్టను జాతీయ స్థాయిలో పెంపొందించే విధంగా రేవంతన్నను గెలిపించాలని కోరారు. అందుకే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి బూత్‌స్థాయిలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసి ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన ప్రాంత అభివృద్ధి కోసం ఏకమై కదలండి. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయండి, తనను గెలిపించండి. మీ సేవకుడినై అహర్నిశలు శ్రమించి అభివృద్ధి కోసం పనిచేసి సాధిస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ఎంఎల్ఎ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎంఎల్ఎ మధుసూదన్‌రెడ్డి, బిసి కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ రెడ్డితో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ బూత్ అధ్యక్షులు సమావేశంలో ఎంపి అభ్యర్థి, సిడూబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు సంజీవ్ కుమార్ ముదిరాజ్, వినోద్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, మిథున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

25-04-2024
గురువారం
ఖమ్మం

సంపుటి 07, సంచిక: 144
పేజీలు: 8+8
వెల రూ. 5.00

Published from:
Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★




# హరీశ్.. రాజీనామా పత్రం జేబులో పెట్టుకో



## ఆగస్టు 15లోగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం
## వరంగల్‌ను రెండవ రాజధాని చేస్తాం
## కెసిఆర్ చచ్చిన పాము, బిఆర్ఎస్‌కు డిపాజిట్లు రావు
## వరంగల్, సికింద్రాబాద్ సభల్లో సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం / హన్మకొండ / హైదరాబాద్

"ఆగస్టు 15వ తారీఖున రాష్ట్రంలోని రైతాంగానికి రూ. 2 లక్షల రుణమాఫీ చేసి రైతులందరికీ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తీసుకువస్తాం. హరీశ్‌రావు శాసనసభకు రాజీనామా చేయడానికి నీ రాజీనామా పత్రాన్ని జేబులో పెట్టుకుని సిద్ధంగా ఉండు. ఆగస్టు 15 తారీన నీకు ఫోన్ చేస్తాను" అని టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్‌ను రెండవ రాజధానిని చేస్తామని, వరంగల్ నుండి హైదరాబాద్ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మించి మామునూరు విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని రేవంత్‌రెడ్డి చెప్పారు. వరంగల్‌లో చెత్త సమస్యను పరిష్కరించడానికి తాను ఒక ప్రణాళికబద్ధమైన విధానాన్ని రూపొందిస్తానని, ఈ ప్రాంతంలో ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టును తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తానని సిఎం రేవంత్



రెడ్డి హామీ ఇచ్చారు. హనుమకొండలోని మడికొండ ప్రాంతంలో బుధవారం జరిగిన వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం ఎన్నికల ప్రచార బహిరంగసభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరంగల్ ప్రాంతంలోని ప్రజలందరూ నీతి నిజాయితీతో తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన గొప్ప వీరులన్నారు. వరంగల్‌లోని ఎస్ఆర్ఎస్‌పి స్టేజి వన్, స్టేజ్ టు ద్వారా ప్రతి తరువాయి 7లో

# సవాల్ స్వీకరిస్తున్నా



**సంగారెడ్డి:** రుణమాఫీ అంశంపై సిఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అన్ని గ్యారంటీలతో పాటు రుణమాఫీ హామీని ఆగస్టు 15లోపు నెరవేరుస్తానని సిఎం ప్రమాణం చేయాలని ఆయన సవాల్ విసిరారు. సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు. వసిఎం సవాల్‌ను స్వీకరిస్తున్నా. ఇచ్చిన హామీలను అధికార పార్టీ నెరవేర్చేలా చేసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. శుక్రవారం అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపం తరువాయి 7లో

# జైలు చూసి భయపడం



## 12 మంది ఎంపిలను గెలిపిస్తే భూమి, ఆకాశం ఒకటి చేసేంత పోరాటం
## రోడ్ షోలో మాజీ సిఎం కెసిఆర్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ

లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 10–12 ఎంపిలను గెలిపిస్తే తెలంగాణలో భూమి, ఆకాశం ఒక్కటి చేసేంత పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచాలంటే బిఆర్ఎస్‌కు బలమివ్వాలని, ఆ పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ అన్నారు. బుధవారం రాత్రి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రోడ్డు షో ప్రారంభించి స్థానిక రాజీవ్ చౌక్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తనను జైలుకు తరువాయి 7లో

# ఇంటర్మీడియట్‌లో బాలికలదే హవా

## ప్రథమ సంవత్సరంలో 68.35%, ద్వితీయ సంవత్సరంలో 72.53% బాలికలు ఉత్తీర్ణత
## మొదటి ఏడాదిలో తొలి స్థానంలో రంగారెడ్డి, చివరిలో స్థానంలో కామారెడ్డి
## 2వ ఏడాదిలో ములుగు జిల్లా ఫస్ట్, కామారెడ్డి జిల్లా లాస్ట్
## మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ



ప్రజాపక్షం/హైదరాబాద్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9.81 లక్షల మంది పరీక్షలకు హాజరవ్వగా, మొదటి ఏడాదిలో (60.01 శాతం) 2.87,261 మంది, ద్వితీయ సంవత్సరంలో (64.19 శాతం) 3.22 ,432 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. హైదరాబాద్, నాంపల్లిలోని ఇంటర్ బోర్డ్ కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి తరువాయి 7లో



# సామాజిక 'ఎక్స్‌రే' అంటే మోదీ వణుకుతున్నారు!

## కుల గణనను ఏ శక్తీ ఆపలేదు : రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ దాడిని ముమ్మరం చేశారు. తమకుతాము గా దేశభక్తులమని చెప్పుకునే వారు కులగణన 'ఎక్స్‌రే' చూసి భయపడుతున్నారని, కులగణనను ఏశక్తి అడ్డుకోలేదని స్పష్టం చేశారు. బుధవారం రాహుల్‌గాంధీ ఢిల్లీలో నిర్వహించిన 'సామాజిక న్యాయ సమ్మేళన్'లో పాల్గొని మాట్లాడారు. కులంపై తనకు పెద్దగా ఆసక్తిలేదని కానీ, అందరీ న్యాయం జరగాలన్నారు. అన్యాయం జరుగుతున్న 90 శాతం జనాభాకు న్యాయం చేయడానికి కులగణన చేయాలన్నదే తన జీవిత లక్ష్యమన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేసే తరువాయి 7లో

# ఖమ్మంకు రఘురామ్‌రెడ్డి

## మిగతా మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

ప్రజాపక్షం/ హైదరాబాద్



తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా బుధవారం రాత్రి విడుదలైంది. తీవ్ర పోటీ నెలకొనడంతో ఆలస్యంగా నామినేషన్‌లకు ఒక రోజు ముందు తరువాయి 8లో

# అబద్ధాలతో కెసిఆర్ గోబెల్స్ ప్రచారం

## కృష్ణా నదీ జలాల్లో దారుణ మోసం
## ఉమ్మడి ఎపి కంటే ఎక్కువ దోపిడీ
## మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్



మాజీ ముఖ్యంత్రి కెసిఆర్ హయాంలో 7031 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే, తాము (కాంగ్రెస్ ప్రభుత్వం) 7200 కేంద్రాలను ఏర్పాటు చేశామని నీటి పారుదల శాఖమంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా నదీ జలాల విషయంలో కెసిఆర్ దారుణంగా మోసం చేశారని, నీటి తరువాయి 7లో

### వారంలో 'కాళేశ్వరం' మధ్యంతర నివేదిక

వారం రోజుల్లో 'కాళేశ్వరం ప్రాజెక్ట్' మధ్యంతర నివేదిక వస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా పనులను చేపడుతామని, నిపుణుల తో పనులు చేయిస్తామని స్పష్టం చేశారు.






ప్రజాపక్షం
గురువారం, ఏప్రిల్ 25

# కాకరేపుతున్న సవాళ్లు

తెలంగాణలో ఉష్ణోగ్రతతోపాటు ఎన్నికల కాక శృతిమించుతోంది. అసెంబ్లీ ఎన్నికలు (2023 నవంబర్ 30) జరిగిన ఐదున్నర మాసాల్లోనే లోక్‌సభ ఎన్నికలు గత కెసిఆర్ ప్రభుత్వం కొనితెచ్చి పెట్టిన తద్దినమే. 2014లో మాదిరి లోక్‌సభ – శాసనసభ ఎన్నికలు ఒకేసారి జరగాల్సి ఉండె. అయితే కెసిఆర్ తొలిప్రభుత్వం తన రాజ్యాంగ హక్కును ఉపయోగించుకుని షెడ్యూలు ప్రకారం 2019 మేలో జరగాల్సిన శాసనసభ ఎన్నికలను ఆర్నెల్లు ముందుగా నిర్వహింపచేసుకుంది. తిరిగి అధికారంలోకి వచ్చింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అనూహ్యంగా అధికారం కోల్పోయి కాంగ్రెస్ చేతికి అధికారం రావటంతో కిందపడ్డవారు పైచేయి సాధించటానికి, తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచటానికీ లోక్‌సభ ఎన్నికలను ఉపయోగించుకుంటున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బిఆర్‌ఎస్–కాంగ్రెస్ మధ్య సవాళ్లు – ప్రతి సవాళ్లను ఈ నేపథ్యం నుంచే చూడాలి. బెల్లంచుట్టూ చీమలు చేరతాయన్నట్లు, అధికారం ఉన్నవైపే అవకాశాలు వెతుక్కోవటం పాలకవర్గ పార్టీల వారి సహజలక్షణం. పరిమితంగా బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు కాంగ్రెస్‌లో చేరటం, అనేకమంది టచ్‌లో ఉండటం, రాబట్టుకోవటం అవసరమనుకున్న వారికి కాంగ్రెస్ చౌరవ తీసుకుని గాలం వేయటం, కొందరిని లోక్‌సభ అభ్యర్థులుగా ఎంపిక చేయటం కళ్లెదుట కనిపిస్తున్న దృశ్యాలు. ఇక మున్సిపాలిటీలు తదితర కిందిస్థాయిలో బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయింపులు జోరుగా సాగుతున్నాయి. అవసరం ఉన్నా–లేకున్నా ప్రతిపక్షాలను దెబ్బతీసి ఏకచ్ఛత్రాధిపత్యం నెలకొల్పుకునేందుకు శాసనసభ్యుల ఫిరాయింపులపై 'ఆపరేషన్ ఆకర్ష్' అమలు జరిపిందే బిఆర్‌ఎస్ గనుక, ఈ అంశంపై కాంగ్రెస్‌పై ఎదురుదాడిచేసే స్థితి లేనందున బిఆర్‌ఎస్ నేతలు డిఫెన్స్‌లో పడ్డారు. డిఫెన్స్‌ను ఎఫెన్స్‌గా మలుచుకునేందుకై, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి సంసారం సర్దుబాటుకు కనీసం 6 మాసాలు హనీమూన్ పీరియడ్ ఇచ్చే పార్లమెంటరీ సాంప్రదాయాన్ని బిఆర్‌ఎస్ తుంగలోతొక్కి ప్రభుత్వ మనుగడకు ఎసరుపెట్టే ప్రకటనలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రెచ్చగొట్టారు. అతను నిజమైన ఈ కాలపు రాజకీయవేత్త గనుక సకాలంలో మేల్కొని తమ ప్రభుత్వ సుస్థిరతకు కావాల్సిన ఏర్పాటు చేసుకున్నట్లు కనిపిస్తున్నది. తాము ఊ అంటే తమవైపు రావటానికి పాతికమంది ఎంఎల్‌ఎలు రెడీగా ఉన్నారంటూ రెండుపార్టీలు ..టచ్‌చేసి చూడు లాంటి ఆసక్తికరమైన సవాళ్లు విసురుకున్నారు. బిఆర్‌ఎస్ వాగ్ధాటిపరులు తమ వాణిని కాంగ్రెస్ వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీల అమలుపైకి మళ్లించారు. అంచెలంచెలుగా కాంగ్రెస్ వాటిని అమలు జరుపుతోంది. ఈలోపు లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపర్వం మొదలైంది. ఇందులోనూ బిఆర్‌ఎస్‌కు ఎదురుదెబ్బలు తగిలాయి. ఇప్పుడు రైతులపట్ల అపరిమిత సానుభూతి వ్యక్తపరుస్తూ వారిని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే వ్యూహాన్ని బయటకు తీశారు బిఆర్‌ఎస్ నేతలు. ధాన్యానికి ఎంఎస్‌పి అమలు, క్వింటాల్‌కు రూ.500 బోనస్, హెచ్చించిన రైతు భరోసా చెల్లింపు రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాల్లో ముఖ్యమైనవి. రూ.2లక్షలవరకు రుణమాఫీ మరో ప్రధానమైన హామీ. వచ్చే పంట నుండి అమలుచేస్తామన్న వాగ్దానాలను కూడా ఇప్పుడే ఇప్పుడే అంటూ బిఆర్‌ఎస్ నేతలు సవాళ్లు విసురుతున్నారు. ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటన ప్రత్యర్థుల నోళ్లకు తాత్కాలికంగానైనా తాళం వేయాలి. అయితే రాజకీయ నేర్పరితనం మెలికలు పెడుతూనే ఉంటుంది. గడువులోగా అమలు చేయకపోతే ప్రభుత్వం రాజీనామా చేస్తుందా? అని మాజీమంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు సవాలు విసిరతే, అంతకన్నా పదునైన నాలుక కలిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'మేము అమలు చేస్తే మీరు బిఆర్‌ఎస్ దుకాణం బంద్ చేసుకుంటారా' అని ప్రతిసవాలు విసిరారు. దానికి సూటిగా జవాబివ్వలేని హరీష్‌రావు, మీరు అమలు చేస్తే తాను శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి రాజకీయాలనుంచి వైదొలుగుతానంటున్నారు.

ఇవి ప్రజలకు వినోదదాయకాలు తప్ప వాటివల్ల ఒరిగేదేమీ లేదు. కెసిఆర్ తొలి, మలి ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ వాగ్దానం చేశాయి. పూర్తిగా అమలు చేసిందా? ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము బ్యాంకులకు వడ్డీకే సరిపోలేదట! ఈ మంటల్లో చలికాసుకోవటానికి బిజెపి చూస్తోంది. కాని ఆ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో సున్న లేదా ఒక సీటుకు మించిరాదని అపర చాణక్యుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జోస్యం చెప్పారు. పోలింగ్‌లోపు ఇలాంటి వినోద ప్రకటనలు ఇంకెన్నో చూడాల్సి వుంటుంది. అన్నీ చూస్తున్న ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తేనే ప్రజాస్వామ్యం వికసిస్తుంది.

# బిజెపిది అర్థంలేని రాద్ధాంతం

వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీలకు అంటగట్టి, రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం బిజెపికి కొత్తకాదు. అమెరికాలో మాదిరి వారసత్వ పన్ను విధిచాలన్న శామ్ పిట్రోడా అన్న మాటలకు అనవసర ప్రాధాన్యం కల్పించింది. ఈనెల 24వ తేదీ, బుధవారం ఛత్తీస్‌గఢ్ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ అంశాన్ని లేవనెత్తి, కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భారీగా పన్నులు వేస్తుందని, చివరికి ఎవరైనా మరణిస్తే, వారి కుటుంబాలపై వారసత్వ పన్ను విధిస్తుందని ఆరోపిస్తూ, తనపై వస్తున్న తీవ్రమైన విమర్శల నుంచి బయటపడే ప్రయత్నం చేశారు. రాజస్థాన్‌సహా ఇటీవల జరిగిన పలు ప్రచార సభల్లో దేశ సంపదను ముస్లిం మైనారిటీలకు కట్టబెడుతుందని ఇప్పటికే కాంగ్రెస్‌పై మోదీ ఆరోపణలు చేయడమేకాదు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కూడా వివాదంలోకి లాగారు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, ముస్లింలు, ఇతర మైనారిటీలు, బడుగు బలహీన వర్గాలకు దేశ ఆదాయంలో ఎక్కువ భాగం చెందుతున్న మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలను వక్రీకరించ డం తీవ్ర విమర్శలకు కారణమైంది. ప్రధాని ఆ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్న తరుణంలో పిట్రోడా అభిప్రాయాలను ఆసరాగా చేసుకొని, బిజెపి ఎదురుదాడికి దిగింది. పిట్రోడా మాటలతో ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ అధికారికంగా స్పష్టం చేసినప్పటికీ, బిజెపి అగ్రనేతలంతా ఇదే అంశాన్ని లేవనెత్తుతూ, ఆరోపణలు గుప్పిస్తూ, మోదీ ద్వేషపూరిత, దుర్మార్గపు ఎన్నికల ప్రచారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. సంపద పునర్విభజనకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదంటూ కొత్త పల్లవి ఎత్తుకున్నారు. తాను వ్యక్తిగతంగా ఆ వ్యాఖ్యలు చేశానని పిట్రోడా స్వయంగా చేసిన ప్రకటనను పెడచెవిన పెడుతూ, నానా యాగీ మొదలుపెట్టా రు. అభిప్రాయాలు వ్యక్తంచేసే ప్రాథమిక హక్కు పిట్రోడాకు లేదా? దానికీ, పార్టీ విధానాలకూ సంబంధం ఏమిటి? నిజానికి కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 'పాంచ్ గ్యారంటీ'లను ప్రకటించింది. కులగణన జరిపిస్తామని స్పష్టం చేసింది. పౌరసత్వ (సవరణ) చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తామని తేల్చిచెప్పింది. కానీ, వారసత్వ పన్ను విధిస్తామని ఎక్కడా చెప్పనేలేదు. ఈ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను బిజెపి విమర్శించవచ్చు. ఎవరూ కాదనరు. కానీ, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను ప్రామాణికంగా తీసుకోకుండా, పిట్రోడా సూచనను ఆ పార్టీకి అంటగట్టడం ఎంత వరకు సబబు? అనైతిక రాజకీయాలకు మారుపేరుగా మారిన బిజెపి తప్ప, ఇలాంటి ప్రయత్నాలు మరే ఇతర పార్టీ చేయదు. నిజానికి, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, అమెరికాలో అమలవుతున్న వారసత్వ పన్ను గురించి పిట్రోడా ఉదహరించారు. 'అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. 150 మిలియన్ డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ విలువైన సంపద ఉన్న వ్యక్తి చనిపోతే, అందులో 45 శాతం మాత్రమే వారసులకు చెందుతుంది. మిగతా 55 శాతం మొత్తాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది' అన్నారు. ప్రజల కోసం కొంత మొత్తాన్ని విడిచిపెట్టడం సమంజస మే అని తనకు అనిపిస్తున్నదని చెప్పారు. ఈ ఒక్క అంశాన్ని బిజెపి తనకు అనుకూలంగా మార్చేసుకుంది. మన దేశంలో అమల్లో లేని... వచ్చే అవకా శం కూడా ఉండని అమెరికా చట్టాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ చట్టం వస్తుందని అనవసర భయాందోళనలు కలిగిస్తున్నది. అభూత కల్పనలు, అబద్ధ ప్రచారాలు, అనవసర రాద్ధాంతాలు తనకు అలవాటేనని మరోసారి రుజువు చేసుకుంది. ప్రజల సొమ్ము, ఎక్కువ మంది పిల్లలు ఉండే ముస్లింలకు కాంగ్రెస్ ధారాదత్తం చేస్తుందని మోదీ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆరోపించారు. హిందూ మహిళల తాళి బొట్లు కూడా ముస్లింలకు ధారాదత్తమవుతాయంటూ ప్రజలను భయాందోళనకు గురి చేశారు. అయితే, కేవలం ముస్లింలకు మాత్రమే సంక్షేమ పథకాలుగానీ, దేశాభివృద్ధి ఫలాలుగానీ చెందాలని కాంగ్రెస్ ఎన్నడూ చెప్పలేదు. దేశం లో అట్టడుగున ఉన్న అన్ని వర్గాలకూ సాయం అందాలని మాత్రమే వాదిస్తున్నది. నాడు మన్మోహన్ సింగ్ లేదా నేడు రాహుల్ గాంధీ... అన్ని వర్గాల అభ్యున్నతిని ఆకాంక్షిస్తున్నామనే విషయా న్ని విస్పష్టంగా చెప్పారు. కాగా, కాంగ్రెస్ ప్రస్తావిస్తున్న ఏ ఒక్క అంశానికీ, ప్రశ్నకీ బిజెపి వద్ద సరైన సమాధానం లేదు. ప్రతిపక్ష పార్టీల 'ఇండియా' కూటమి పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారన్న అనుమానం క్రమంగా బిజెపిలో వ్యాపిస్తున్నది. మతం కార్డు ఎంతోకాలం పనిచేయదని అర్థమై, ఆందోళన చెందుతున్నది. అందుకే, ఏదో ఒక కొత్త వివాదాన్ని తెరపైకి తీసుకురావడం ద్వారా ప్రజల్లో లేనిపోని అనుమానాలు రేపాలని ప్రయత్నిస్తున్నది. అందులో భాగమే పిట్రోడా అంశం. ప్రాధాన్యం లేని విషయాన్ని వివాదంగా మార్చే ప్రయత్నం. గత పదేళ్ల కాలంలో ధనిక, పేద వర్గాల మధ్య అంతరం విపరీతంగా పెరిగిందనేది వాస్తవం. దేశ సంపదలో 80 శాతం కేవలం 20 శాతం మంది వద్ద కేంద్రీకృతమైన దన్న మాట కూడా నిజం. ఆదాయంలోనూ ఇదే పరిస్థితి. గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. బిజెపి సర్కారు వల్ల కార్పొరేట్ శక్తులు మరింత బలపడ్డాయి. ఈ తారతమ్యాలు ప్రజలకు





స్పష్టంగా తెలుస్తున్నాయి. అతి కొద్దిమంది కోట్లకు కోట్లు సంపాదించుకుంటే, అత్యధిక శాతం మంది సమస్యలతో అల్లాడుతున్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల కోట్లాది మందిని వేధిస్తున్న ప్రధాన సమస్యలు. ఏటా కోటి ఉద్యోగాల కల్పన హామీతో 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారు, ఇప్పటి వరకూ ఉద్యో గ, ఉపాధి కల్పనపై దృష్టి పెట్టనే లేదు. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టలేదు. దేశం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకూ గత కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని పేర్కొంటూ మొదటి ఐదు సంవత్సరాలు నెట్టుకొచ్చింది. కాంగ్రెస్ చేసిన తప్పులు సరిదిద్దామని, ఇకపై దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయించి, సామాన్యుడికి మేలు చేస్తామని నమ్మబలికి, 2019లో తిరిగి అధికారంలోకి వచ్చింది. కానీ, షరా మామూలే. ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు మరోసారి కాంగ్రెస్‌పై నెపం నెట్టే అవకాశం లేదు. మత చిచ్చును మరింత పెంచడానికి, విద్వేషాన్ని రగల్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన రీతిలో ఫలించడం లేదు. వైఫల్యాలపై ప్రతిపక్ష పార్టీల ప్రశ్నలకు సమాధా నం చెప్పలేక, ప్రజలను నమ్మించలేక సతమతమవుతున్నది. ఆత్మరక్షణలోపడి, ఆసరాకోసం వెతుక్కుంటున్నది. చెప్పుకోవడానికి ఏమీ లేక... ఓట్లు అడిగేందుకు ముఖం చెల్లక.. ప్రత్యామ్నాయాల కోసం వెంపర్లాడుతున్నది. అందుకే, పిట్రోడా ఇంటర్వ్యూలో ఒకే ఒక అంశాన్ని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నది. మన దేశంలో కనీస వేతనాలు లేవని, సంపద పంపిణీ అస్తవ్యస్తంగా ఉందని కూడా పిట్రోడా చెప్పారు. కనీస వేతనాన్ని అమలు చేస్తే, ఎక్కువమంది పేదల జీవితాలు మెరుగుపడతాయి కాబట్టి, ప్రైవేటు, కార్పొరేట్ వర్గాలకు అది ఇష్టం లేదని, ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. నిరుద్యోగాన్ని ప్రస్తావించారు. గుత్తాధిపత్య పోకడలను ఎత్తి చూపారు. తమతమ సంస్థల్లో పని చేస్తున్న వారికి కనీస వేతనాలు కూడా ఇవ్వని యజమానులు, లండన్, దుబాయ్ వంటి దేశాల్లో విహారయాత్రలు చేస్తూ, కోట్లకు కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. తన ఇంటర్వ్యూ మొత్తంలో ఎన్నో కీలక సమస్యల ను పిట్రోడా ప్రస్తావించినప్పటికీ, అమెరికాలో 'వారసత్వ పన్ను'పైన మాత్రమే బిజెపి స్పందించ డం విచిత్రం. ఎన్నికల వేళ ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజం. విమర్శలు సర్వసాధారణం. కానీ, ఒక మతం లేదా కులం లేదా ప్రాంతం లేదా భాషను ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం కేవలం బిజెపికి మాత్రమే చెల్లింది. చివరికి అర్థంలేని వాదనలతో, అభూత కల్పనలతో ఓటర్లను మభ్యపెట్టే భావ దారిద్ర్యానికి దిగజారింది. అధికారం కోల్పోతామన్న భయంతో అబద్ధాలు.. దిగజారిన ప్రకటనలకు పాల్పడుతున్నది. వారసత్వ పన్నును కాంగ్రెస్ సమర్థిస్తున్నదన్న ప్రచారం మొదలుపెట్టింది. సగటుజీవి కష్టపడి సంపాదించుకున్న మొత్తంలో 50 శాతం లాక్కొని, సంపద పునఃపంపిణీ పేరుతో ముస్లింలకు కట్టబెడుతుందనే కొత్త విమర్శలు మొదలుపెట్టింది. 'కాంగ్రెస్‌కు ఓటు వేయడం= మీ డబ్బు+ఆస్తి+వస్తువులు పోగొట్టుకోవడం. ఓటర్లూ గమనించండి. ఆస్తి దోచుకునే వారు ఇక్కడ ఉన్నారు' అంటూ బిజెపి అధికార ప్రతినిధి జైవీర్ షెర్గిల్ తన 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టారు. ఈయన కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి చేరిన నాయకుడు కావడం గమనార్హం. బిజెపి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అమిత్ మాల్వియా కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, 50 శాతం సంపదను కోల్పోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. సాక్షాత్తు ప్రధాని మోదీ సైతం పిట్రోడా అంశాన్నే ఛత్తీస్‌గఢ్ పర్యటనలో ప్రస్తావించి, ఎన్నికలంటే బిజెపి ఎంత భయపడుతున్నదో చెప్పకనే చెప్పారు. వారసత్వ పన్నుకీ, సామాన్యుడి సొమ్ముకూ సంబంధం ఏమిటో? 'చట్టం లేదు.. పన్ను లేదు.. సగటు జీవి ఇల్లు గుల్ల' అన్న చందంగా ఉంది బిజెపి వ్యవహారం. తమ నాయకులు చేసే వివాదాస్పద వ్యాఖ్యలన్నీ వారి వ్యక్తిగతమైనవని వాదించే కాషాయం పార్టీ, కాంగ్రెస్ మాత్రం తమ నాయకుల నోటి నుంచి వచ్చిన ప్రతిమాటకూ కట్టుబడి ఉండాలని వాదిస్తున్నది. 'ఆత్మస్తుతి.. పరనింద'ల తో, మరోసారి అందలం ఎక్కాలని ఉవ్విళ్లూరుతున్నది. మతవాద జారుడు మెట్ల పైనుంచి ఎప్పుడో ఒకసారి జారి పడక తప్పదన్న వాస్తవాన్ని విస్మరించి, పాత పంథాలోనే నిడిచే ప్రయత్నం చేస్తున్న ది. కానీ, ఏదైనా అద్భుతం జరిగితే తప్ప, గమ్యా న్ని చేరుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో దాదాపు అసాధ్యం. పిట్రోడా మాటలను వక్రీకరించినంత మాత్రాన బిజెపికి ఓట్లు రాలవు. కొత్త భయాలను సృష్టించినంత మాత్రాన అధికార పగ్గాలు అందవు. మత జాడ్యాన్ని వదులుకొని... కార్పొరేట్ భజనను మానుకొని.. సామాన్యుడికి చేరువైతే తప్ప ఆ పార్టీ అనుకున్నది సాధ్యం కాదు. కానీ, మత మౌఢ్యాన్ని నరనరానా జీర్ణించుకున్న పార్టీ, తన పంథాను మార్చుకుంటుందా? అబద్ధాలు అలవాటైన గొంతుకలు నిజాలు మాట్లాడతాయా? విద్వేష కత్తులు కుత్తుకలను నరకడానికే తప్ప పరమత సహనాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయా? పిడ్రోడా వారసత్వ పన్ను వ్యాఖ్యలను ఓట్లుగా మార్చుకోవాలనుకోవడం బిజెపి అత్యాశే. ఆ పార్టీ పెద్దల్లో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. అబద్ధాల బాట వీడి, నిజాయితీ గా ఎన్నికల యుద్ధం చేయాలి. అప్పుడు ఓడినా, కనీస గౌరవమైనా దక్కుతుంది.

బిఎల్

# అజ్ఞానాన్ని ప్రోదిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

కొవొత్తులు వెలిగించండి కరోనా పారద్రోలండి, చప్పట్లు కొట్టండి, ప్లేట్లు, స్పూన్లు, గెరిటలతో గట్టిగా శబ్దాలు చేయండి..వైరస్‌ను పారద్రోలండి. కషాయాలు త్రాగండి, పూజలు చేయండి పౌష్టికాహారలోపాన్ని పారద్రోలండి. భవ్య రామమందిరం సూర్య తిలకం దర్శించండి...పునీతులవ్వండి. అశాస్త్రీయమైన భావజాలాన్ని ప్రసార మాధ్యమాలు పుంఖాను పుంఖాలుగా ప్రచారం చేస్తూ శాస్త్రీయ స్పృహలేని, నైపుణ్యంలేని సమాజాన్ని తయారు చేస్తున్నారు. దేశ పురోగతికి ప్రతిబంధకాలైన అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు పెంచి పోషిస్తున్నారు మోదీ.

అతని సైద్ధాంతిక గురువు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, రాజ్యాంగపరంగా లౌకిక భారతదేశాన్ని హిందూరాజ్యంతో భర్తీ చేయాలని వారి రాజకీయ లక్ష్యంతో సరిపోయే భారతదేశ పాఠ్యపుస్తకాలను సవరించాలని చాలాకాలం గా ప్రచారం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధిపత్య ఎజెండాను అనుసరిస్తున్నందుకు పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన చారిత్రక, శాస్త్రీయ వాస్తవాలను తొలగిస్తున్నది. రెండవసారి అధికారంలోకి రావడానికి ఒక సంవత్సరం ముందు, అప్పటి విద్యామంత్రి భారతీయులు హిందూ ఋషుల (ఋషుల) వారసులని, కోతులు కాదని తాను నమ్ముతున్నానని చెప్పారు.

2021– 2022 విద్యా సంవత్సరానికి, 9, 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతం సిలబస్ నుండి తొలగించబడింది. 2022–2023 నాటికి, పాఠశాల పాఠ్యపుస్తకాల నుండి పరిణామం యొక్క అంశం పూర్తిగా తొలగించబడింది. ఇప్పుడు, లక్షలాది మంది పాఠశాల విద్యార్థులకు డార్విన్ ఎవరో అతని సిద్ధాంతం ఏమి చెబుతుందో తెలియదు. వారు 11వ తరగతి, 12వ తరగతిలో జీవ శాస్త్రాన్ని ఎంచుకుంటే తప్ప. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల పాఠ్యాంశాలు విషపూరితం చేయడం ద్వారా భారతదేశం యొక్క నైతికత పై దాడి చేస్తోంది. పాఠ్య పుస్తకాల్లో మార్పులు ఫెడరల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోని స్టేట్‌రన్ బాడీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సూచించింది.

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ పాఠ్యపుస్తకాలు పది లక్షల మంది విద్యార్థులు భారతదేశ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కు అనుబంధంగా ఉన్న 24,000 పాఠశాలలచే సూచించబడ్డాయి. సిబిఎస్‌ఇ ప్రపంచవ్యాప్తంగా 26 దేశాల్లో దాదాపు 240 అనుబంధ పాఠశాలలను కలిగి ఉంది. అంతేకాకుండా, భారతదేశంలో 14 రాష్ట్రాలలో కనీసం 19 పాఠశాల బోర్డులు తరగతి గదులలో ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలను ఉపయోగిస్తాయి. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పుస్తకాల నుండి తొలగించడానికి ఎన్‌సిఇఆర్‌టి యొక్క చర్యను సైన్స్ కమ్యూనిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. 'ట్రావెస్టీ ఆఫ్ ఎడ్యుకేషన్' శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతకం చేసిన బహిరంగ లేఖలో, ఈ ప్రాథమిక ఆవిష్కరణకు గురికాకుండా ఉంటే విద్యార్థుల ఆలోచనా విధానం 'తీవ్రమైన వైకల్యానికి గురవుతుంది' అని పేర్కొంది.

సైన్స్ పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన అధ్యాయాన్ని తొలగించడం విద్యకు అపహాస్యం అని పేర్కొంటూ, దేశవ్యాప్తంగా 1,800 మంది శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్స్ ప్రముఖులు బహిరంగ లేఖ రాశారు. బిజెపి, ఇతర ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ హిందూ గ్రూపులు భారతదేశంలోని 14 శాతం జనాభా కలిగిన 200 మిలియన్ల ముస్లింలను అట్టడుగున ఉంచే ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. భారత ఉపఖండానికి శతాబ్దాలుగా ముస్లింలు పరిపాలించారనే చారిత్రక వాస్తవాన్ని తిరస్కరించడం, హిందూ పీడన యొక్క ప్రత్యామ్నాయ చరిత్ర సృష్టించడం ద్వారా ఆనాటి ముస్లిం పాలకులను రాక్షసులను చేయడం ఆ ప్రచారంలోని ప్రధాన అంశాలు. అదే ప్రచారంలో భాగంగా, 16, 19వ శతాబ్దాల మధ్య ఉపఖండాన్ని పాలించిన మొఘలుల ప్రస్తావనలు కూడా చరిత్ర పాఠ్యపుస్తకాల నుండి తొలగించబడ్డాయి.

ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలను హేతుబద్ధీకరణ పేరుతో 7వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి మామ్లుకులు, తుగ్లక్‌లు, ఖిల్జీలు వంటి ఢిల్లీ సుల్తానేట్ పాలకులను సూచించే అనేక పేజీలను తొలగించింది. ఇది మొఘల్ చక్రవర్తుల మైలురాళ్ళు, విజయాలను వివరించే రెండు పేజీల పట్టికను కూడా తొలగించింది. ఇదే తరహాలో, ఢిల్లీ సుల్తానేట్ విస్తరణ గురించి మాట్లాడే మూడు పేజీలు, మసీదు (మసీదు) గురించి వివరంగా వివరించే విభాగం కూడా తొలగించబడ్డాయి. కింగ్స్ అండ్ క్రానికల్స్, ది మొఘల్ కోర్ట్స్ అనే అధ్యాయం, అక్బర్ నామా, బాద్షా నామాతో సహా మొఘల్‌యుగం మాన్యుస్క్రిప్ట్‌ల గురించి 12వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి తొలగించబడింది.

అయోధ్యలో రామ నవమి సందర్భంగా 'సూర్య తిలకం' అని పిలువబడే సూర్యకాంతి కిరణంతో రామ్ లల్లా విగ్రహం నుదుటిపై అభిషేకం చేయడంతో ఒక విశిష్ట ఘట్టాన్ని శాస్త్రజ్ఞులు ఏర్పాటు చేశారు. అత్యాధునిక శాస్త్రీయ నైపుణ్యాన్ని ఉపయోగించి, 5.8 సెంటీమీటర్ల కాంతి పుంజం రాముడి నుదిటిపై తాకింది. ఈ అద్భుతమైన దృగ్విషయాన్ని సాధించడానికి, ఒక ప్రత్యేక పరికరం రూపొందించబడింది. రామ మందిరంలో ఉన్న పదిమంది భారతీయ శాస్త్రవేత్తల బృందం రామనవమి నాడు ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. మధ్యాహ్నం 12 గంటల నుండి దాదాపు 3 నుండి 3.5 నిమిషాల వరకు, అద్దాలు, లెన్స్‌ల కలయికను ఉపయోగించి సూర్యకాంతి ఖచ్చితంగా విగ్రహం నుదుటిపైకి మళ్లించబడింది. బాలరాముని పై 'సూర్య తిలకం' అంటూ బ్రాహ్మణవాద శక్తులు సైన్సును దైవ మహత్తుగా అబద్ధపు కథలకు తెర లేపగా, మత రాజకీయం ఆధారంగా పనిచేసే బిజెపి ఎన్నికల కోసం వాడుకోవడం సిగ్గుచేటైన విషయం. విగ్రహాల పైన సూర్యకాంతి ప్రసరింపచేయడం దేశంలో కొత్తేమీ కాదు. ఎల్లోరా గుహల్లోని 10వగుహలో ధర్మచక్రముద్రలో వున్న బుద్ధుడి ముఖం మీద కాంతి ప్రసరించే ఏర్పాటు 7వశతాబ్దంలో ఏర్పాటు చేశారు. ఇతర మతాలు సైతం ఎల్లోరాలో వున్న విధంగా వివిధ రాష్ట్రాలలో సూర్యకిరణాలు పడే ఏర్పాట్లు చేశారు. వీరంతా సైన్స్ ను ఉపయోగించుకొని రాతి విగ్రహాలకు అద్భుత మహత్తులుగా ప్రచారం చేస్తున్నారు.

గుడి కట్టింది విగ్రహం చేసిందీ విగ్రహానికి పూజలు అభిషేకాలు చేసేది మనిషి. గుడి నిర్మాణానికి అవసరమైన సైన్స్ అండ్ టెక్నాలజీ మనుషులు సృష్టించిందే. ఆ గుడిమీద వచ్చే ప్రత్యక్ష పరోక్ష ఆర్థిక లాభం పొందేది మాత్రం పురోహితులు, వ్యాపారులు.

గుడి పేరుతో రాజకీయ వ్యాపారం చేసేది మాత్రం మత పార్టీ అయిన బిజెపి. గుడి పేరుతో ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక దోపిడీకి గురయ్యేది మాత్రం శ్రామిక ప్రజలు. మత బోధనలన్నీ శాస్త్ర, సాంకేతిక విజ్ఞానానికి వ్యతిరేకమైనవే. వారి మొదటి అవసరం శ్రామిక ప్రజలను మతం అనే మత్తుమందుతో దోపిడీ వర్గం దోపిడీని ప్రశ్నించకుండా, ఐక్యం కాకుండా చేయడం అనే లక్ష్యం దాగి ఉంది.

డా. ముచ్చుకోట సురేష్ బాబు

లేఖ

# ఓటును నిర్లక్ష్యం చేయొద్దు

భారత రాజ్యాంగం భారత పౌరులందరికీ ఓటు హక్కును కల్పించింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందవచ్చు. ఓటు హక్కును ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా మనం కటకటాల పాలు కావడం ఖాయం.

ప్రస్తుతం ఉన్న తరుణంలో దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమతమ ప్రచారాలు కొనసాగిస్తున్నారు. దీనికి ముందే అధికారులు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వలన ఇటీవల 18సం.లు నిండిన యువతీయువకులంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంకా మరి కొందరు దరఖాస్తు చేసుకోవలసి ఉంది. ముఖ్యం గా ఓటు హక్కు గురించి విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి, ఇలా అవగాహన కల్పించడం వలన విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై, భారత రాజ్యాంగంపై ఒక పట్టు అనేది వస్తుంది.

ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు ప్రజలకోసం పనిచేయాలి. అలాంటి నాయకుల ను ఎన్నుకోవడంలో ప్రముఖ పాత్ర ను వహించేది కేవలం ఓటు మాత్రమే.. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారు చాలామంది ఉన్నారు, ఇదే జోరును కూడా పార్లమెంట్ ఎన్నికల్లో చూపించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఎందుకంటే దేశ నాయకత్వాన్ని నిర్ధారించేది ఈ ఎన్నికలే. కావున మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నాయకునికి ఓటువేయడం మరవొద్దు.

ఇంకొక ముచ్చట చెప్పాలంటే నీవువేసే ఓటుతో నీ భవిష్యత్తు కూడా మారే అవకాశం వందకు వంద శాతం ఉంటుంది. నీవు వేసే ఓటే నీ గ్రామా న్ని, నీ మండలాన్ని, నీ పట్టణాన్ని, నీ జిల్లాను, నీ రాష్ట్రాన్ని, నీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిచేలా చేస్తుంది. ఇతర ప్రపంచ దేశాలు నీ దేశ అభివృద్ధి ని చూసి తరించడానికి ముందుకు వస్తాయి. కాబట్టి ఎన్నికలు ఏవైనా సరే ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. మన దేశ మార్పు అనేది మనం వేసే ఓటుతోనే ముడిపడి ఉంటుంది. మనం ఒకవేళ ఓటును అమ్ముకుంటే మనం ప్రశ్నించేతత్వాన్ని కోల్పోయినట్లే. కావున ఓటును అమ్ముకోకు నమ్ముకో. నిర్భయంగా ఓటువేసి నీ దేశ భవితను మార్చి మన బంగారు భవితకు బాటలు వేసుకునేట్లు చేసుకో. ఓటును అందరూ సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తూ ఉన్నాను. ఓటు అనేది ఎంత విలువైనదో ఓటు వేసిన వాళ్లకే తెలుస్తుంది.

వెంగల రణధీర్

సైన్స్

# పాలపుంతకూ ఉపగెలాక్సీలు!

గ్రహాలకు ఉపగ్రహాలు ఉన్నట్టే, గెలాక్సీలకూ ఉపగెలాక్సీలు ఉంటాయి. మన పాలపుంతకు ఉన్న ఉపగెలాక్సీ పేరు 'సాజిటేరియస్ మరుగుజ్జు గెలాక్సీ'. దీనిని మన గెలాక్సీ క్రమంగా కబళించేస్తోంది. కొంత కాలం (కోట్ల సంవత్సరాలు) తరువాత ఇది పూర్తిగా మన గెలాక్సీలో కలిసిపోయి నామరూపాలు లేకుండా పోతుంది. మన పాలపుంతకి అలాంటి మరిన్ని ఉపగెలాక్సీలు ఉన్నప్పటికీ, సూర్యుడి నుండి 50,000 కాంతిసంవత్సరాల దూరంలో ఉన్న ఉపగెలాక్సీ అదొక్కటే. సూర్యుడి నుండి 5,00,000 కాంతి సంవత్సరాల దూరం వరకు పరిశీలిస్తే కనిపించే 12 ఉపగెలాక్సీలని పై చిత్రంలో చూడొచ్చు. ఈ మొత్తం ఉపగెలాక్సీలలోని తారలన్నీ కలుపుకుంటే వాటి సంఖ్య కొన్ని పదుల మిలియన్లు మాత్రమే ఉంటుంది. పాలపుంతలో ఉన్న తారల సంఖ్యతో పోల్చితే ఇది చాలా తక్కువ. వీటిలో అర్సా మేజర్ 2, బూట్స్ మరుగుజ్జు గెలాక్సీలని ఇటీవలే 2006 లో కనుక్కొన్నారు. ఇవి చాలా బలహీనమైన కాంతి గల గెలాక్సీలు. అతి శక్తివంతమైన దూరదర్శినులతో మాత్రమే వాటిని గమనించడానికి వీలవుతుంది. అర్సా మేజర్1 కూడా ఈ మధ్యనే 2005 లో కనుక్కొబడింది. ఇది కూడా చాలా బలహీనమైన కాంతి గలదే. ఇక తక్కిన ఉపగెలాక్సీలన్నీ ఇరవయ్యవ శతాబ్దంలో కనుక్కోబడ్డవే. స్కల్ప్ టర్ మరుగుజ్జు గెలాక్సీ, ఫోర్నాక్స్ గెలాక్సీలు 1937 లో కనుక్కోబడ్డాయి. వీటిలో తారలు చాలా మటుకు ముసలి తారలే. వాటి సగటు వయసు 3 నుండి 10 బిలియన్ సంవత్సరాలు ఉంటుంది. (సూర్యుడి వయసు 4.5 బిలియన్ సంవత్సరాలు. అసలు విశ్వం వయసే



13.514 బిలియన్ సంవత్సరాలు). ఈ ఉపగెలాక్సీలన్నీ మన పాలపుంత చుట్టు పరిభ్రమిస్తుంటాయికదా... అయితే రెండు ఉపగెలాక్సీల విషయంలో మాత్రం అవి నిజంగా మన ఉపగెలాక్సీలా, లేక కేవలం పొరుగు గెలాక్సీలా అన్న వివాదం ఒకటుంది. అవి పెద్ద మెగలానిక్ మేఘం , చిన్న మెగలానిక్ మేఘం. మొదట్లో ఈ రెండు మేఘాలు కూడా ఉపగెలాక్సీలే అనుకున్నా, తదనంతరం ఇవి కేవలం పొరుగు గెలాక్సీలని, అవి మన చుట్టూ పరిభ్రమించడం లేదని తెలిసింది. కనుక మెగలానిక్ మేఘాలు మనకి అత్యంత సమీపంలో ఉన్న పొరుగు గెలాక్సీలు. వాటిని దాటి కొంత ముందుకు వెళితే, (అంటే ఓ 50 లక్షల కాంతి సంవత్సరాలు) మరిన్ని పొరుగు గెలాక్సీలను చూడవచ్చు. వాటిలో మన గెలాక్సీని తలదన్నేటంత పెద్ద గెలాక్సీలు కూడా ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ విశ్వం అనంతం.

# గెలాక్సీ దూరమెంత?

ఎప్పుడైనా ఎండాకాలం ఆరుబయట పడుకొని, ఆకాశంలో కి చూస్తూ అబ్బుర పడడం.. ఆశ్చర్యపోవడం చాలామందికి అనుభవమే. అయితే, మనం చూస్తున్నది లేదా మన కళ్లకు కనిపిస్తున్నది చాలాచాలా తక్కువ. ఎంత తక్కువంటే, ఒక మహాసముద్రం ఒడ్డున ఉండే ఇసుకలోని ఒక అణువు కంటే కూడా తక్కువ. అనంత విశ్వంలో ఉన్న లక్షల కోట్ల గెలాక్సీల్లో మన పాలపుంత ఒకటి. గెలాక్సీ మనకు ఎంత దూరంలో ఉందో తెలుసా? అది తెలుసుకోవాలంటే, ముందుగా సూర్యుడి గురించి తెలియాలి. గెలాక్సీలో ఉండే 200 బిలియన్ల (200,000,000,000) తారల్లో మన సూర్యుడు ఒకటి. గెలాక్సీ కేంద్రం నుంచి సూర్యుడు సుమారు 26,000 కాంతిసంవత్సరాల దూరంలో ఉన్నాడు. భూమికీ సూర్యుడికీ మధ్య దూరం సుమారు 9,30,00,000 మైళ్లు లేదా 15 కోట్ల కిలోమీటర్లు. సెకనుకు 1,86,000 మైళ్లు లేదా 3,22,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే కాంతి, సూర్యుడి నుంచి భూమికి చేరుకోవడానికి 8 నిమిషాలు పడుతుంది. కాగా, సౌరమండలంలో గ్రహాలు సూర్యుడి చుట్టూ పరిభ్రమించినట్టుగానే, పాలపుంతలో తారలన్నీ కేంద్రం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నాయి. సౌరమండలంలో సూర్యుడికి దగ్గరలో ఉన్న గ్రహాలు ఎక్కువ వేగంతో కదిలినట్టుగానే, పాలపుంతలో కేంద్రానికి దగ్గర్లో ఉన్న తారలు ఎక్కువ వేగంతో పరిభ్రమిస్తాయి. సూర్యుడితో పాటు, మనకి దరిదాపుల్లో ఉన్న తారలు గెలాక్సీ కేంద్రాన్ని బట్టి రమారమి సెకనుకి 150 మైళ్ల వేగంతో కదులుతాయి. ఆ లెక్కన సూర్యుడికి గెలాక్సీ కేంద్రం చుట్టు ఒక ప్రదక్షిణ చెయ్యడానికి 200 మిలియన్ (200, 000, 000) సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం సూర్యుడు 'హెర్క్యులిస్' అనే తారారాశి వైపు కదులుతున్నాడు. మరో విషయం ఏమిటంటే, పాలపుంత కేంద్రం చుట్టూ తారల కక్ష్యలలో కూడా ఎంతో వైవిధ్యం ఉంటుంది. సూర్యుడి కక్ష్య ఇంచుమించు వృత్తాకారంలో ఉంటుంది. 'ఆర్క్ ట్యూరస్ (స్వాతి)' లాంటి తారల కక్ష చాలా దీర్ఘవృత్తాకారంలో ఉంటుంది. అంటే కేంద్రం నుండి దగ్గరికీ దూరానికి జరుగుతూ ఉంటాయి. బాగా ప్రకాశవంతంగా కనిపిస్తున్న కేంద్రంలో అధికసంఖ్యలో తారలు ఉన్నాయి. కేంద్రంలో నూరు బిలియన్ (100,000,000,000) తారలు ఉన్నాయని అంచనా. గెలాక్సీ అంచుల వద్ద పలచగా ఉన్నా, దళసరిగా కనిపిస్తున్న కేంద్రం యొక్క మందం 3,000 కాంతిసంవత్సరాలు. గెలాక్సీ ఉన్న తలానికి కొంచెం బయటగా గోళాకార రాశులు (globular clusters) ఉంటాయి. ఇవి చిన్న చిన్న తారా సందోహాలు. వీటిలోని తారలు గోళాకారంలో, అంటే అన్ని దిశలలో ఒకే విధంగా, విస్తరించి ఉంటాయి కనుక వీటిని అలా పిలుస్తారు.



వీటిలో సగటున ఒక్కొక్క దాంట్లో కొన్ని పదుల వేల దగ్గర్నుండి, పదుల మిలియన్ల తారలు ఉంటాయి. ఈ గోళాకార రాశులు మన పాలపుంత చుట్టూ బాగా దూరం (సగటున 131,000 కాంతిసంవత్సరాలు) నుండి పరిభ్రమిస్తూ ఉంటాయి. ప్రస్తుతానికి 158 గోళాకార రాశులని కనుక్కొన్నారు. తొలిదశల్లో వీటి గురించి చాలా పరిశోధన చేసిన చార్లెస్ మెసియర్ గౌరవార్థం వీటికి ఎం01, ఎం02, ... ఇలా పేర్లు పెడుతూ వచ్చారు. ఇప్పటి వరకూ ఎం075వరకూ గోళాకార రాశులను ధ్రువీకరించారు.

## పిఆర్‌సి కమిటీతో టిఎస్‌జిఆర్‌ఇఎ చర్చలు



ప్రజాపక్షం/హైదరాబాద్ : పెరిగిన ధరల ప్రకారం కాలానుగుణంగా కనీస పెన్షన్ రూ.30 వేలు, గ్రాట్యుటీ రూ.25 లక్షలకు పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టిఎస్‌జిఆర్‌ఇఎ) రెండవ పిఆర్‌సికి విజ్ఞప్తి చేసింది. టిఎస్‌జిఆర్‌ఇఎ రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి, సెక్రెటరీ జనరల్ సి.చంద్రశేఖర్ నాయకత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై పిఆర్‌సి చైర్మన్ శివశంకర్‌తో బుధవారం సుదీర్ఘంగా చర్చించారు. పెరుగుతున్న ధరలు, విద్య, వైద్యం వంటి ఇతర ఖర్చులను దృష్టిలో పెట్టుకుని 2023 జూలై నుండి అమలు కావలసిన పిఆర్‌సి ఫిట్‌మెంట్‌ను ప్రస్తుతం ఉన్న డిఎకు 2023 జూలై నాటికి పెండింగ్‌లో మూడు డిఎలు కలిపి 40 శాతం పిట్‌మెంట్ తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. అదేవిధంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం, పెన్షన్ కమ్యూటేషన్ 15 ఏళ్ల నుండి 12 ఏళ్లకు తగ్గించాలని అందుకు అవసరమైన సాంకేతిక అంశాలు వివరించారు. విద్యాశాఖలో1984 నుండి తెలంగాణ ప్రాంతంలో పనిచేసిన సుమారు 11 వేల మంది స్పెషల్ టీచర్స్‌కు ఆంధ్ర ప్రదేశ్‌లో 28జి.ఓ ప్రకారం ఇచ్చిన విధంగా స్పెషల్ టీచర్స్‌గా పనిచేసిన కాలానికి నొషనల్ ఇంక్రీమెంట్స్ మంజూరు చేసి పెన్షనరి బెనిఫిట్ కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయమని పిఆర్‌సి కమిటీని కోరారు. దహన సంస్కార ఖర్చులు రూ.50 వేలకు పెంచాలని, 58 ఏళ్లకు రిటైర్ అయిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కు 65 ఏళ్ల వయస్సు నిండినప్పటి నుంచి క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు, అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్స్ ఏర్పాటు, జిల్లా కేంద్రాల్లో పెన్షనర్స్ హోమ్స్ తదితర 29 అంశాల గురించి పిఆర్‌సి చైర్మన్‌తో చర్చించారు. పిఆర్‌సి చైర్మన్ శివశంకర్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని దామోదర్ రెడ్డి చెప్పారు. ఈ చర్చల్లో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్ రెడ్డి, పైడిపల్లి శరత్‌బాబు, నరసింహారావు, ప్రహ్లాదరావు, నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, రెండవ పిఆర్‌సి కమిటీ సభ్యులు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ విద్యార్థుల అద్భుత ప్రతిభ



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ట్రినిటీ కళాశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరీంనగర్‌లోని ట్రినిటీ క్యాంపస్‌లో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేకం అభినందించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 470 మార్కులకు గాను ఎ.యశ్వంత్, సిహెచ్.మణిదీప్, బి.వైశాలి, ఆస్పియా నూరిన్, జి.అజయ్, ఎ.సాత్విక్, టి.రవళిలు 468 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. పిషా షకీల్, బి.సాహిత, బి.శ్రావ్య, ఎస్.వైష్ణవి, బి.వైష్ణవి, ఎస్.సంజన, కె.ప్రణతి, పి.శ్రావ్య, బి.హితేష్, డి.మహేష్, బి.డేవిడ్ రాజు, ఆర్.నవదీప్, ఎస్.మేఘన, ఓ.శ్రీ చందన, ఏరం నాజ్‌లు 467 మార్కులు సాధించారు. అదే విధంగా 23 మంది 466 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో 440 మార్కులకు బి.సింధు (438), జె.అంజని, సుమయ్య ఫాతిమా, అనీకా ఇఫ్ఫాత్, టి.ప్రసన్న, ఆర్.సృజన్ కుమార్‌లు 437 మార్కులు, మరో 9 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. సిఈసిలో 500 మార్కులకు గాను జి.రమ్య (487), మేఘనాథ్ (485) మార్కులు సాధించారు. ఎంఈసిలో 500 మార్కులకు గాను రిషిక శర్మ (488) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను బి.ప్రశాంత్ (992), ఎస్.అభినయ (991), ఎన్.లహరి, పి.శ్రీవిద్య, వి.శ్రీతేజ, టి.ప్రవళిక, జి.మహాలక్ష్మిలు 990 మార్కులు సాధించారు. బైపిసిలో నిదా హర్మిన్, కె.రాణి, మెం జబీన్ 990 మార్కులు సాధించారు. అలాగే ఆరుగురు విద్యార్థులు 989 మార్కులు, నలుగురు 988 మార్కులు సాధించారు. సిఈసిలో వెయ్యి మార్కులకు గాను డి.సంజన (976) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ట్రినిటి కళాశాలల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో నిష్ణాతులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఇలాంటి ఫలితాలు సాధించడం సాధ్యమయ్యిందన్నారు. రానున్న కాలంలో మరింత ఉన్నతమైన విద్యార్థులను తయారు చేయడంలో ట్రినిటి విద్యాసంస్థలు ముందుంటాయని తెలిపారు. కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యాదాహం అంతులేనిదని, దానికై అహర్నిషలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థి నందాల సాయికిరణ్ యుపిఎస్‌సిలో ఆల్ ఇండియా 27 వ ర్యాంకు సాధించారని తెలిపారు. పరిమిత విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించడం ట్రినిటి వ్యవస్థలకే గర్వకారణం అని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల విజయభేరి



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి : ఇంటర్ ఫలితాలలో కరీంనగర్‌కు చెందిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకేలతో సత్కరించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఫలితాలలో ఎంపిసిలో బూక్య హారిక (988), జి.మహాలక్ష్మి (988), బైపిసిలో యం.వివేక్ (987), యంఇసిలో టి.హారిక (965), సిఇసిలో జె.ప్రశాంత్ (972) మార్కులు సాధించారు. మొదటి సంవత్సర ఫలితాలలో యంపిసిలో ఆర్.వైష్ణవి (468), జి.శ్రీనిత్య, బి.వర్షిత్, బి.అక్షర, యస్.విష్ణువర్దన్ (467), 14 మంది విద్యార్థులకు(466), బైపిసిలో యన్.భార్గవి, యస్.మేఘనశ్రీ. ఎ.అభ్యుదయ (435), యంఈసిలో ఆర్.హన్సిక (473), సిఈసిలో ఎ.మధుమిత (484) మార్కులు సాధించారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి, జేఈఈ తదితర పోటీ పరీక్షలలోనూ విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.


SHRIRAM Finance **వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03UC 1303 | VASANTHARAO JALAGAM | TATA LPK 2523 FBT | 2017 |
| 2 | TS02EH 1534 | RAJU ORSU | L & T CASE 770 | 2015 |
| 3 | AP36W 4869 | THIRUPATHI REDDY CHINDIRALA | TATA LPT 2515 TURBO FBT-LP | 2005 |
| 4 | AP12V 5847 | YAKUB PASHA MOHAMMAD | AL VIKING FBV-P | 2004 |
| 5 | AP29TA 9484 | HUSSAIN MOHAMMAD | SWARAJ MAZDA FBV-P | 2009 |
| 6 | TS03UC 1185 | ANIL KUMAR JALAGAM | TATA LPTK 2518 FBT-T | 2018 |

AUCTION DATE: 27-04-2024
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
D.No:5-11-503 & 504, Kandakatla Gateway
3rd Floor, KUC X Road, Naimnagar Hanamkonda .
Warangal - 506009. Cell : 9849955900


# కాంగ్రెస్ హామీలన్నీ బుస్సే

### 26న మృత వీరుల స్తూపం వద్ద ప్రమాణం
### ఖమ్మం సభలో హరీశ్‌రావు



ప్రజాపక్షం/ ఖమ్మం : రెండు లక్షల రుణ మాఫీ, ఆరు గ్యారెంటీల అమలు పూర్తి చేస్తే రాజీనామా చేయడంతో పాటు తిరిగి పోటీ కూడా చేయనని ఇందుకు రేవంత్‌రెడ్డి సిద్దంగా ఉన్నారా అని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ నాయకుడు హరీష్‌రావు సవాల్ చేశారు. రూ. 39 లక్షల కోట్ల రుణమాఫీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తే ఈ నెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణం చేసేందుకు మృత వీరుల స్తూపం వద్దకు రావాలని ఆయన సూచించారు. ఖమ్మంలో బుధవారం జరిగిన బిఆర్‌ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు నామినేషన్ కార్యక్రమంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీక్వెల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను వంచించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన ఏ హామీని అమలు చేసే స్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదన్నారు. హామీల అమలుపై అబద్దపు ప్రచారం చేస్తున్నారని హరీష్‌రావు ఆరోపించారు. హామీలు అమలు చేయకుండా ప్రజల ముందుకు వస్తే కాంగ్రెస్ నేతలను నిలదీస్తారని హరీష్‌రావు తెలిపారు. ఖమ్మంలో కాంగ్రెస్ నేతలు కొట్లాడుకుంటున్నారని నామినేషన్‌కు మరో రోజు మాత్రమే గడువు ఉండగా ఇంత వరకు అభ్యర్థిని తేల్చుకోలేని స్థితిలో ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. పూటకొక అభ్యర్థి పేరు తెర మీదకు వస్తుందని బయటి వ్యక్తులను తీసుకువచ్చి నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని హరీష్‌రావు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మార్పు వస్తుందన్నారని కానీ ఇక్కడ ముగ్గురికి నౌకరి వచ్చింది తప్ప ఎటువంటి మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కండ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నారని అది దిగాలంటే ఖమ్మం ఎంపిగా నామ నాగేశ్వరరావును గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బాండు పేపర్లు తీసుకుంటే నమ్మకం ఉండేదని కాంగ్రెస్ పుణ్యమా అని ఇప్పుడు ఆ నమ్మకం కూడా పోయిందన్నారు. ముస్లింలకు మంత్రి వర్గంలో ఎప్పటి నుంచో స్థానం కల్పిస్తూ వచ్చారని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మాత్రం ముస్లింలకు అవకాశం దక్కలేదని రంజాన్ తోఫా ఇవ్వలేదన్నారు. మున్నూరు కాపులకు, యాదవులకు కూడా అన్యాయం చేశారని తెలిపారు. ఖమ్మం ప్రజలు నాలుగు నెలల కాలంలోనే తాగు, సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఇది పట్టించుకోకుండా నేతలు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని హరీష్‌రావు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసేందుకు సిద్దంగా లేరని బిఆర్‌ఎస్ పట్ల , కేసిఆర్ పట్ల సానుకూలంగా ఉన్నారని కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓటు అడగాలన్నారు. ఖమ్మంజిల్లాలో బిసి బిడ్డ గాయత్రి రవికి రాజ్యసభ స్థానమిచ్చి బిఆర్‌ఎస్ గౌరవించిందని బిసిలంతా బిఆర్‌ఎస్‌కు అండగా నిలవాలన్నారు. ఈ సభలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ తదితరులు ప్రసంగించగా బిఆర్‌ఎస్ నాయకులు జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, సండ్రకులు జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, కొండబాల కోటేశ్వరరావు, మదన్‌లాల్, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియా, తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాల నుంచి కార్యకర్తలు హాజరయ్యారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చిన హరీష్‌రావుకు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో 'అల్ఫోర్స్' చారిత్రాత్మక విజయం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో అల్ఫోర్స్ కళాశాలల విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను టి.శృతి సిహెచ్.శ్రీహిత , వి.ప్రణవి, ఎ.శశి ప్రీతమ్ , కె. వర్షిత్, కె.రుత్విక్, ఎస్.కార్తికేయ, కె.సృజల్, టి.వర్షిత, యం. శ్రీ వర్ష, పి.జి.ప్రియామృత, కె.వర్షిణి, ఇ.ప్రసన్న, యం. రుత్విక, జి.లక్ష్మి ప్రసన్న, కె.అభిలాష్‌లు 468 మార్కులతో 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. అదేవిధంగా 65 మంది విద్యార్థులు 467 మార్కులు, 117 మంది విద్యార్థులు 466 మార్కులు సాధించడం విశేషం. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను బి.నీలిమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 8 మంది విద్యార్థులు 437 మార్కులు, 25 మంది విద్యార్థులు 436 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంఈసిలో 500 మార్కులకు గాను టి.అఖిల్ 494 మార్కులతో రాష్ట్ర అగ్రస్థానంలో నిలిచాడు. యం.సహస్ర రెడ్డి 493, వి.అక్షయ్ 493 మార్కులు సాధించారు. సిఈసిలో 500 మార్కులకు గాను ఎస్.సృష్టిత 492 మార్కులు సాధించగా బి.గ్రీష్మ 491 మార్కులు సాధించింది. సీనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో వెయ్యి మార్కులకు గాను కె.కార్తిక బాబు, టి.సాహిత 993 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుతన్నత స్థానంలో నిలిచారు. ఎల్.హర్షిత, బి.నిహారిక (992), ఎం.పల్లవి, డి.శివాంజలి, పి.విశ్వాణి, కె.మిశ్రా, ఆస్మిత 991, మారియా మావిన్, జి.ఉమాకాంత్ 991 మార్కులు సాధించారు. అంతేగాక 20 మంది విధ్యార్థులు 990 ఆపైగా మార్కులు సాధించడం విశేషం. సీనియర్ ఇంటర్ బైపిసిలో వెయ్యి మార్కులకు గాను సి.హెచ్ నిఖిల్ , బి.అమిత, ఎ.శ్రీనిధిలు 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్టస్థానంలో నిలిచారు. ఎంఈసిలో వెయ్యి మార్కులకు గాను యం.వినమ్రత, జి.మహేష్ కుమార్ 974 మార్కులు సాధించారు. సిఈసిలో నిమ్రా ఆజ్మీ (978), యం.నజీర్ (972) మార్కులు సాధించారు. పోటీ పరీక్షలతో పాటుగా ఐపిసిలోనూ అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో ఘన విజయం సాధించడం ఆనందంగా ఉందని, రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు.



## ఇంటర్ ఫలితాల్లో సాన్వి డిఫెన్స్ అకాడమీ జూనియర్ కళాశాల జయకేతనం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కరీంనగర్ రేకుర్తి సాన్వి డిఫెన్స్ అకాడమీ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించింది. డిఫెన్స్ ఉద్యోగం కొరకు శిక్షణ పొందే విధ్యార్థులు సైతం అత్యుత్తమ మార్కులు సాధించగలరని నిరూపించారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ద్వితీయ సంవత్సరంలో సాన్వి జూనియర్ కళాశాలకు చెందిన పొగాకు విశాల్ 985, డిడ్డి సాయి చరణ్ 979, విజ్ఞాన్‌రెడ్డి 978, నస్పూరి ప్రసిదేర్ 976, లాడే అభిలాష్ 968, ఈశ్వర్ 959, ప్రథమ సంవత్సరంలో రాచకొండ రాజు, శివరాం గౌడ్, రాజకుమార్, మనిచరణ్ తేజలు 464, 458, 457 మార్కులు సాధించారు. డిఫెన్స్ కోచింగ్ సంస్థల్లో మొ దటి స్థానంలో నిలవడం పట్ల యాజమాన్యం హర్షం వెలిబుచ్చారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విధ్యార్థులను కళాశాల యాజమాన్యం ఎర్రంశెట్టి మునీందర్, సిరిపురం ప్రసాద్‌లు, అధ్యాపకులు అభినందించారు.




## ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎస్‌విజెసి ప్రభంజనం

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఇంటర్మీడియట్ ఫలితాలలో కరీంనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర్ జూనియర్ కళాశాల (ఎస్‌విజెసి) విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంపిసి, బైపిసి, సిఇసి విభాగాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో ఇ.దిలీప్ (438), ఎంపిసిలో టి.లిఖిత్ గౌడ్ (467), ఎంఈసిలో ఎ. వినయ్ (488), సిఈసిలో ఎం వైష్ణవి (481) ఉత్తమ మార్కులు సాధించారు. ఎంపిసి విభాగంలో టి.కళ్యాణి (466), పి.లిఖిత (466), ఎం.స్ఫూర్తి (465), ఎస్.లావణ్య (465), సిహెచ్ తేజోరాం (465), కె.అక్షర (463), కె.కార్తీక్ (463), ఎస్.రక్షిత (463), ఎన్.వర్షిత (463), పి.అనన్య (463), జూనియర్ బైపిసిలో ఇ.హర్షిత( 436), డి.స్ఫూర్తి (435), కె.రోహిణి (433), జె.పద్మ శ్రీ (433), ఎస్.రిషిత (433) మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులలో జి.గణేష్ (989), జె.సంతోష్ (989), బి.రాహుల్ (989), జి.సాయి భువన (988), జె.హర్షిత (987), ఎ.అన్షుస్ శ్రీ (986), ఎం.శ్రీ రామ్ (986) మార్కులు సాధించారు. అందులో భాగంగా విజయాన్ని సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎస్‌విజెసి డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, రామ్‌రెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కెసిఆర్ బస్సు యాత్రలో తృటిలో తప్పిన ప్రమాదం
### ఎనిమిదికార్ల ధ్వంసం



ప్రజాపక్షం/వేములపల్లి : బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రారంభించే రోడ్ షోలో పాల్గొనేందుకు వెళ్తున్న సమయంలో వేములపల్లి మండల సమీపంలో కెసిఆర్ ప్రయాణిస్తున్న కాన్వాయికి ప్రమాదం జరిగింది. నల్లగొండ జిల్లా చిట్యాల, నార్కట్‌పల్లి మీదుగా నల్లగొండకు కెసిఆర్ బస్సులో వస్తూ మధ్య మధ్యలో ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ రోడ్ షోలో పాల్గొనేందుకు పార్టీ నాయకులు తమ తమ వాహనాలలో వెళ్తుండగా ఒకసారిగా ముందు వరుసలో ఉన్న కారు ఆగడంతో వెనుక నుండి వచ్చిన 8 కార్లు ఒకదానికి ఒకటి ఢీకొనడంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. అయితే ఈ ప్రమాదం జరుగడంతో బిఆర్‌ఎస్ నాయకులు ఆందోళనకు గురయ్యారు.

## గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్‌కు దీటైన విద్య
### జమ్మికుంట కాకతీయ కళాశాల సత్తా




ప్రజాపక్షం/జమ్మికుంట : గ్రామీణ ప్రాంతంలో కార్పోరేట్‌కు ధీటైన విద్యనందిస్తూ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో విజయ పరంపర కొనసాగిస్తున్నట్లు కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విధ్యార్థులను అభినందించారు. కళాశాలలో ప్రతిరోజు ప్రణాళికతో దిశా నిర్దేశం చేయడం, విధ్యార్థుల నిరంతర సాధనతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కాకతీయ కళాశాలలో తక్కువ ఫీజులు తీసుకుని విధ్యార్థులకు ఎక్కువ మార్కులు తీసుకువచ్చేలా కృషి చేస్తామన్నారు. ఇంటర్‌లో ప్రతి విధ్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి సాధారణ విధ్యార్థులను సైతం కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మార్కులు సాధించి మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం పట్ల విధ్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. అనంతరం విధ్యార్థులకు పుష్పగుచ్ఛం అందించారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో బైపిసి విభాగం నుంచి సామ్రిన్ ముస్కాన్(437) సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడంతో విధ్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. ఎంపిసి విభాగంలో ఆఫ్రిన్ సుల్తానా (465) మార్కులతో మండల ఫస్ట్‌గా నిలిచిందన్నారు. సీఈసి విభాగంలో సిరి చందన (484) మార్కులు సాధించి హుజురాబాద్ డివిజన్ స్థాయిలో మొదటి స్థానం సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో వాణిదేవి (984), బైపిసి విభాగంలో జైనాబ్ ఆఫ్రిన్ (989), సీఈసిలో కోమల (947) మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.




## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన 'ప్రతిభ'

ప్రజాపక్షం/సూర్యాపేట: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ వెకంట్ రెడ్డి, ప్రిన్సిపల్ కె సత్యంబాబులు తెలిపారు. బుధవారం వెలుపడిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిసి విభాగంలో పి వసంత్ కుమార్ 470 మార్కులకుగాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారని, వైనవి, శ్రీలక్ష్మి మిత, అచ్యుతలు 466 మార్కులు, జగన్ రాజు, తిలక్ రాథోడ్‌లు 464 మార్కులు సాధించగా బైపిసి విభాగంలో 435 మార్కులతో సాత్విక జిల్లా సెకండ్ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. వీరిత ఓపాటు కళాశాలలో మరో 90 మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వీతీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో కె లక్ష్మి ప్రియా 986 మార్కులు సాధించగా 900కు పైగా మార్కులు మరో 73 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక ఉత్తీర్ణతను సాధించేందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## జయ విద్యార్థుల విజయకేతనం

ప్రజాపక్షం/సూర్యాపేట: సాధారణ విద్యార్థులతో ఉత్తమమైన మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేయడం జయ జూనియర్ కళాశాలకే సాధ్యమని కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అన్నారు. బుధవారం విడుదలైన ఇంటర్మిడియట్ పరీక్ష ఫలితాల్లో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిసి విభాగంలో కె యామిని 467 మార్కులు సాధించగా సిహెచ్ హన్సితశ్రీ, ఎస్ నక్షత్రలు 466 మార్కులు సాధించడంతో పాటు 450కుపైగా మార్కులు మరో 31 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో జి రాహుల్ 411, కె యశ్వంత్ 409, టి తరుణ్ 404 మార్కులు సాధించినట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జి చందన 984, టి శ్రీలక్ష్మి 976, బి హర్షిత, సాహితీ ప్రియా 974, ఆర్ సాయి అమృత 973 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు మరో 31 మంది విద్యార్థులు 950కు పైగా మార్కులు సాధించారన్నారు. బైపిసి విభాగంలో ఎండి సమ్మరీన 966, ఎస్ వరప్రసాద్ 963, సాయి శివాని 958, గాయత్రి 956 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేలా సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల ఉద్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## ఇంటర్ ఫలితాల్లో శ్రీనిధి విజయఢంకా

ప్రజాపక్షం/సూర్యాపేట: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఎంపిసి, బైపిసి విభాగాల్లో వరుస జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించి శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయడంకా మోగించారని శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపిసి విభాగంలో బి తేజ 470 మార్కులకు 467 మార్కులు సాధించడంతో పాటు ఎండి సన 466, ఎ మహేష్ 466, ఎన్ లక్ష్మి ప్రసన్న, సనీహా చంద్ 464, బి సాయి దీపక్ 463, బి పవనశ్రీ, ఎం శరత్ రెడ్డి, ఎండి ఇమ్రాన్ 462, పి సాహితి461 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో పి చందన, డి నాగచైతన్య 434, ఎం శిరీష 432, టి సౌమ్యాశ్రీ 430, భవాని 416 మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ విభాగంలో వై అక్షయ 985, పి భవిత 981, ఆర్ కావ్య 981 మార్కులు సాధించారని పేర్కొన్నారు. జూనియర్ విభాగంలో 450 మార్కులకు పైగా 40 మంది విద్యార్థులు, సీనియర్ విభాగంలో 950కి పైగా మార్కులు 35 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించేందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పరుశురాం, మల్లారెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయదుందుభి

ప్రజాపక్షం/సూర్యాపేట: ఐపిఈ 2024 ఫలితాల్లో సూర్యాపేట నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు వరుస రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయదుంధుబి మోగించారని కళాశాల ఎజిఎం గుత్తికొండ రమేష్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కళాశాలలో ఉత్తమ మార్కులు, ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో చెంచినాథ నిరోష 470 మార్కులకుగాను గోపగాని యశ్విక, వల్లభ ప్రహర్ష 467, ఇ లక్ష్మి సంతోషి, టి ఉమేష్ చంద్ర 466, డి హాషిత 465, ఎండి అవెస్, వి శ్రీనిధి, బి సాయి హృషిత 464, ఎన్ గణేష్ 461మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో ఎస్ గంగోత్రి 440 మార్కులకు, ఎస్ఎంఎ మునిబా, ఎండి రిజ్వాన్ 435, కె వర్ష 433, ఆర్ సోమిని 412 మార్కులు సాధించారని చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో పి ప్రసన్న 1000 మార్కులకు 988, ఎ అభినవి 987, ఎం అశ్రిత 982, లోహిత్ 977, జి విష్ణు 977 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ విజయ్ ప్రకాష్, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిదే విజయం

### మానుకోటలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుతక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** దేశంలో ఇండియా కూటమిదే విజయమని, మానుకోట కాంగ్రెస్ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌తో పాటు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు బిజెపిని ఓడించి ఇండియా కూటమి గెలిపించడం ఖాయమని అన్నారు. దేశంలో బిజెపి ఓటమి ఖాయం అయిపోయిందని, ఆ పార్టీపై భరుసా తొలగిపోయాయని అన్నారు. మొన్న జరిగిన మొదటి దశ పార్లమెంట్ ఎన్నికల్లో 102 సీట్లలో అత్యధిక స్థానాలు ఇండియా కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్ని ఎగ్జిట్ పోల్స్‌లో మెజారిటీ స్థానాలు ఇండియా కూటమి కైవసం చేసుకుంటుందని తెలిపారు. అందుకే ప్రధాని మోడీ రెచ్చగొట్టే విధంగా ఎన్నికల సభలలో మాట్లాడుతున్నారని అన్నారు. అయినా ఎన్నికల సంఘం మోడీపై కేసులు నమోదు ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. మహబూబాబాద్ లోక్ సభ ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయకను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా సిపిఐశ్రేణులను,ప్రజలను కోరారు.మహబూబాబాద్ లోక్ సభ ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో కాంగ్రెస్అధికారంలోకి వచ్చిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం సిపిఐ మద్దతుతో దేశంలో అధికారంలోకి వస్తామని జోస్యం చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, నాయకులు పెరుగు కుమార్, కట్లోజు పాండురంగా చారి, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వర రావు, తండ సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.

## ఇంటర్‌లో కర్రి చరణ్‌కు మూడో ర్యాంకు



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం, రాజుపేట గ్రామానికి చెందిన కర్రి చరణ్ బుధవారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో 466 మార్కులతో రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంక్ సాధించాడు. తమ కొడుకు రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు బాబురావు, విజయ సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు గ్రామస్తులు చరణ్ కు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/మహదేవపూర్:** మండలకేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం మెపిసిలో సుమేరా అంజుం 974,ఎంపిసిలో ఎండి సానియా 911,సీఈసీలో రంగు వినయ్ కుమార్ 695,హెచ్ఈసిలో కీర్తి చైతన్య 799 మార్కులు సాధించారు.ఒకేషనల్ లో రేగెట్ల భార్గవి 926,అలాగే ప్రథమ సంవత్సర ఫలితాల్లో కళాశాల విద్యార్థి సిహెచ్ రఘువర్ధన్ ఎంపిసి విభాగంలో జిల్లా టాపర్ గా నిలవడం విశేషం,దీంతో పాటు బైపీసీలో పి సదాశివ్ 382,సీఈసిలో విజయ్ 349,హెచ్ఈసిలో సిహెచ్ రేష్మా 296,ఒకేషనల్‌లో ఎం అపర్ణ 349 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం 117 మంది విద్యార్థులకు గాను77 శాతంతో 90 మంది,ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో 103 మందికి గాను 68 శాతంతో 70 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.జిల్లా స్థాయి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిహెచ్ రఘువర్ధన్‌తో పాటు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నర్సయ్య,అధ్యాపకులు సిహెచ్ ప్రసాద్, పోచయ్య, బోధనేతర సిబ్బంది లక్ష్మ ణ్,రమాకాంత్ అభినందించారు.

## జూనియర్ కళాశాలలో 65%ఉత్తీర్ణత





**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ద్వితీయ సంవత్సరం లో 65 ఉత్తీర్ణత, ఫస్ట్ ఇయర్ ఫలితాలలో 63 ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులు 155 మంది పరీక్షలు రాయగా 101 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే మొదటి సంవత్సరంలో 207 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 131 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్ గా డి.మానస, ఎల్.నికిత, జి.అశ్విని నిలువగా ఫస్ట్ ఇయర్ లో జే.తేజస్విని, కృష్ణవేణి, కీర్తనలు టాపర్ గా నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల అధ్యాపక బృందం జి.శ్రీనివాస్, సంతోష్, జే.శ్రీనివాస్, ప్రవీణ్, రమేష్, సంధ్యరాణి, అరుణ, ఏలేందర్, రాము, విజయ్, వందనలు అభినందనలు తెలియజేశారు.

## వెల్దుర్తి కళాశాలలో 33% ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని శ్రీరాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం 15శాతం, ద్వితీయ సంవత్సరం 33 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 102 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 88 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 29 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగిందనితెలిపారు.

## సువిధ్య కళాశాల విజయకేతనం



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ఇంటర్ ఫలితాలలో హన్మకొండ నక్కలగుట్టలోని సువిధ్య కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో పి.శృతి 987/100, కే.హరిత 985/1000 మార్కులు సాధించగా, మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో పి.దేవిశ్రీ 465/470, ఎం.సిరిచందన 465/470,ఎన్.కేజియ బ్లెస్సీ 465/470, ఎండి .రోషిణి 462/470 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపీసీ విభాగంలో పి.నిఖిల 976/1000, బి.అమూల్య 973/1000 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో తాంజియా యాస్మిన్ 423/440 మార్కులు సాధించినట్లు సువిధ్య కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలను కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్‌లు ఏ.జితేందర్ రెడ్డి, ఎన్,వెంకట్ రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

## రామప్ప విద్యార్థుల విజయదుందుభి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో రామప్ప జూనియర్ కళశాల విద్యార్థుల విజయదుందుభి మోగించారు. ఇంటర్మీడియట్‌తో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణనిస్తూనే ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బపిసి ఫలితాల్లో గోనె సాత్విక 435/440, మాసం మనోజ్ఞ 429/440 మార్కులతో, ఎంపిసిలో బైరా అక్షరశ్రీ 436/470 రెండవ సంవత్సరం ఫలితాలలో బొల్లం రిషిక 985/1000 తమ్మాలి శ్రీవల్లి రాష్ట్ర స్థాయి మార్కులతో అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళశాల డైరెక్టర్ ఐలి కరుణాకర్ గౌడ్, తేజస్వి, రామప్ప అకాడమీ ఛైర్మన్ చంద్రమోహన్ గౌడ్, కోఆర్డినేటర్ మల్యాల వినోద్ కుమార్, అధ్యపకులు వెంకటరమణ, విజయ్‌మధుబాబు, అశోక్, చలపతి, రవికుమార్, చిరంజీవి, రాజు, తిరుపతి, కమల్, సతీష్, రోహిత్, పూర్ణచందర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళశాల సలహాదారు నాగేశ్వర రావు 2023 24 విద్యా సంవత్సరంలో 3ఐఐటి, 4ఎన్ఐటి, 1ఎంబిబిఎస్ సాధించడానికి కారణమైన అధ్యాపక బృందానికి, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో టాపర్‌గా బాలిక



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ కళాశాలలో ఎంపిసి మొదటి సంవత్సరం కేజీబివి రాష్ట్ర టాపర్ గా ఎం. పావణి 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్ గా నిలవడంతో కళాశాల అధ్యాపక బృందం మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు. అంతే కాకుండా రెండవ సంవత్సరం ఎంపిసి, బైపిసి ఉత్తీర్ణత శాతం 82 శాతం సాధించగా, ప్రథమ సంవత్సరంలో 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూర్బా కళాశాల ప్రిన్సిపాల్ అర్చన తెలిపారు.

## శివాని విద్యార్థుల విజయదుందుభి




**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఇంటర్ ఫలితాల్లో శివాని విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు శివాని కళాశాల కరస్పాండెంటు టి. స్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా కార్పొరేటు విద్యా సంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన ఫలితాల్లో మరోసారి చరిత్రను తిరగరాస్తూ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు. కాగా ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో చీర్ల సాయిజ 468/470, మేడిశెట్టి యశ్వంత్ 467/470, వేల్పుల అజయ్ 467/470, పూజారి జెమిని 467/470, కొత్తకొండ ఆకాంక్ష 467/470, గుగులోతు తరుణ్ 467/470, బైపీసీ విభాగంలో మూడు సుస్మిత 436/440, గుండ హన్సిక 436/440, కదరి కౌశిక్ 435/440, ఆరె హాసిని 435/440, హన్మకొండ శివాని 435/440, కుమ్మరికుంట్లజ్యోతిర్మయి435/440 సెకండ్ ఇయర్ ఎంపీసీలో పీసాల చైతన్య 989/1000, తిప్పారపు గణేస్ 989/1000, రావుల నందిని 989/1000, వేలుదండి హారిక 988/1000, దాసరి శ్వేత 988/1000, బైపీసీలో కంకటి హారిక 981/1000, బక్క సింధుజ 980/1000 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కరస్పాండెంటు స్వామితోపాటు ప్రిన్సిపాల్స్ సురేందర్‌రెడ్డి, చంద్రమోహన్, డైరెక్టర్లు రాజు, రమేశ్, మురళీధర్, సురేష్, సంతోష్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ

### మొదటిర్యాంక్ సాధించిన మాస్టర్ మైండ్స్ విద్యార్థినీ

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాల్లో సిద్దిపేట మాస్టర్ మైండ్స్ విద్యార్థినీ కావ్య ఎంపిసిలో 470 మార్కులకు 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథముస్థానం సాధించారు. ఇదే కళాశాలకు చెందిన వర్షిత 467, సాయి అమూల్య రెడ్డి 466, వైష్ణవి 466, ఆకాశ్ 466, సహస్త్ర 465, బిపిసి విభాగంలో కీర్తన 440కు 436, తబుసం 421, సిఈసిలో రాజేశ్‌కు 500లకు 466 సాధించారు. ఇంటర్ సినియర్ ఫలితాల్లో ఎంపిసిలో ఆయుష్ సిద్దిక్ 1000కి 988, సమర్థిని 988, బిపిసిలో 970, సిఈసిలో తబుస్సుమ్ 960 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్, డైరెక్టర మల్లారెడ్డిలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా విద్యను బోధించటతో పాటు మంచి అధ్యాపకుల బోధన, విద్యార్థులు కష్టపడి చదవటం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఉత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు.



### ఇంటర్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లా 28 స్థానం

ఇంటర్ ఫలితాల్లో జూనియర్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 28వ ర్యాంకు సాధించింది. ఇంటర్ సీనియర్స్‌లో రాష్ట్ర స్థాయిలో 32వ ర్యాంకు సాధించింది. జూనియర్స్ విభాగంలో 7541 విద్యార్థులకు 3678 విద్యార్థుల ఉత్తీర్ణులైనారు. 48.77 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో 28వర్యాంకు సాధించారు. సీనియర్స్‌లో 7361 విద్యార్థులకు 4496 ఉత్తీర్ణత సాధించారు. 61.02 శాతం ఉత్తీర్ణతతో 32వ ర్యాంకు సాధించారు.

## రహదారి పనుల పరిశీలన

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమనగర్ వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండల పరిధిలోని నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు నిర్మించనున్న రహదారిని ఆర్అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి కావలసిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయుటకు వివరాలు అందజేయాలని తెలిపారు. దాదాపు 3.5 కిలోమీటర్లు వరకు రహదారికి ఇరువైపుల భూమి అవసరం ఉందని అన్నారు. రెండు వైపుల భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు అవసరమైన భూ ప్రతి పాదనలతో పాటు రైతుల వివరాలు అందచేయాలని తెలిపారు. ఆర్అండ్‌బి, రెవెన్యూ, కాంట్రాక్టర్ సంయుక్తంగా సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో షైన్ ప్రభంజనం




**ప్రజాపక్షం/హన్మకొండప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో హనుమకొండలోని షైన్ విద్యాసంస్థలు ప్రభంజనం సృష్టించాయి. రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ,బైపీసీ విభాగాలలో మొదటి ర్యాంకు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా షైన్ విద్యాసంస్థల విద్యార్థులు ధీటుగా నిలిచారు. తమ విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకులను సాధించినట్లు షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగల కుమార్‌యాదవ్, డైరెక్టర్లు పి.రాజేంద్రప్రసాద్, మూగల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్లు జక్కుల శ్రీనివాస్, ఐఐటీ కోఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్ సంయుక్తంగా తెలిపారు.ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందన్నారు.కళాశాలలో వారు మాట్లాడారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైన శిక్షణను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలను వారు ప్రకటించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలోరాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును ఆర్.సంజయ్ 468 సాధించగా ఎమ్.వరుణ్ సందేష్ 467, జి.వికాస్ 467, 7గురు విద్యార్థులు 466 మార్కులు, 8 మంది విద్యార్థులు 465 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ మొదటి సంవత్సరంలో కె.సహస్ర 436,డి.ఇందు 436, వై.చందన 436,ఇ.సాహితి 436,,బి.సాయి నివేధిత 436,ఎస్.సాయి ప్రశాంతి436,,ముగ్గురు విద్యార్థులకు 435 మార్కులు, ముగ్గురికి 434, ఇద్దరికి 430 మార్కులు వచ్చినట్లు తెలిపారు. రెండవ సంవత్సరం ఎంపిసీలో వి.సరయ 992,పి.వేద 987,ముగ్గురు విద్యార్థులకు986,బైపీసీలోటి.హోమప్రియ 991, బి. శ్రీపూజ 990 సాధించారని తెలిపారు. వీరితో పాటుగా రెండవ సంవత్సరం ఎంపిసిలో 970 మార్కులకు పైగా 25 మంది, బైపీసీలో 960కి పైగా 20మంది విద్యార్థులు అలాగే మొదటి సంవత్సరం ఎంపిసిలో 460కి పైగా మార్కులు 45మందికి, 430కి పైగా మార్కులు 15మందికి వచ్చాయని తెలిపారు. విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజుగౌడ్, కొత్తకొండ శ్రీనివాస్ గౌడ్, కమలాకర్,అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐపిఎల్ టికెట్లపై విచారణకు డిమాండ్

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఐపిఎల్ మ్యాచ్ టికెట్ల విక్రయాలల జరుగుతున్న కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్క సుధీర్ డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ శివనగర్‌లోని తమ్మెర భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు గతంలో ఉప్పల్ స్టేడియంలో ఐపిఎల్ః మ్యాచ్‌లను నిర్వహించమని, టికెట్ల అమ్మకంలో అవినీతిజరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు. ఏప్రిల్ 25న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రాయల్ చాలెంజర్స్ మద్య ఐపిఎల్ మ్యాచ్ జరుగనుందన్నారు. గత శుక్రవారం హెచ్‌సిఏ బోర్డ్ మ్యాచ్ కోసం 36వేలటికెట్లను అమ్మకానికి పెట్టిందన్నారు. అమ్మకానికి పెట్టిన నిమిషాల్లోనే టికెట్లు అయిపోయాయని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో నాయకులు సుమన్, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ఇంటర్ ఫలితాలలో ఎస్ఆర్ విద్యా సంస్థల విద్యార్థులు మరో సారి విజయ భేరి మ్రోగించారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో మేడిశెట్టి నాగహర్షిత 468/470 సాధించగా కందుకూరి అనూహ్య,శరణ్య మాసాని,బూసాని రిత్విక,కె.ప్రజ్వలిత రెడ్డి,టి,తారకరాము,డి.మోనాల్, పోగుల ఆశ్రిత్,ఇందూరి రష్మిత,బైరి శ్రీనాథ్,కె.హాసిని, విశాల్ సుంకరి,మందల సాయి శ్రీయలు 468/470 మార్కులు సధించారు. అలాగే రెండవ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను సాయి మణిదీప్ రెడ్డి 992, జి.జగదీశ్వర్,కన్నం అనుదీప్,హిహెచ్ హన్సిక, కోలవరపు హన్సిక లకు 991 మార్కులు, ఎం. వైశాలి, వినూత్న నామసాని,తుంగని ప్రభాష్,కె.సౌమ్య,గుగ్గిల్ల హర్షిత,ఎన్.వైష్ణవి, సూర నమిత,పెద్దోజు సాయి వైష్ణవిలకు 990 మార్కులు వచ్చాయి. ఇంటర్ బైపిసి విభాగంలో మొదటి సంవత్సరంలో చెన్న వినయ్ కుమార్,రాథోడ్‌స్నేహ,ఎ.వైషాలి లకు 438/440 మార్కులు వచ్చయి. రెండవ సంవత్సరంలో బైపిసిలో వలిదాస్ జేజస్విని 992/1000 మార్కులు, చిన్నోల్ల అక్షిత, చీకటి మల్ల తేజస్విని 990/1000 మార్కులు సాధించారు.అలాగే ఎంఈసీ,సీఈసీ విభాగలలో కూడా ఉత్తమ మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మెన్ వరదా రెడ్డి,డైరెక్టర్‌లు మధుకర రెడ్డి,సంతోష్ రెడ్డి అభినందించారు. భవిష్యత్‌లో అత్యత్తమ మార్కులు సాధించేలా విద్యార్థులను తీర్చి దిద్దుతామని అన్నారు.ఈ ఫలితాలు విద్యార్థులందరికీ స్పూర్తిదాయకం కావాలని అన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన మహాముత్తారం మోడల్‌స్కూలు/కాలేజీ












**ప్రజాపక్షం/మహాముత్తారం:** దొబ్బలపాడు, మోడల్ స్కూల్/ కాలేజీలో చదివిన విద్యార్థులు వెలు వడిన ఇంటర్ ఫలితాల్లో మండ లంలోని మోడల్ స్కూల్ / కాలేజీ దొబ్బలపాడు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరిచారు. బుధవారం ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు జె. హరిణి (ఎంపిసి) 941/1000, ఎండి. ఫిరోజ్ 915 (ఎంపిసి), బి. శైలజ 798 (బిపిసి), ఒ.త్రిష 749 (బిపిసి) కె. పూజిత 865 (సిఇసి),ఎన్. గణేష్ 827 (సిఇసి), పి.అంజలి 852 (ఎంఇసి), మొ దటి సంవత్సరం ఎం. శ్రావ్య 377/ 470 (ఎంపిసి), సిహెచ్. రుచిత 352/440 (బిపిసి), సిహెచ్. సాగరిక 348/ 500 (సిఇసి) మార్కులు సాధించారు. నుండి అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎ.రాజు, ఉపాధ్యాయులు శ్రీధర్, వినీల,రాము, పావని, విజయ, రాజేంద్రప్రసాద్, బలరాం, జ్యోతి, విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు. పై చదువుల కోసం తమ వంతు ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని, అంతేగాక తల్లిదండ్రులు కూడా వారిని పై చదువులకు ప్రోత్సహించారని ప్రిన్సిపాల్ రాజు తెలిపారు.

## ఆర్‌డి విద్యార్థుల విజయభేరి




**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఆర్‌డి కళాశాల విజయఢంకా మోగించింది. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపిసి విభాగంలో 466,466 మార్కులు సాధించటమే కాక 460 మార్కులకు పైగా 11మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. బిపిసి విభాగంలో 436, 436 మార్కులు సాధించటమే కాక 10మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో కళాశాలలో ఉత్తీర్ణత శాతంలో కూడా ఆర్‌డి విద్యార్థుల ప్రతిభ కనభరిచారని యాజమాన్యం తెలిపింది. గత రెండు దశాబ్దాలుగా ఆర్‌డి కళాశాల ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తూ తన స్థానం ఎప్పుడు ఉన్నతంగా నిలుపుకుంటుంది. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 988, 985 సాధించటమే కాక 980 మార్కులకు పైగా 10మంది విద్యార్థులు వజియం సాధించారు. విద్యార్థులను అంకితభావంతో పనిచేసిన అధ్యాపకులను, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాలల యాజమాన్యం డాక్టర్ కోడూరి రామమూర్తి, బండి మల్లేశం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అక్కాచెల్లెళ్ళు గురుకుల కళాశాల ఆణిముత్యాలు



**ప్రజాపక్షం/ఇనుగుర్తి :** మండలం తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, ఇనుగుర్తి నందు 2023 2024 విద్యా సంవత్సరానికి వెలువడిన ఫలితాలలో ద్వితీయ సంవత్సరం సిఈసి విభాగంలో ఎమ్.స్రవంతి 949/1000, ఎమ్.శ్రావణి 942/1000 అత్యున్నత మార్కులు సాధించారు.ఇద్దరు కవలలు కావడం విశేషం. ప్రథమ సంవత్సరం సి.ఇ.సి విభాగంలో వి.అంజలి 478/500, బి.ఐశ్వర్య 442/500 హెచ్.ఈ.సి విభాగంలో డి.అక్షయ 432/500,జి.నవ్య శ్రీ 408/500 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.భాగ్యం, వైస్ ప్రిన్సిపల్ బి.వెంకయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కస్తూరీబా విద్యార్థులు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఇంటర్ ఫలితాలలో మండలంలోని కస్తూరీబా పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఎంపిసిలో ప్రథమ సంవత్సర విద్యార్థులు జె. స్వాతి 449/470, జి.శ్రీజ 423/470, బిపిసిలో ఎన్.సౌజన్య 423/440, సిహెచ్ నవ్య 413/440, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంపిసిలో సిహెచ్.శ్రీవల్లి 964, ఎం.కావ్య 933, బి.ఉషా రాణి 933, బిపిసిలో జి.కీర్తన 948, ఎస్.శ్రీజ 916 మార్కులు సాధించారు. స్పెషల్ ఆఫీసర్ జ్యోతి అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో మోషన్ కాలేజీ విజయభేరి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** బుధవారం ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో హనుమకొండలోని రాజస్థాన కోటా మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయ దుందుభి మోగించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు, విజయానికి తోడ్పాటునందించిన అధ్యక బృందం, సహకరించిన తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు కళాశాల ఛైర్మన్ వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ అభినందనలు తెలిపారు. మోషన్ జూనియర్ కళాశాల నుంచి రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించిన మొదటి సంవత్సరం ఎంపిసి విద్యార్థులు గుండవేణి అశ్విత 467, కోడుపాక ప్రహర్శిత 467, జక్కుల ధమాన్, 467, రాచర్ల హాసిక 466, గుడి వంశీప్రియా 466, కందకట్ల సుకన్య 465 మార్కులు సాధించగా మరో మరో పదిమంది 460పైగా మార్కులు సాధించారు. బిపిసి విద్యార్థులు మహావీన్ 436, బండి రేణుక 436, గంధ్ర షణ్ముఖశ్రీ 436, సోఫియా టాబస్సుమ్ 435, భూక్యా హాశ్విక 433, బొమ్మ రషిత 433, బొమ్మకంటి నిహరిక 432 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ తో పాటు డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్,మోషన్ జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జలాంతర్గామి నుండి చైనా క్షిపణి పరీక్షలు

**బీజింగ్ :** ఉక్రేన్, ఇజ్రాయిల్, తైవాన్‌లకు రక్షణ సహాయాన్ని ఆమోదించి రెచ్చగొట్టే చర్యలు చేశాక అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ చైనా పర్యటన ప్రారంభించడంతో చైనా కూడా తన జలాంతర్గామి నుండి జె ఎల్ –2 ఖండాతర క్షిపణి పరీక్షలు చేసి తన బలాన్ని ప్రదర్శించి చూపించింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నౌకాదళం తన ఖండాంతర క్షిపణి జె ఎల్–2 ఖండాంతర క్షిపణిని జలాంతర్గామి ద్వారా ప్రయోగించి పరీక్షించిన చిత్రాలను విడుదల చేసింది. 7,400 కిమీ దూరం ప్రయోగించగల అణుసామర్థ్యంగల క్షిపణులు చైనా దగ్గర ఉన్నాయి. చైనా నౌకాదళ దినోత్సవంనాడు జరిగిన ఈ కార్యక్రమ దృశ్యాల వీడియోను బ్లింకెన్ పర్యటన సదర్భంగా చైనా విడుదల చేసింది.

## బ్రిటన్ ఉద్యోగాల్లో కోత : రక్షణ వ్యవస్థ పటిష్టత!

### అదనంగా 75 బిలియన్ పౌండ్లు కేటాయింపు

**లండన్ :** బ్రిటన్ రక్షణ రంగ వ్యవస్థను పటిష్టం చేసేందుకు రాబోయే ఆరేళ్ళ కాలానికిగాను ఒక ప్రణాళికను ప్రధానమంత్రి రిషి సునాక్ ప్రకటించారు. రక్షణరంగ విస్తరణకు 75 బిలియన్ పౌండ్లు అదనంగా సమకూరుస్తామని, రక్షణ రంగంలో కొత్త రక్తాన్ని ఎక్కిస్తామని ఆయన ప్రకటించారు. స్థూల జాతీయోత్పత్తిలో 2.5 శాతం మేరకు ఈ దశాబ్దం అంతానికి బడ్జెట్‌ను గణనీయంగా పెంచుతారు. దేశానికి భద్రతా సమస్యలు వస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఐతే ఉద్యోగాల్లో కోతపెట్టి డిఫెన్స్ బడ్జెట్‌ను పెంచుతారని సునాక్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రకృతి వైపరీత్యాలతో పోరాడే ప్రత్యేక బలగాలను కూడా పటిష్టం చేస్తారు. రక్షణ బలగాల సంఖ్యను గణనీయంగా పెంచుతారు. ఇప్పటికే రక్షణశాఖలో చాలామంది పదవీ విరమణ చేస్తున్నారు. ఈ బలగాల సంఖ్య 73 వేలకు తగ్గిపోతుంది. వీటిని తిరిగి గణనీయంగా పెంచుతారు. 1930 నాటికంటే ఈనాడు రక్షణపరంగా దేశానికి ప్రమాదాలు బాగా పెరిగాయని ఈ సందర్భంగా సునాక్ అన్నారు. అదేవిధంగా గడచిన పదేళ్ళుగా రక్షణ పరికరాలపరంగా ఉన్న లోటును భర్తీ చేయడానికి 29 బిలియన్ పౌండ్లు ఖర్చు పెడతారు. బ్రిటన్ ఇక తన గగనతల వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి బలమైన క్షిపణులను సమకూర్చుకుంటుందని ఆయన చెప్పారు. ఆయుధాల కొనుగోలుకు ఇప్పటికే 10 బిలియన్ డాలర్లు పక్కనతీసి పెట్టారు. ఇటలీ, జపాన్‌లతో కలిసి సంయక్తరంగంలో బ్రిటన్ ఆరోతరం జెట్ విమానాలతో గ్లోబల్ కంబాట్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేస్తుంది.

**ఉక్రేన్‌కు బ్రిటన్ 62 మిలియన్ల మిలిటరీ సహాయం**

కాగా ఉక్రేన్‌కు బ్రిటన్ కూడా 62 మిలియన్ డాలర్లు మిలిటరీ సహాయం అందించనున్నది. ఈ విషయం రిషి సునాక్ ప్రకటించారు. 60 గన్ బోట్లు, 1600 ఎయిర్ డిఫెన్స్ క్షిపణులు, 400 ఆర్మీ వాహనాలు, అన్ని కాలాల్లో పనిచేసే 78 ప్రత్యేక వాహనాలు, 40 లక్షల పేలుడు పదార్థాలు, 162 ఆర్మోర్డ్ వెహికిల్స్, 160 హస్కీ వెహికిల్స్, షాడో మిస్సైళ్ళు కూడా ఉక్రేన్‌కు బ్రిటన్ తన ఎయిడ్ ప్యాకేజీలో కేటాయించింది. అమెరికా చాలా నెలలపాటు మల్లగుల్లాలుపడి 60 బిలియన్ డాలర్లు ఉక్రేన్‌కు మిలిటర సహాయం చేసిన తర్వాత బ్రిటన్ కూడా ఈ దిశగా ఉక్రేన్ మిలిటరీని పటిష్టం చేసేందుకు ఎయిడ్ ప్యాకేజీ ప్రకటిస్తూ నిర్ణయం ప్రకటించింది.

ప్రపంచం

### అమెరికా డబుల్ గేమ్– పెరుగుతున్న యుద్ధ భయం

# బ్లింకెన్ చైనా పర్యటన శాంతి ఎజెండా ఫలిస్తుందా?

**వాషింగ్టన్ :** ప్రపంచవ్యాప్తంగా యుద్ధ భయాలు, ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో అమెరికా డబుల్ గేమ్ ఆడుతున్నది. ఒకవైపు ఉక్రేన్ సహా ఇజ్రాయిల్, తైవాన్, పసిఫిక్ ప్రాంతంలో ఉద్రిక్తలు పెంచడానికి ఉద్దేశించిన 95 బిలియన్ డాలర్ల బిల్లుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ బుధవారంనాడు సంతకం చేశారు. దీంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. సెనేట్ మంగళవారంనాడు ఈ బిల్లుకు ఆమోదముద్ర వేయడంతో శరవేగంగా ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. ఈ ప్యాకేజీ కింద చైనాను ఎదుర్కోవడానికి వాన్‌కు 8 బిలియన్ డాలర్లు తొలి విడతగా ఇస్తారు. ఇండో–ఫసిఫిక్ ప్రాంతంలో మిత్రులకు మరికొంత కేటాయిస్తారు. ఈ ఒప్పందం కింద ఈ వారలోనే ఉక్రేన్‌కు ఆయుధాలు పంపే కార్యక్రమం మొదలవుతుందని బైడెన్ తాజా ప్రకటన చేశారు. కాగా ఇజ్రాయిల్‌కు తొలి విడత 26 బిలియన్ డాలర్లు ఇస్తారు. యుద్ధం చేస్తున్న మిత్రులు ఉక్రేన్‌కు, ఇజ్రాయిల్‌కు భారీగా నిధులు, ఆయుధాలు సమకూర్చి రంగం సిద్ధం చేయడంతో ఇక ఈ రెండు ప్రాంతాలలో యుద్ధం మరింత ఉద్ధృతరూపం దాల్చే పరిస్థితులు వచ్చాయి. ఈ తరుణంలో అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ బుధవారంనుండీ మూడు రోజులపాటు చైనాలో పర్యటన ప్రారంభించారు. ఆయన బీజింగ్ చేరుకున్నారు. ఒకవైపు యుద్ధాన్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడి ఆనక తీరిగ్గా చైనాలో బ్లింకెన్ చైనా పర్యటన



పూర్వరంగంలో ఈ రెండు దేశాలూ పరస్పర విరుద్ధ వాతావరణం మధ్య ఒక ఒప్పందానికి రాగలవా? లేదా? అని ఐక్యరాజ్య సమితిసహా అంతర్జాతీయ పరిశీలకులు ఈ పరిణామాలను సన్నిహితంగా పరిశీలిస్తున్నారు. దక్షిణ చైనాలో శాంతి సహా అమెరికా – చైనా మధ్య జరుగుతున్న వాణిజ్య యుద్ధం, చిప్‌బ్యాన్ వంటి ప్రధాన సమస్యలను రెండు దేశాలూ చర్చించవలసి ఉన్నది. చైనా కూడా బ్లింకెన్ పర్యటన సందర్భంగా చర్చల్లో అత్యంత కిలకమైన ఐదు అంశాలను తెరమీదకు తీసుకురావాలని కృతనిశ్చయంతో ఉంది. పరస్పర సహకారం, పరస్పర జవాబుదారీ విధానాలను అచరణాత్మకంగా అభివృద్ధి చేసేందుకు అమెరికా కట్టుబడి ఉండాలన చైనా బలంగా కోరుకుంటున్నది. తైవాన్‌కు కూడా అమెరికా కాంగ్రెస్ రక్షణ బడ్జెట్‌ను కేటాయించడాన్ని చైనా గట్టిగా వ్యతిరేకించింది. ప్రతినిధులసభ, సెనేట్ సంబంధిత బిల్లును ఆమోదించడంతోనే చైనా తీవ్రంగా ఖండించింది. బ్లింకెన్ పర్యటనలో తైవాన్ సమస్య, వాణిజ్య, సాంకేతిక పరమైన ఆంక్షలు, దక్షిణ చైనాలో శాంతి సహా ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ సమస్యలను చర్చించాలని చైనా భావిస్తున్నది. మరోవైపు బ్లింకెన్ కూడా ఉక్రేన్‌లో జరుగుతున్నయుద్ధంలో రష్యాకు చైనా సహాయం అందిస్తున్న విషయాన్ని, మానవహక్కుల సమస్యలను ప్రధానంగా ప్రస్తావించాలని భావిస్తున్నారు. అగ్రదేశాల మధ్య పరస్పర విశ్వాసం పెంపొందించాల్సిన అసరం ఉందని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ అన్నారు.




**టిక్ టాక్‌పై నిషేధం**

చైనాకు చెందిన దిగ్గజ సంస్థ టిక్ టాక్ ను నిషేధించడం లేదా బలవంతంగా విక్రయించడం ఏదో ఒకటి చెయ్యాలని పేర్కొంటూ అమెరికా సెనేట్ ఒక తీర్మానం చేసింది. టిక్‌టాక్‌ను అమెరికా నుండి వెళ్ళగొట్టేందుకు బైడెన్ ప్రభుత్వం చాలా నెలలుగా పోరాటం చేస్తున్నది. చాలా సంవత్సరాలుగా టిక్‌టాక్‌కు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ఈ నిషేధం మంగళవారనాడు కార్యరూపం దాల్చింది. టిక్‌టాక్ అమెరికాలో ఎంతో ప్రజాదరణ పొందిన యాప్. టిక్‌టాక్ ద్వారా వెళ్ళిన సమాచారాన్ని చైనా కమ్యూనిస్టుపార్టీ తన ప్రయోజనాలకు, వ్యూహాలకు ఉపయోగించుకుంటున్నదని అమెరికాఆరోపిస్తున్నది. ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే టిక్‌టాక్‌ను పేరెంట్ కంపెనీ బైటేడాన్స్ వేరేవాళ్ళకు బలవంతంగా అమ్ముకోవాలి. లేదా నిషేధానికి గురి అవుతుంది. ఈ యాప్‌కు బైడెన్ ప్రభుత్వం బహుశా మరో 90 రోజులు గడువు పెంచే అవకాశం ఉంది. అమెరికా జాతీయ భద్రతకు టిక్‌టాక్ పెద్ద సమస్యగా ఉందని అధికారులు ఎప్పటి నుండో ఆందోళన చెందుతున్నారు.

## 200 రోజుల యుద్ధం పూర్తి : గాజాలో కొత్త భయాలు

**టెల్ అవీవ్ :** పాలస్తినాపై ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించి ఈనెల 23వ తేదీ మంగళవారంనాటికి 200 రోజులు పూర్తయ్యాయి. ఇప్పుడు కొత్తగా రఫాను తుడిచిపెట్టేందుకు ఇజ్రాయిల్ సన్నద్ధం కావడంతో కొత్త భయాలు ఆవరించుకున్నాయి. గాజా నుండి పారిపోయిన పాలస్తీనియన్లు దక్షిణ గాజా రఫాలో తలదాచుకుంటున్నారు. ఇలా ఇక్కడ 15 లక్షలమంది ఉన్నారు. ఈ తాత్కాలిక శిబిరాలపై ఇజ్రాయిల్ తన దాడులు మరింత ఉద్ధృతం చేసింది. దీనిపై ఐక్యరాజ్యసమితి ఇజ్రాయిల్‌కు తీవ్ర హెచ్చరిక చేసింది. ఐనాగానీ తుఫ్ఫా, షుజయ్, జైటన్ ప్రాంతాలలో ఇజ్రాయిల్ దాడులు కొనసాగించింది. నైరుతీ గాజాలో భారీ పేలుడు సంభవించింది. బురెయిజ్‌లోని శరణార్థుల శిబిరంపై ఐడిఎఫ్ దాడులు చేసింది. ఉత్తర బెయిట్‌లోని హియాన్ నగర్‌లో పదాతి దళాల దాడుల ప్రాంతాన్ని ఖాళీ చేయాలని పాలస్తీనియన్ శరణార్థులను ఐడిఎఫ్ కోరింది. కాగా దక్షిణ లెబనాన్‌లో జరిగిన దాడుల్లో కూడా ముగ్గురు మరణించారు. ఇజ్రాయిల్



200 రోజులుగా చేసిన యుద్ధంలో అమాయక ప్రజలను చంపడంతప్ప సాధించిది ఏమీ లేదని హామాస్ ఈ సందర్భంగా ఒక ప్రకటన చేసింది. మరోవైపు ఇజ్రాయిల్‌లో బందీలను త్వరగా విడిపించాలని ప్రజలు ప్రధానమంత్రి నేతన్యాహు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. కాగా దక్షిణ లెబనాన్‌లో 40 హిజ్బుల్లా స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. ఖాన్‌యూనిస్ ఆసుపత్రిలో సైన్యం దారుణాలకు పాల్పడిందని వందలమందిని చంపి ఖననం చేసిందని పాలస్తినా పౌర సహాయ బృందాలు ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేశాయి. దీనిపై దర్యాప్తు చేస్తామని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. కాగా గడచిన 24 గంటల్లో గాజాలో ఐడిఎఫ్ జరిపిన దాడుల్లో 32 మంది మరణించారు. గత ఏడాది అక్టోబరు 7 నుండి ఇప్పటివరకూ గాజాలో 43,183 మంది పాలస్తీనియన్లు మరణించారు. 3.80 లక్షల ఇళ్ళను ఐడిఎఫ్ ధ్వంసం చేసింది. 556 మసీదులను ధ్వంసం చేసింది. మూడు చర్చ్‌లను, 206 పురాతన వారసత్వ ప్రదేశాలను ధ్వంసం చేసింది. 32 ఆసుపత్రులను, 53 ఆరోగ్య కేంద్రాలను, 126 అంబులెన్స్‌లను నాశనం చేసింది. మొత్తంగా 30 బిలియన్ డాలర్లు నష్టం వాటిల్లింది.

## జ్యూరీ ఎదుట ట్రంప్ కేసు విచారణ

**వాషింగ్టన్ :** హష్ మనీ (తప్పుడు పనులను సమర్థించుకోవడానికి ధనాన్ని అక్రమంగా వెదజల్లడం) కేసులో జ్యూరీ ఎదుట రెండో రోజు కూడా అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హాజరయ్యారు. పోర్న్‌స్టార్ స్టామీ డేనియల్స్ నోరుమూయించేందుకు హష్ మనీ ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆయనపై క్రిమినల్ కేసుల్లో 12 మంది సభ్యుల జ్యూరీ విచారణ జరుపుతున్నది. ఆయనపై మొత్తం 35 ఆరోపణలు ఉన్నాయి. టాబ్లాయిడ్ పత్రిక 'నేషనల్ ఎంక్వైరర్'కు చెందిన మాజీ ప్రచురణకర్త డేవిడ్ పెక్కర్ రెండో రోజు కూడా ట్రంప్‌కు వ్యతిరేకంగా జ్యూరీ ఎదుట సాక్ష్యం ఇచ్చారు.

## వణుకుతున్నారు! (3వ పేజీ తరువాయి)

మొదటి పని కులగణనే అని రాహుల్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో మోదీ సృష్టించిన ఆదాయ అసమానత, ఎక్స్‌రే గురించే మాట్లాడుతున్నదన్నారు. మోదీ తాను ఎంచుకున్న వ్యాపారవేత్తలకు రూ. 16 లక్షల కోట్లు బదిలీ చేశారని, 90 శాతం జనాభా కోసం అందులో కొంతమొత్తాన్ని కాంగ్రెస్ తిరుగు వస్తదన్నారు. గతంలో తనను 'నాన్‌సీరియస్' పొలిటీషియన్ అని పేర్కొన్న మీడియాపై రాహుల్ విరుచుకుపడ్డారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పథకం, భూసేకరణ బిల్లు, భట్టా పర్సౌల్

ఉద్యమం, నియమగిరి హిల్స్ విషయాల్లో తన ప్రమేయం ఉందని, ఇవన్నీ మీడియాకు నాన్ సీరియస్ అని, అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విరాట్ కోహ్లీ గురించి మాట్లాడితే మాత్రం సీరియస్‌గా తీసుకుంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 శాతం జనాభా గురించి ఎవరైనా మాట్లాడితే వారిని నాన్‌సీరియస్ వ్యక్తిగా పిలుస్తారన్నారు. మీడియా పరిశ్రమలో వాటాదారులను పరిశీలిస్తే ఒక్క ఒబిసి, దళిత, గిరిజన యాంకర్ కూడా లేదని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థ విషయంలోనూ ఇదే పరిస్థితి ఉందని, 650 మంది హైకోర్టు న్యాయమూర్తులు ఉండగా, 90 శాతం జనాభాకు చెందిన వారు కేవలం 100 మంది మాత్రమే ఉన్నారని అన్నారు. దేశంలోని టాప్ 200 కంపెనీల్లో దళితులు, గిరిజనులు లేదా ఒబిసిలు లేరని చెప్పారు. ఈ సంస్థల నుంచి 25 మందికి నరేంద్ర మోదీ రూ. 16 లక్షల కోట్లు ఇచ్చారని, 25 సార్లు రైతుల రుణాలను మాఫీ చేస్తే అయ్యే ఆ డబ్బును ప్రధాని 25 మందికి ఇచ్చారని ఆరోపించారు.

''నాకు కులం మీద కానీ న్యాయం మీద కానీ ఆసక్తి లేదు.. 90 శాతం జనాభాకు తీవ్ర అన్యాయం జరుగుతోందని చెబుతున్నా.. దానిపై చర్యలు తీసుకుంటామని కూడా చెప్పలేదన్నారు. అయితే తాను ఎక్స్‌రే అనే పదాన్ని ఉపయోగించి, అక్కడ ఎంత అన్యాయం జరిగిందో పరీక్షిద్దాం అని చెప్పగానే, జాతీయ మీడియా, నరేంద్ర మోదీ దేశాన్ని విభజించే ప్రయత్నాలు చేస్తూ తమపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. ఒక దేశభక్తుడు దేశంలో న్యాయం జరగాలని కోరుకుంటాడని, మరో దేశభక్తుడు భారత్ పురోగతి సాధించాలని, సూపర్ పవర్‌గా మారాలని కోరుకుంటాడన్నారు. భారత్ సూపర్‌పవర్‌గా ఎదిగి చైనా కంటే ముందుండాలంటే, 90 శాతం శక్తిని ఉపయోగించుకోవాలన్నారు. తమను తాము దేశభక్తులమని చెప్పుకునే వారు ఎక్స్‌రేను చూసి జంకుతున్నారన్నారు. గత పదేళ్ల నుంచి తాను ఒబిసి అని చెప్పుకునే మోడీ.. తాను కుల గణన గురించి మాట్లాడిన వెంటనే ఆయన 'కులాలు లేవు' అంటున్నారని విమర్శించారు. మరి కులాలు లేకపోతే మోదీ ఒబిసి ఎలా అవుతారని నిలదీశారు. 90 శాతం జనాభాకు న్యాయం జరగడం తనకు రాజకీయ అంశం కాదని, తన జీవిత ధ్యేయమని ఆయన తేల్చిచెప్పారు. రాజకీయాల్లో రాజీ పడవచ్చు కానీ లైఫ్ మిషన్‌లో రాజీపడకూడదదన్నారు. దళితులు, ఒబిసిలు, గిరిజనుల దృష్టిని పాకిస్థాన్, చైనా, బాలీవుడ్ వైపు మళ్లించడమే బిజెపి లక్ష్యమని ఆరోపించారు. కుల గణన అనేది కేవలం కుల సర్వే మాత్రమే కాదని, ఆర్థిక, సంస్థాగత సర్వే కూడా అని చెప్పారు. దళితులు, ఆదివాసీలు, పేద సాధారణ కులాలు ఎంత మంది ఉన్నారో, వివిధ రంగాల్లో వారి భాగస్వామ్యాన్ని దేశానికి తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ సదస్సులో ఒబిసి చైర్మన్ అజయ్‌సింగ ఎస్‌సి చైర్మన్ రాజేష్, ప్రొ॥ కంచె ఐలయ్య, మధుయాష్కీగౌడ్ పాల్గొన్నారు.

## బాలికలదే హవా (3వ పేజీ తరువాయి)

బుర్రా వెంకటేశం బుధవారం ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల్లో మొదటి సంవత్సరంలో 68.35 శాతం బాలికలు, 51.50 శాతం బాలురు, సెకండియర్‌లో 72.53 శాతం బాలికలు, 56.10 శాతం బాలులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలోఫలితాల్లో 71.07 శాతంతో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలువగా, 34.81 శాతంతో కామారెడ్డి స్థానంలో నిలిచింది. అలాగే సెకండియర్‌లో 82.95 శాతంతో ములుగు మొదటి స్థానంలో ఉండగా, 44.29 శాతంతో కామారెడ్డి చివరి దక్కించుకున్నది. గురువారం నుండి మే 2వ తేదీ వరకు రీ కౌంటింగ్ నిర్వహించనున్నారు. మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్ ఫస్టియర్‌లో ప్రభుత్వ పాఠశాలలో 38.21 శాతం, మాడల్ స్కూల్‌లో 50.32 శాతం, ప్రైవేటు పాఠశాలలో 44.95 శాతం ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో ప్రభుత్వ పాఠశాలలో 49.13 శాతం ఉత్తీర్ణత, మాడల్ స్కూల్‌లో 62.42 శాతం, ప్రైవేటు పాఠశాలలు 45.56 శాతం ఉత్తీర్ణత సాధించింది.

## గోబెల్స్ ప్రచారం

(3వ పేజీ తరువాయి)

కేటాయింపుల్లో కెసిఆర్ చేసిన ఒప్పందంతో ఉమ్మడి మహబూబ్ నగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు శాశ్విత నష్టం చేశారని దుయ్యబట్టారు. నీటి పారుదల రంగంలో మాజీ సిఎం కెసిఆర్ అన్నీ అబద్ధాలే చెప్పారని, ఉమ్మడి ఎపి కంటే కెసిఆర్ హయాంలోనే ఎక్కువ దోపిడీ జరిగిందని విమర్శించారు. హైదరాబాద్‌లో సెంట్రల్‌కోర్టులో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాలో 811 టిఎంసిలో కేవలం 299 టిఎంసిలకు కెసిఆర్ ఒప్పుకుని తెలంగాణ రాష్ట్రానికి, రైతులకు తీరని నష్టం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 70 శాతం తమకు రావాలని కృష్ణా వాటర్ ట్రిబ్యునల్‌లో కేసు వేశామని, 811 టిఎంసిలో 550 టిఎంసి నీటి వాటా కావాలని పిటిషన్‌లో పేర్కొన్న విషయాన్ని ఉత్తమ్ వివరించారు. మాజీ సిఎం కెసిఆర్ పదే పదే అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. పదేళ్లు సిఎంగా పని చేసి పచ్చి అబద్ధాలు చెప్పారని, నిజాలు చెప్పాల్సిన బాధ్యత మంత్రులుగా తమపై ఉన్నదన్నారు. విద్యుత్ అంశంలో ఏడు వేల మెగావాట్ల నుంచి 12 వేలకు పెంచామని కెసిఆర్ చెప్పటం పచ్చి అబద్ధమన్నారు. పదేళ్లలో వాళ్లు స్టార్ట్ చేసి పూర్తి చేసింది కేవలం భద్రాద్రి పవర్ ప్లాంట్ మాత్రమేనని, ఇది కూడా అవుట్ డెటెడ్ అని అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, జగన్ సమావేశమైన ప్రతి సారీ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, వారు లోపల ఏం మాట్లడుకున్నారో ఎవ్వరికీ తెలియదని ఆరోపించారు.. హోం సెక్రెటరీ అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేస్తే తప్పు అని, అలా చేసినందుకు పదేళ్లు జైలు శిక్ష పడుతుందని చెప్పారు. తనపైన, కోమటిరెడ్డిపైన ప్రణీత్ రావుకు ఏం సంబంధమని, కెసిఆర్ చెప్పకుంటే వారు ఎందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారని ప్రశ్నించారు. ఈ కేసలో కెసిఆర్ భయపడే, ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదని చెబుతున్నారని ఉత్తమ్ తెలిపారు.

**నాశనం చేసిందే కెసిఆర్.. :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను తానే రిపేర్ చేస్తానని కెసిఆర్ చెబుతున్నారని, ఆయన హయాంలోనే ప్రాజెక్ట్ నాశనమైందని ఉత్తమ్ విమర్శించారు. కెసిఆర్ వల్లనే నీటి పారుదల శాఖనాశనమైందని, అలాంటి కెసిఆర్ సలహా ఇచ్చేది ఏమిటని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ 95 వేల కోట్లు ఖర్చు చేశారని, దీనిని పూర్తి చేయాలంటే రూ. 1.5 లక్షల కోట్లు అవుతుందనే అంచనాలు ఉన్నాయని వివరించారు. గత అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోతే, కాంగ్రెస్ డిసెంబర్ 7న అధికారంలోనికి వచ్చిందని ఉత్తమ్ తెలిపారు. కుంగిన 45 రోజులకు కూడా కెసిఆర్ నోరు మెదపలేదని, ప్రాజెక్టు కుంగిన తర్వాత నీళ్లు వదిలింది కెసిఆర్ అని, ఆ నెపం తమపై నెడుతున్నారని మండిపడ్డారు.

**బిఆర్ఎస్‌కు ఒక్క ఎంపి సీటు రాదు :** లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఒక్క ఎంపి సీటు రాదని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 104 ఎమ్మెల్యేల నుంచి 39కి బిఆర్ఎస్ పడిపోయిందని, ఇందులో 25 మంది కాంగ్రెస్ లోకి వస్తున్నారన్నారు. ఆ పార్టీలో కనీసం 25 మంది వార్డ్ స్థాయి కార్యకర్తలు కూడా కెసిఆర్‌కు టచ్‌లో ఉండబోరని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్‌కు లోక్‌సభలో జిరో సీట్లు అని, ఆ తర్వాత ఆ పార్టీలో ఎవ్వరూ మిగలరని తెలిపారు.

**'లోక్‌సభ ఫలితాల' తర్వాత ఎర్రగడ్డకు కెసిఆర్ : మంత్రి వెంకట్‌రెడ్డి**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లు సిఎంగా చేసిన కెసిఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్ కోల్పోతుందని, ఆ తర్వాత ఆయన ఎర్రగడ్డకు వెళ్తారన్నారు. తనకు కాంట్రాక్టు పనులే లేవని, మానేరు పనులు తాను చేసినట్టు అబద్దాలు చెబుతున్నారని వివరించారు.మాజీ మంత్రి హరీష్‌రావు బినామీ ఈ పనులు తీసుకుని,రూ మూడు, నాలుగు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కెసిఆర్‌కు మెంటల్ బ్యాలెన్స్ లేదని, బిడ్డ జైలులో ఉంటే, ఏ తండ్రి పరిస్థితైనా మెంటల్ బ్యాలెన్స్ తప్పుతుందన్నారు. బిఆర్ఎస్‌కు 8 నుండి12 సీట్లలో డిపాజిట్ రాదని, ఒక మెదక్‌లో డిపాజిట్ వస్తుందేమోనని అన్నారు. ఎంత పని లేనోడైనా ఒక టీవి ఛానల్‌లో నాలుగు గంటల పాటు మాట్లాడుతారా? అని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు మాట్లాడారో అర్థం కాలేదన్నారు. బిఆర్ఎస్ బస్సుయాత్ర, సభలలో రెండు వేల మంది కూడా రాలేదని వెంకట్ రెడ్డి అన్నారు.

## జైలు చూసి భయపడం

(3వ పేజీ తరువాయి)

పంపుతామని సిఎం, మంత్రులు చెబుతున్నారని, జైలు చూసి భయపడితే తెలంగాణ సాధించలేకపోయేవారమన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీనిఅ కూడా అమలు చేయలేదన్నారు. సిఎం, మంత్రులు తమను, బిఆర్ఎస్‌ను అర్థంపర్థం లేని తిట్లు తిట్టడం తప్ప పనులు చేయడం లేదని ఆరోపించారు. బొందపెడ్తాము, గోరికడ్తాము, పండబెట్టి తొక్కుతాము అనేవి సిఎం, మంత్రుల భాషనా అని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, మహిళలకు మహాలక్ష్మి కింద రూ.2,500, నిరుద్యోగ భృతి ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వమని విమర్శించారు. అప్పట్లో బిఆర్ఎస్ ఎంపిలు మోదీ ప్రభుత్వంతో పోరాడి నిధులు సాధించామని, మళ్లీ బిఆర్ఎస్ ఎంపిలు గెలిస్తే తెలంగాణ రాష్ట్ర సమస్యలు పరిష్కారిస్తారని నిధులు సాధిస్తారని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీందర్‌నాయక్, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్, తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు నాగార్జునచారి, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సవాల్ స్వీకరిస్తున్నా (3వ పేజీ తరువాయి)

వద్దకు నేను వస్తా. సిఎం రేవంత్ కూడా అక్కడికి వచ్చి ఆగస్టు 15లోపు రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేస్తానని ప్రమాణం చేయాలి. హామీని నిలబెట్టుకుంటే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మళ్లీ ఉప ఎన్నికలోనూ పోటీ చేయను. మాఫీ చేయకపోతే సిఎం పదవికి రేవంత్ రాజీనామా చేస్తారా? నాకు పదవి కంటే తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యం. ఆరు గ్యారంటీలను డిసెంబర్ 9న అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ మాట తప్పింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే పార్టీ రద్దు చేసుకుంటారా అని తొండి మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చి 120 రోజులైంది.. మీ గ్యారంటీలు ఏమయ్యాయి?మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ.2500, రైతులకు రూ.15,000, నిరుద్యోగులకు భృతి ఎందుకు ఇవ్వలేదు? బిఆర్ఎస్ అంటే కాంగ్రెస్‌కు ఎందుకంత భయం?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# పత్రం జేబులో పెట్టుకో

(3వ పేజీ తరువాయి)

ఎకరానికి నీరు అందించడానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుందని, నీతి నిజాయితీ గల కడియం శ్రీహరి అనుభవాలను క్రోడీకరించుకుని ఈ ప్రాంతంలో అభివృద్ధిని తాను చేపడతానని, టెక్స్‌టైల్ పార్క్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి చారిత్రాత్మకమైన వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పుడు కాకతీయ విశ్వవిద్యాలయంలో నాణ్యమైన విద్యా బోధన చేయడానికి త్వరలో కొత్త వైస్ ఛాన్సలర్‌ను, అధ్యాపకులను నియమించేందుకు చర్యలు చేపడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**కాళేశ్వరంపై చర్చకు సిద్ధమా**

''మామా, అల్లుడు తోక తెగిన బల్లిలాగా ఏదేదో మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ఏ ప్రాజెక్టు ఉండే పరిస్థితి లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద చర్చ పెడుదాం. నేను ఈ సభా వేదిక నుండి సవాల్ విసురుతున్నా.. కెసిఆర్ కట్టిన ఏ ప్రాజెక్టు భూమి మీద ఉంటదో చూద్దాం. కాంగ్రెస్ కట్టించిన శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్, నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో పాటు అనేక ప్రాజెక్టులు చెక్కుచెదరకుండా ఉన్నాయి'' అని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితికి డిపాజిట్ కూడా రాదని ఆయన అన్నారు. కెసిఆర్ చచ్చిన పాముతో సమానమని, నీకు దమ్ము ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని, అక్కడ మాట్లాడదామని, కానీ అసెంబ్లీకి రాకుండా బయట మాట్లాడడం సమంజసం కాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిందని, కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్‌లను పూర్తిగా తొలగిస్తారన్నారు. మోసపూరితమైన మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. బిజెపి తరపున పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ ఈ ప్రాంతంలోని రైతుల భూములను ఏ విధంగా కొల్లగొట్టాడో మీకు అందరికీ తెలుసన్నారు. భూములను కొల్లగొట్టే వ్యక్తి మీకు కావాలా! నీతి నిజాయితీతో సేవ చేసే డాక్టర్ కడియం కావ్య కావాలో మీరే నిర్ణయించుకోండి అన్నారు. ఈ బహిరంగ సభకు ఎంఎల్ఎ రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా మంత్రులు డి.శ్రీధర్‌బాబు, ధనసరి అనుసూయ (సీతక్క), కొండా సురేఖ, ఎంఎల్ఎలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, యశఎస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్, బిజెపిని ఓడిస్తాం.. కాంగ్రెస్ ను గెలిపిస్తాం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు**

సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో ఖచ్చితంగా బిజెపి, బిఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపిస్తామని చెప్పారు. దేశంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలను రోడ్డు పాలు చేస్తుందన్నారు. ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనులు, బిసిలు, మైనారిటీల వ్యతిరేక పార్టీగా బిజెపి మారిందని, అలాంటి బిజెపిని ఖచ్చితంగా ఓడించి తీరుతామని అన్నారు. టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ(ఎం) నాయకులు సిహెచ్.రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**బిడ్డ బెయిల్ కోసం సికింద్రాబాద్‌ను కిషన్‌రెడ్డికి కెసిఆర్ తాకట్టు పెట్టారు**

బిడ్డ బెయిల్ కోసం సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాన్ని, బిజెపి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి కెసిఆర్ తాకట్టు పెట్టారని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ గెలుస్తుందో, ఆ పార్టీయే కేంద్రంలో అధికారంలోకి వస్తుందని, ఈ సారి ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని, దానం నాగేందర్‌ను ప్రజలు గెలిపిస్తే, ఆయన కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలో ఉంటారని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి దానం నాగేందర్ సికింద్రాబాద్‌లోని జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో బుధవారం నామినేషన్‌ను దాఖలు చేశారు. అంతకుముందు సికింద్రాబాద్‌లోని ప్యాట్నీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న దత్తాత్రేయను కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ ఓడించారని, ఆనాడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేసేందుకు దానం నాగేందర్ మూడు రంగుల జెండా ఎగిరేయనున్నారని చెప్పారు.

**పరువు తీసేందుకే పద్మారావును పోటీలో పెట్టారు**

ఎంఎల్ఎ పద్మారావు పరువును తీసేందుకే కెసిఆర్ ఆయనను ఎంపి ఎన్నికల్లో పోటీకి పెట్టారని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్ ఎంపి స్థానాన్ని బిజెపికి తాకట్టు పెట్టారని, అందుకే పద్మారావు నామినేషన్ కార్యక్రమానికి కెసిఆర్, కెటిఆర్ రాలేదన్నారు. పద్మారావు మంచోడేనని, కానీ కెసిఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగిపోతారన్నారు. పద్మారావుకు కెసిఆర్, కెటిఆర్ మద్దతు ఇవ్వడంలేదని ఆరోపించారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది, మత సామరస్యాన్ని కాపాడిందీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్, ఎంపి ఎం.అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్‌జె క్యాన్సర్ ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించండి

కూనంనేని సాంబశివరావు వినతి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఎంఎన్‌జె క్యాన్సర్ ఆస్పత్రి లో కొత్తగా నిర్మించిన బ్లాక్ చిన్న పిల్లల వార్డులో తాగు నీటి సౌకర్యం, మౌలిక సదుపాయాలు లేక రోగులు, వైద్యులు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ శాసనసభ నాయకులు కూనంనేని సాంబశివరావు ఆందోళన వ్యక్తంచేశారు. వెంటనే తాగునీరు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నూతనంగా నిర్మించిన బ్లాక్‌లో 200 మంది క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నపిల్లలకు తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరోగ్యశాఖ స్పంధించి, తక్షణమే ఎంఎన్‌జె క్యాన్సర్ ఆస్పత్రిలో తాగునీరు సౌకర్యం, మౌలిక వసతులు కల్పించాలని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

## సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్న మోదీ : చాడ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ హిందూ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి ముస్లిం మైనారిటీలపై పరోక్ష దాడులకు పాల్పడుతున్నాడని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాజస్థాన్‌లో జరిగిన బహిరంగ సభలో నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు ప్రజల ప్రాథమిక హక్కులకు హరించే విధంగా ఉన్నాయని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగ విరుద్ధంగా, వ్యవస్థకు భంగం కలిగించే విధంగా ఆయన వ్యవహారశైలి ఉందన్నారు. హిందువుల ఓట్లను రాబట్టుకోవడం కొరకు ఇలాంటి వ్యాఖ్యలు తగవన్నారు. దేశంలో నల్లడబ్బులు వెలికి తీసి ప్రజలకు పంచుతానని, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని వంటి హామీలపై నరేంద్ర మోదీ మాట్లాడితే బాగుండేదన్నారు. దేశ రాజధానిలో వ్యవసాయ వ్యతిరేక నల్లచట్టాలను రద్దు చేయాలని, 356 రోజులు రైతులు ధర్నా చేస్తే చట్టాలను వెనకకు తీసుకుంటున్నామని చెప్పి ఇప్పటివరకు ఆ మాట నిలబెట్టుకోలేదన్నారు. మరోసారి నరేంద్రమోదీ ప్రధాని అయితే రాజ్యాంగాన్ని మార్చి ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేస్తారని ఆరోపించారు. ఇప్పటికే మోదీ విధానాలతో అసంఘటితరంగం నిర్వీర్యం అయిందని విమర్శించారు. వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, తదితర వర్గా లు ఎన్‌డిఎ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయారన్నారు. కేవలం మతం పేరుతో ప్రజల మధ్య విభజనతోనే ఎన్నికల్లో గెలవాలనుకుంటున్న మోదీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

**రామచంద్రరావుకు పరామర్శ:** సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన రామచంద్రరావును సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. రామచంద్రరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రామచంద్రరావును పరామర్శించిన వారిలో సిపిఐ సీనియర్ నాయకులు కందిమల్ల ప్రతాపరెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, రచయిత ఏటుకూరు ప్రసాద్, మారుపాక అనిల్‌కుమార్, ఆరుట్ల రాజ్ కుమార్, బోయ శ్రీరాములు కొక్కుల దశరథ్ పాల్గొన్నారు.



# భవిష్యత్తులో కోమటిరెడ్డికి సిఎం అర్హత : ఉత్తమ్

సిఎం పదవిపై ఆశలేదు..
మంత్రి కోమటిరెడ్డి
నల్లగొండలో రఘువీర్ నామినేషన్ ర్యాలీ
హాజరైన పల్లా వెంకటరెడ్డి, జూలకంటి





**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భవిష్యత్తులో సిఎం అయ్యే అర్హత ఉందని నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వెంకటరెడ్డికి సిఎం అర్హత ఉందంటూ భువనగిరిలో సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు ఆయన చెప్పారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. హైదరాబాద్ రోడ్డులోని రాజీవ్‌గాంధీ విగ్రహం ర్యాలీ ప్రారంభమై గడియారం సెంటర్‌కు చేరుకొని సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డికి భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయన్నారు. కేంద్రం నుంచి రూ.700కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మాణం, రూ.280 కోట్లతో ఆర్‌అండ్‌బి రోడ్ల నిర్మాణం, రూ.400 కోట్లతో నల్లగొండ మున్సిపల్‌అభివృద్ధి చేస్తున్నాడన్నారు. నల్లగొండలో సిపిఐ, సిపిఎం మద్దతుతో పార్లమెంటు ఎన్నికలో బరిలో ఉంటున్నామన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్, బిజెపిలకు డిపాజిట్ దక్కదని ఉత్తమ్ అన్నారు. మోడీ నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులైన ఎస్‌ఎల్‌బిసి టన్నెల్, డిండి, బి వెల్లెంలతో పాటు పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తిచేస్తామని చెప్పారు. ఆరు కాలాలు కష్టపడి వరిపంట పండించిన రైతుల వద్ద మిల్లర్లు తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే అదే వేదికపై ఉన్న రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనపై ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తనకు ముఖ్యమంత్రి పదవిపై ఆశ లేదన్నారు. సిఎంగా రేవంత్‌రెడ్డి ఉంటారని స్పష్టం చేశారు. తనపట్ల అభిమానంతో ఉత్తమ్ అలా మాట్లాడారని మంత్రి అన్నారు.

### రుణమాఫీ చేస్తే బిఆర్‌ఎస్‌ను రద్దు చేస్తారా
### మంత్రి కోమటిరెడ్డి

అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు రైతులకు రూ.2లక్షల రుణమాఫీని ఆగస్టు 15నాటికి మాఫీ చేస్తామని.. చేయకపోతే తమ పదవులకు రాజీనామా చేస్తామని.. చేసినట్లయితే బిఆర్‌ఎస్‌ను రద్దు చేస్తారా అంటూ రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెసిఆర్‌కు సవాల్ విసిరారు. పార్లమెంటు ఎన్నికలో నల్లగొండ, భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థులు భారీమెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. నల్లగొండ జిల్లాను సర్వనాశనం చేసిన కెసిఆర్, జిల్లా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిలు ఏ ముఖం పెట్టుకొని మిర్యాలగూడలో బస్సు యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. ఆంధ్రాలో మళ్లీ జగన్ అధికారంలోకి వస్తారని కెసిఆర్ చెప్పడం సిగ్గు చేటన్నారు. నల్లగొండ నీళ్లను దోచుకెళ్లేందుకు జగన్ చేసిన కుట్రకు కెసిఆర్ వత్తాసు పలికారని, వారిద్దరి కుమ్మక్కుతోనే జిల్లాలో కరువు వచ్చిందని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు.నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

### లౌకిక శక్తులు ఏకమవ్వాలి : పల్లా

దేశంలో మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడగొట్టేందుకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకమై ఇండియా కూటమిగా పనిచేస్తున్నాయని, ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్‌తో జతకట్టామని, ఈ ఎన్నికల్లో కూడా బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్‌కు మద్దతిచ్చామని తెలిపారు. గత ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం ప్రజలక్చిన ఏ ఒక్క హామీలు కూడా అమలు చేయలేదని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో కెసిఆర్ ప్రభు త్వం కూడా వారి బాటలో నడుస్తూ నియంత పాలన చేశారని ఆరోపించారు.కార్యక్రమంలో మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎంఎల్‌ఏలు నెనావత్ బాలునాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్, డిసిసి అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మారెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, సిపిఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, ఐద్వా కార్యదర్శి మల్లు లక్ష్మి , మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, వంగూరి లక్ష్మ య్య, జూకూరి రమేష్, పాషం రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మద్దతు కోరిన మాజీమంత్రి జానారెడ్డి, రఘువీర్‌రెడ్డి

కూటమిలో భాగంగా సంపూర్ణ మద్దతు..
సిపిఐ జాతీయ సమితి సభ్యుడు
పల్లా వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ లోక్‌సభ 'స్థానంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని సిపిఐకి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, అభ్యర్థి కుందూరు రఘువీర్, డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం నల్లగొండ సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దూమ్ భవన్‌కు వచ్చి సిపిఐ నాయకుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు కాంగ్రెస్‌లకు కంచుకోటగా ఉందని, ఈ రెండు పార్టీలు ఎప్పుడు కలిసి పనిచేసినా విజయం సాధించారని గుర్తు చేశారు. తన కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌ను గెలిపించాలని కోరారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమిలో పొత్తులో భాగంగా సిపిఐ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ, కాంగ్రెస్ కలిసి పనిచేసి బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఓడించిందని గుర్తు చేశారు. ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కూడా సిపిఐ కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తుందని, కమ్యూనిస్టు కాంగ్రెస్ కలిస్తే గెలుపే తప్పా ఓటమి ఉండదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, గన్నా చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్ కుమార్, నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బోల్గూరి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకటరమణ, గురిజ రామచంద్రం, టి.వెంకటేశ్వర్లు, నలుప రాజు రామలింగయ్య, ఉస్తెల సృజన, మల్లీశ్వరి, కంబాల శ్రీను, ఉస్తెల నారాయణరెడ్డి, నూనె రామస్వామి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంకు రఘురామ్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం స్థానానికి రామసహాయం రఘురామ్‌రెడ్డి, కరీంనగర్ స్థానం నుంచి వెలిచాల రాజేందర్‌రావు, హైదరాబాద్ నుండి మహ్మద్ వలీఉల్లా సమీర్‌ల పేర్లను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఖరారు చేసింది. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ప్రకటనను విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి అభ్యర్థిత్వాలపై చివరి వరకు తీవ్ర పోటీ జరిగింది. చివరకు మధ్యే మార్గంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి ఆర్.సురేందర్ రెడ్డి కుమారుడు రఘురామ్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఆయన మంత్రి పొంగులేటికి వియ్యంకుడు. కాగా, సామాజిక సమీకరణల నేపథ్యంలో కరీంనగర్ స్థానానికి వెలిచాల రాజేందర్‌రావును అభ్యర్థిగా ప్రకటించారు. వీరిద్దరి పేరిట ఇప్పటికే నామినేషన్‌లు దాఖలయ్యాయి. హైదరాబాద్ నుండి చాలా కాలం తరువాత కాంగ్రెస్ తరుపున మైనారిటీ అభ్యర్థి మహ్మద్ వలీ ఉల్లా సమీర్‌ను కాంగ్రెస్ బరిలో దింపింది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఖరారైనట్లైంది.

**గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న :** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల శాసనసమండలి నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పేరును కాంగ్రెస్ ప్రకటించింది.

## కార్మికద్రోహి మోదీ

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/కోదాడ :** కార్మిక ద్రోహి నరేంద్రమోదీని ఓడించాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎఐటియుసికార్యాలయంలో జరిగిన ప్రాంతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధానిగా మోదీ కార్మికుల కనీస అవసరాలు తీర్చలేదన్నారు. ప్రైవేట్, ప్రభుత్వరంగ సంస్థలను ధారాదత్తం చేస్తూ లేబర్‌కోడ్‌లను పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ వారికి వత్తాసు పలుకుతున్న నరేంద్రమోదీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల పర్వదినమైన మేడే ఘనంగా నిర్వహించాలన్నారు. సమావేశానికి పోతురాజు సత్యనారాయణ అధ్యక్షత వహించగా షేక్ లతీఫ్, ఎస్.రాఘవరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, నాగార్జున, నరసింహారావు, సైదాకుమార్, మగ్బుల్, వెంకటేష్, రాజశేఖర్, రాఘవులు, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఇస్టా ఉత్సవాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ (ఇస్టా) శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవానికి ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఆహార సంస్థ (ఎఫ్ఎఓ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ క్యూ డోంగ్యును ఇస్టా అధ్యక్షుడు డాక్టర్ కె.కేశవులు అధికారిక ఆహ్వానాన్ని అందించారు. ఈశతాబ్ది ఉత్సవాలు ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్‌లో జూలై 1 నుంచి 5 వరకు ఐదు రోజుల పాటు జరగనున్నాయి. దీనికి హాజరు కావాలని ఇటలీ దేశంలోని రోమ్‌కు డాక్టర్ కేశవులు నేతృత్వంలోని ప్రతినిధి బృందం వెళ్ళి డాక్టర్ క్యూ డోంగ్యును ఆహ్వానించారు. తాను వ్యక్తిగతం గా లేదా రికార్డ్ చేయబడిన వీడియో సందేశం ద్వారా ప్రారంభ వేడుకలకు హాజరు కావడానికి క్యూ డొంగ్యూ అంగీకరించినట్లు డాక్టర్ కేశవులు ఒక ప్రకటనలో తెలిపారు.









Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## దాసోజు ఫిర్యాదుపై 26లోగా ఉత్తర్వులు

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్ ఎమ్మెల్యే, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుపై అసత్య ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై ఈసీ చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కుమార్ చేసిన ఫిర్యాదుపై హైకోర్టు విచారణను ముగించింది. ఈ ఫిర్యాదుపై ఈ నెల 26లోగా తగిన నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం హైకోర్టుకు నివేదించింది వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేటీఆర్‌పై ఫోన్ ట్యాపింగ్ కేసుతో సంబంధం ఉందంటూ అనుచిత విమర్శలు చేశారని, దీనిపై ఈసీకి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకో లేదని దాసోజు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యాన్ని చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే. జస్టిస్ జె అనిల్ కుమార్లతో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. ఈసీ వివరణ తర్వాత పిటిషన్‌పై హైకోర్టు విచారణను ముగించింది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

ప్రజాపక్షం/హైదరాబాద్ : భద్రాచలం, స్టేషన్ ఘన్‌పూర్‌ల నుంచి బిఆర్ఎస్ చిహ్నంపై గెలిచిన తెల్లం వెంకటరావు, కడియం శ్రీహరి కాంగ్రెస్‌పార్టీలో చేరడం పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకమంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. అసెంబ్లీ కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్, కేంద్ర ఎన్నికల సంఘం, ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, కడియం శ్రీహరిలను ప్రతివాదులుగా చేశారు. కడియం తన కుమార్తె కావ్యతో కలిసి, వెంకట్రావు వేర్వేరు తేదీల్లో కాంగ్రెస్‌లో చేశారని, పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయని, ఇది పార్టీ పిరాయింపుల కిందకు వస్తుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శిలకు వినతిపత్రాలు ఇచ్చేందుకు వెళితే ఆఫీసులోపలికి రానీయలేదన్నారు. దీంతో ఈనెల 10న రిజిస్టర్ పోస్టులో ఫిర్యాదు పంపితే తిరిగి వచ్చేసిందన్నారు. ఇ–మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించామని, దీనిపై 3నెలల్లోగా చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయ్..

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రవాప్తంగా ఎండలు దంచి కొట్టుతున్నాయి. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 45 డిగ్రీలు, ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే హైదరాబాద్, కరీంనగర్‌లలో 43, నిజామాబాద్, మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డిలో 42, వరంగల్‌లో 41, ఆదిలాబాద్‌లో 40 డిగ్రీలు నమోదైంది. దీంతో మధ్యాహ్నం పట్టణాలు, గ్రా మాల్లోని ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. కర్ణాటక పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కారణంగా బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అలాగే గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలోని 9 జిల్లాల్లో వడగాలులు వీస్తాయని అధికారులు హెచ్చరించారు. నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వడగాలుల ప్రభావం ఉంటుందన్నారు. వడగాలులకు సంబంధించి గురు, శుక్రవారాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేయగా, శని





వారం మాత్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామన్నారు. నల్లగొండ జిల్లా టిక్యా తండాలో మంగళవారం అత్యధికంగా 45.1 డిగ్రీలు నమోదైంది. భద్రాచలంలో 44.9 నల్లగొండ జిల్లా బుగ్గబాయి గూడ, ములుగు జిల్లా మల్లూరులో 44.5, నల్లగొండ జిల్లా తిమ్మాపూర్లో 44.4, తిర్మలగిరి, ఇబ్రహీంపేట, ఖమ్మం జిల్లా కల్లూరులో 44.2, వనపర్తి జిల్లా పానగల్‌లో 44.3, సూర్యాపేట జిల్లా నూతనకల్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మరో రెండు రోజుల పాటు ఇదే తరహాలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ జల్లులు కురిసే అవకాశముందన్నారు. వడదెబ్బ వల్ల మంగళవారం రాష్ట్రంలో ఐదుగురు మరణించారు.

### బంజారాహిల్స్‌లో 43డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

ఎండల వేడిమితో నగరవాసులు అల్లాడిపోతున్నారు. వడగాలులతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటడంతో వడగాలుల తీవ్రత పెరిగింది. మంగళవారం బంజారాహిల్స్, సికింద్రాబాద్, న్యూ మెట్టుగూడలో 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గతేడాది ఏప్రిల్ నాలుగో వారం నమోదైన ఉష్ణోగ్రతలతో పోల్చితే ఈ ఏడాది 45 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు.

### రికార్డుస్థాయిలో విద్యుత్ డిమాండ్

నగరంలో ఎండల ప్రభావంతో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వారం రోజులుగా 8285 మిలియన్ యూనిట్‌లు (ఎంయూ) నమోదవుతున్నది. ఏప్రిల్ 19న అత్యధికంగా రికార్డుస్థాయిలో 85.38 మిలియన్ యూనిట్‌ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. ఇప్పటివరకు ఇదే అధికమని, ఉష్ణోగ్రతలు ఇదే తరహాలో కొనసాగితే మే మొదటివారంలో 90 ఎంయూల డిమాండ్ నమోదయ్యే అవకాశాలు ఉంటాయని విద్యుత్ శాఖ అధికారుల అంచనగా ఉంది. విద్యుత్ డిమాండ్ రికార్డుస్థాయిలో పెరుగుతుండటంతో నందనవనం సబ్ స్టేషన్‌లో కొత్తగా 12.5 ఎంవిఏ సామర్థ్యంతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, సైబర్‌సిటీ కొత్తగూడ సబ్ స్టేషన్‌లో 8 ఎంవిఏ (మెగావాట్స్ పర్ యాంప్) ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ డిమాండ్ అంచనాలకు మించి పెరుగుతుండటంతో శివారు ప్రాంతాల్లో 8కి పైగా సబ్ స్టేషన్‌లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచినట్లు అధికారులు వెల్లడించారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధావి జూనియర్ కళాశాల ప్రభంజనం





ప్రజాపక్షం/వనస్థలిపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఇంటర్ పలితాలలో హస్తినాపురంలోని శ్రీమేధావి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకుల్లో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోమాండ్ల శ్రీను మాట్లాడుతూ ఎంపిసి మొదటి సంవత్సవంలో కే.వెంకటసాయి అనిరుద్‌కు 470గాను 467 మార్కులు, ఓ.ప్రవీణ్‌కు ఎంపిసిలో 470గాను 465 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకులో నిలిచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. కష్టపడి చదువులు చెప్పిన అధ్యాపకులకు కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో గున్‌గల్ మోడల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పాఠశాల ప్రిన్సిపాల్ ఎమీమా

ప్రజాపక్షం/యాచారం : ఇంటర్ ఫలితాలలో మండల పరిధిలోని గున్‌గల్ మోడల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి తమ సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ ఎమీమా అన్నారు. బుదవారం ఇంటర్ ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ వెలువరించడంతో విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వచ్చిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువకొని తల్లి దండ్రుల కలలను సహకారం చేస్తారన్నారు. మోడల్ కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారన్నారు. గున్‌గల్ మోడల్ పాఠశాలలో మొదటి సంవత్సరం 93 మంది పరీక్షలు రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 55 శాతం ఫలితం వచ్చిందన్నారు. రెండవ సంవత్సరం 52 మంది విద్యార్థులు చదువుతుండగా 28 విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. 54 శాతం ఉతీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరం చదువుతున్న బోల్లపల్లి మనీషా ఎంపిసి 470 మార్కులకు 463 మార్కులు, పల్లపు వైష్ణవి బెపిసి 440 మార్కులకు 429 మార్కులు, కంరటోత్ మను బెపిసి 500 మార్కులకు379 మార్కులు సాధించారన్నారు. విద్యార్థుల తల్లిదంద్రులకు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటుహక్కుపై అవగాహన సదస్సు




ప్రజాపక్షం/ నార్సింగి : నార్సింగి మున్సిపల్ పరిధిలోనీ కమ్యూనిటీ ఆల్ యందు ఎస్‌హెచ్‌జి సభ్యులకు ఓటుహక్కు పై అవగాహన సదస్సును నార్సింగి మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒడ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ స్విప్ నోడల్ ఆఫీసర్ బి.శరత్‌చంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సభ్యులకు ఓటు హక్కు లేని వారికి నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే మహిళలు డబ్బు తదితర ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని తోటి వారికి కూడా తెలియజేయాలని ఆయన తెలిపారు. మహిళలు కులమత ప్రాంత ప్రభావాలకు లోను కాకుండా నిజాయితీ సామర్థం ఉన్న అభ్యర్థికే తమ ఓటు వేసి ఒక మంచి సమాజాన్ని రూపొందించడంలో తమ పాత్రను పోషించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన ఎస్ హెచ్ జి మహిళలతో ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్ , ఏడిఎంసి ఉమేష్,టి ఎం సి. స్వామి,ఆర్పీలు,ఎస్ హెచ్ జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దాత ఔదార్యంతో 350 మందికి శ్రీవారి దర్శనం



ప్రజాపక్షం/కొత్తూరు : దాత సహకారంతో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తుల సమస్యలను దూరం చేసి దాత స్వయంగా ఖర్చు పెట్టుకొని భక్తులకు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కల్పించారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఉప్పల పద్మావతి వెంకటేష్ దంపతులు సుమారు 11ఏళ్ళ క్రితం 25మందితో ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రతి ఏటా పెరుగుతు వస్తున్నారు. ఈ ఏడాది ఏకంగా 350మంది భక్తులకు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కల్పించారు. రైలు, స్వామివారి దర్శించుకునే దర్శనం టికెట్లు, ప్రయాణానికి అయ్యే ఖర్చులను వీరు భరిస్తూ ముందుకు వెళ్తున్నారు. షాద్‌నగర్, జడ్చర్ల, వికారాబాద్ నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల నుండి సుమారు 350మంది శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం కోసం వెళ్ళారు. ఈ ఎడాదికి ఇంత మందికి అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయమని దాత ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. షాద్‌నగర్ రైల్వే స్టేషన్‌లో తిరుపతి వెళ్ళే వారికి రైలు టికెట్లు, శ్రీవారి దర్శనం టికెట్లుతోపాటు ఇందుకోసం సుమారు రూ.4లక్షలు ఖర్చు చేస్తున్నట్లు దాత ఉప్పల వెంకటేష్ వివరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

ప్రజాపక్షం/కొత్తూరు : రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు షాద్‌నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం షాద్‌నగర్ తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని సుమారు 40ఏళ్ళ వయస్సు కలిగిన వ్యక్తి గుడ్స్ రైలు కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ఎల్లో కలర్‌ఫుల్ షర్ట్, ఎరుపు బనియన్, జీన్స్ ప్యాంటు వేసుకున్నట్లు తెలిపారు. లోకో పైలట్ రందీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలకు 9848090426, 9441407039కు ఫోన్ నంబర్లలో సంప్రదించాలని షాద్‌నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

# లోక్‌సభ స్థానాలకు ఉధృతంగా నామినేషన్లు

ప్రజాపక్షం/హైదరాబాద్ : నామినేషన్‌ల దాఖలుకు నేటితో గడువు ముగినుంది. అయితే బుధవారం హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాలకు ఉధృతంగా నామినేషన్ దాఖలు జరిగింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా మాధవిలత, కాంగ్రెస్ నుంచి సిరాజు అమీనా, స్వతంత్రులు నామినేషన్‌లు దాఖలు చేయగా, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఖైరతాబాద్ ఎంఎల్ఎ దానం నాగేందర్ నామినేషన్ దాఖలు చేశారు. దానం నామినేసన్ దాఖలు కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహ్మద్ హజరుద్దీన్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో దళిత బహుజన పార్టీ నుంచి షేక్ బాషా, ప్రజా ఏక్తా పార్టీ నుంచి ఎస్.తులసి, పలువురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా సికింద్రాబాద్ ప్యాట్ని చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మిటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. బిజెపి అభ్యర్థి మాదవిలత చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీగా లక్డీకాపూల్‌లోని కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆమే వెంట కేంద్రమంత్రి అనురాంగ్ ఠాకూర్ ఉన్నారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో పెద్ద సంఖ్యలో స్వతంత్రులు నామినేషన్‌లు దాఖలు చేయడం విశేషం.



## జస్టిస్ రామలింగేశ్వరరావుకు నివాళి

హైదరాబాద్ : ఇటీవల మృతి చెందిన ఉమ్మడి హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ ఎ రామలింగేశ్వరరావుకు బుధవారం హైకోర్టు నివాళులు అర్పించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అధ్యక్షతన ఫస్ట్ కోర్టు హాల్‌లో జడ్జీలు, లాయర్లు, న్యాయాధికారులు సమావేశం అయ్యారు. సమావేశం రెండు నిముషాలపాటు మౌనం పాటించింది. సంతాపం వ్యక్తం చేసింది. చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే. అడ్వొకేట్ జనరల్ ఎ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జస్టిస్ రామలింగేశ్వరరావు న్యాయవ్యవస్థకు అందించిన సేవలను కొనియడారు. జర్మనీలో ఉన్న తన కుమార్తె వద్దకు వెళ్లినప్పుడు అక్కడ గుండెపోటు వచ్చి మరణించారు.

## మలుపులో మెట్రో రైలు సౌండ్ పొల్యూషన్

హైదరాబాద్: మెట్రో మలుపుల వద్ద శబ్ద కాలుష్యం విపరీతంగా ఉందంటూ అందిన లేఖను హైకోర్టు పిల్‌గా తీసుకుంది. శబ్దకాలుష్యాన్ని తగ్గింపునకు తీసుకున్న చర్యలు వివరించాలని రాష్ట్రంతోపాటు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్(హెచ్‌ఎంఆర్‌ఎల్)ను ఆదేశించింది. ఆరు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హైదరాబాద్ సీపీ, హెచ్‌ఎంఆర్ఎల్‌కు నోటీసులు జారీ చేసింది. శబ్దకాలుష్య సమస్యపై డాక్టర్ హనుమాన్లు అనే వ్యక్తి రాసిన లేఖను పిల్‌గా తీసుకున్న చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. సికింద్రాబాద్ బోయిగూడ మెట్రో పిల్లర్ నంబర్ బీ1006 మెట్రో ట్రాక్ మలుపు వద్ద రైలు ప్రయాణించే సమయంలో పెద్ద ఎత్తున శబ్దం వస్తోందని, దీని వల్ల వినికిడి సమస్య తలెత్తే అవకాశం ఉందని, అడ్రినలిన్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయని పిటిషనర్ వివరించారు. ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, విచారణ వాయిదా వేసింది.

## 'ఇండియా' కూటమికి సంపూర్ణ మద్దతు

సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కుమార్ చౌదరి



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయించామని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి ప్రకటించారు. ఈ మేరకు బుధవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ తన ఎన్నికల సభలలో దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిపై ప్రసంగించకుండా విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలమధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని మండిపడ్డారు. భారతదేశం లౌకిక దేశమని, దేశంలో అని మతాలు సమానం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషిచేసి, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకుంటామని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎం.అయిలయ్య, చిట్టిబాబు, ఆర్.సత్యనారాయణ, ఆర్.యోగేశ్వర్ రావు, అర్జున్, గోవింద్, వీరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్యూరోప్లై డీలర్లకు సత్కారం



ప్రజాపక్షం/హైదరాబాద్ : డ్యూరోప్లై, భారతదేశం ప్రీమియం ప్రముఖ ప్లైవుడ్ కంపెనీలలో అత్యంత గొప్ప వారసత్వం కలిగిన కంపెనీ, దాని విలువైన డీలర్లను 'శుభారంభ్' స్వాగత కిట్‌తో సరికొత్త సంవత్సరానికి స్వాగతించింది. ఇది శుభ ప్రారంభాలతో అభివృద్ధిని సూచిస్తుంది. డ్యూరోప్లై దేశవ్యాప్తంగా 1,050 మంది డీలర్లను శుభారంభ్ కిట్, డీలర్ సర్టిఫికెట్లతో సత్కరించారు. శుభారంభ్ కిట్‌లో పవిత్ర రామ మందిరం, ఇతిహాసమైన రామ్ చరిత్ మానస్, చరణ్ పాదుక ప్రతిరూపం ఉన్నాయి. అఖిలేష్ చిట్లాంగియా, మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డ్యూరోప్లై మాట్లాడుతూ రాముని జీవితం సమగ్రత, స్థితిస్థాపకత, కరుణ సద్గుణాలను ఉదాహరణగా చూపినట్లే, రామ బోధనలు సమగ్రత, స్థితిస్థాపకతను నొక్కిచెప్పినట్లు, డ్యూరోప్లై ఉత్పత్తులు కాల పరీక్షను తట్టుకునేలా రూపొందించబడ్డాయన్నారు.

## చేవేళ్లలో కెవిఆర్ గెలుపు ఖాయం

సంగీతారెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: ఎంపి ఎన్నికల్లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆమె మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం, టెలిఫోన్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరేంద్ర మోదీని, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆమె చెప్పారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తన వ్యాపారాలన్నీ వదిలి పెట్టుకొని ప్రజాసేవ కోసం ముందుకు వచ్చిన మంచి మనిషి అని ప్రజల కీర్తించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఆమె చెప్పారు. గత పదేళ్లుగా ఆయన చేసిన సేవలను గురించి ప్రజలు తనకు చెబుతున్నారని సంగీత రెడ్డి తెలిపారు. ప్రజలు తమ పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం మోదీకి ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఆర్థిక విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొండా సంగీతా రెడ్డి చెప్పారు. ప్రచారంలో అందేల శ్రీరాములు, రాజా ధీరజ్‌రెడ్డి, పలువురు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు రంజిత్‌రెడ్డి నామినేషన్

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: పేదల నేస్తం, అభయ హస్తం(కాంగ్రెస్ పార్టీ) అండగా... చేవెళ్ల ప్రజానీకం ఆశీర్వాదాలే వెన్నుదన్నుగా కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి( సిఎం) రేవంత్ లాంటి ఛరిష్మాగల నాయకుడే ముఖ్యమంత్రి స్థానంలో ఉండి, రంజిత్ రెడ్డిని ప్రోత్సహించటం ఆయనకు కలిసొచ్చే అంశం.రేవంత్ వ్యూహ చతురత,నాయకత్వ పటిమతో ఇప్పటికే అనేక లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గాలి వీస్తున్న వేళ.. రంజిత్ రెడ్డి గెలుపు కూడా దాదాపు ఖాయమైనట్లు విశ్లేషకులు చెబుతున్నారు.ఈ క్రమంలో నామినేషన్ల గడువు ముగింపు రోజైన గురువారం రంజిత్ అట్టహాసంగా నామినేషన్ వేయనున్నారు.ఈ సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు పివి నర్సింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే (పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే), పిల్లర్ నెంబర్ 154 నుంచి భారీ ర్యాలీ చేపట్టనున్నారు. ర్యాలీలో సిఎం రేవంత్‌తోపాటు పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతోపాటు పార్టీలకతీతంగా నిండు మనసుతో ఆశీర్వదించే పెద్దలు, ప్రజలు, హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై తనను ఆశీర్వదించాలనీ, తద్వారా చేవెళ్ల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని ప్రజా ప్రతినిధులు,పార్టీ, యువజన,విద్యార్థి, మహిళ, కార్మిక,కర్షక విభాగాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీర్వదించవలసిందిగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# చేవెళ్ళలో 20 నామినేషన్లు దాఖలు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంక

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గ స్థానానికి బుధవారం 20 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి కె.శశాంక తెలిపారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం సంబంధించి ఇప్పటికే నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థి జి.మల్లేష్ గౌడ్ 2వ,3వ సెట్ల నామినేషన్ సమర్పించారు.సోషల్ జస్టిస్ పార్టీ అభ్యర్థి ఫణి ప్రసాద్ కటకం 2వ సెట్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తరపున ప్రతిపాదికుడు తోక అంజన్‌కుమార్ రెండవ సెట్, స్వతంత్ర అభ్యర్థిగా మర్క సతీష్ సాగర్ 2వ సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారని తెలిపారు. వీరితో పాటు బహుజన్ ముక్తీ పార్టీ అభ్యర్థిగా పి.గోవింద్ 2సెట్ల నామినేషన్ సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్అలీ, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా తాహేర్ కమల్ ఖుందుమెరి,స్వతంత్ర అభ్యర్థిగా దాసరి సాహితీ,పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా చెంచు రెడ్డి పద్మావతి, స్వతంత్ర అభ్యర్థిగా ఏ.ప్రవీణ్ కుమార్, యాంటీ కరప్షన్ డైనమిక్ పార్టీ అభ్యర్థి సుంకె సంపత్, స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ ఇక్బాల్, జై స్వరాజ్ పార్టీ అభ్యర్థిగా సుగురు శ్రీనివాస్,స్వతంత్ర అభ్యర్థిగా కత్తుల యాదయ్య,స్థానానికి దేశ్ జనహిత్‌పార్టీ అభ్యర్థిగా మహ్మద్ షకీల్, స్వతంత్ర అభ్యర్థిగా టి.దుర్గప్రసాద్, స్వతంత్ర అభ్యర్థిగా యస్.గోపాల్, స్వతంత్ర అభ్యర్థిగా యస్.శ్రీనివాస్ ఒక్కొ సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటి వరకు మొత్తం 57నామినేషన్లు దాఖలు అయ్యాయని శశాంక పేర్కొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించాలి

షాద్‌నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అంధించేందుకు వైద్యులు కృషి చేయాలని షాద్‌నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ సూచించారు. బుధవారం పట్టణంలోని ఎల్ఎన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కవిత ఆసుపత్రిని ఎంఎల్ఎ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. షాద్‌నగర్ చుట్టు పక్కల ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, నిరుపేద ప్రజలు మాత్రమే వచ్చే అవకాశం ఉందని, ఈ విషయాన్ని దృష్టిలో



పెట్టుకొని వైద్యసేవలు అందించాలని యాజమాన్యానికి సూచించారు. ఫీజు విషయంలో ఆసుపత్రి సిబ్బంది చూసి వ్యవహరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె.దిలీప్‌చంద్రతో పాటు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## ఘనంగా బొగ్గుల గట్టు జాతర రథోత్సవం

ప్రజాపక్షం/యాచారం : మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామ సమీపంలో ఉన్న బొగ్గుల గట్టు సీతారాముల గుడి వద్ద బుధవారం రథోత్సవం వైభవంగా జరిగింది. అలయ కమిటి చైర్మేన్ గండికోట యాదయ్య అధ్వర్యంలో రథోత్సవం, జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రథోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్యఅతిదిగా హాజరై రథోత్సవంలో పాల్గొన్నారు. అయనను ఆలయ కమిటి సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, యాదయ్య గౌడ్, జిల్లా రాములు, ఎంపిటిసి లక్ష్మి పతిగౌడ్, మాజీ సర్పంచ్ రాజు, శివ, మాజి వైస్ ఎంపిపి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మా, వరికుప్పల సుధాకర్, పడకంటి శేఖర్, తిరమలేష్, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సెంటిమెంట్‌తో ఓటు వేస్తే సమస్యలు వెంటాడుతాయి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** సెంటిమెంట్‌తో ఓటు వేస్తే మనకు సమస్యలు వెంటాడుతాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పచ్చి అబద్దాలను కూడా నిజాలని చెప్పుతూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అని ఆయన మండిపడ్డారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కానీ, కెసిఆర్ ప్రభుత్వం కానీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు అవుతాయని, ఇప్పటికే కొన్ని హామీలు అమలు అవుతున్నాయని కోడ్ వల్లనే కొన్ని అమలు చేయడం ఆగిందని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ బిజెపి నాయకులకు తెలియాల్సిఉంది. ఏమిటంటే శంకుస్థాపన చేసిన రోజే భవనం పూర్తి ఎలా పూర్తి అవుతుందని ఆయన ప్రశ్నించారు. 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, వారిచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు బండకేసి కొట్టిన విషయాన్ని ఆయన రాకుండా మొఖం చాటేసిన బిఆర్ఎస్ నాయకుడు బస్ యాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ మీద అక్కసుతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క సంవత్సరం వర్షాలు రాకపోతేనే కరువు ఎందుకు తాండవం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. కట్టిన ప్రాజెక్టులు ఎక్కడికిపోయినాయని, భూగర్భజలాలు పెరిగాయని గొప్పలు చెప్పి ప్రజలను మోసం చేసింది. మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు. పనిమంతుడు పంది వేస్తే కుక్కతో కూలిపోయింది అన్నట్లు బిఆర్ఎస్ కట్టిన ప్రాజెక్టులు ఎందుకు బీటలు పారినాయని ఆయన అడిగారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన నిలువునా మోసం చేశారని, ఇస్తున్న ఉద్యోగాలు నల్లధనం డబ్బు వెనక్కి తెప్పించి, పేదల బ్యాంకు ఖాతాలో వేస్తా అన్న 15లక్షల రూపాయలు ఎక్కడ పోయిందని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయిలో ఎవరు నాయకులు, కార్యకర్తలు లేరని, ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 5 నెలలు పూర్తి కాకుండానే మంజూరు చేసిన నిధులు, శంకుస్థాపనలు 10వేల కోట్ల పైమాటే అని, 75 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి కేవలం 5 నెలలకే పురుడు పోసుకుంది అంటే రేవంత్‌రెడ్డి కి మన మహబూబ్‌నగర్ జిల్లా పైన ప్రత్యేక అభిమానం అని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న డీకే అరుణ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందుకు జాతీయ హోదా ఇప్పించలేకపోయారని, ఒకవేళ డీకే అరుణ ప్రయత్నం చేసి ఉంటే 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గొప్ప అవకాశం ఉండేదని, రైతులు మొఖంలో ఆనందం వెల్లివిరిసేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కూడా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సరియైన నిధులు కేటాయించకుండా లక్ష కోట్ల రూపాయల కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ప్రజాధనాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేసిందని ఎద్దేవా చేశారు. బిజెపి పార్టీకి రాముడి గుడి కోసం 1991 నుండి 2019 వరకు పలు మార్లు ఓటు వేశారని, కాని మన మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం ఈసారి కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, బిసి కార్పోరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, ఎపి మిథున్‌రెడ్డి , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి , జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఫయాజ్, బురుజు సుధాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం బిజెపిని ఓడిద్దాం... దేశాన్ని రక్షించుకుందాం

## ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోమన్







**ప్రజాపక్షం /మహబూబ్‌నగర్ ప్రతినిధి:** పనిచేస్తున్నటువంటి కార్మికులను కర్షకులను ప్రజలను కదిలించి , బిజెపి విముక్త దేశంగా మార్చేందుకు మనమంతా ఏకతాటి పైకి రావాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం రాంమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం భూత్పూర్ లోని ఏఐటియుసి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు . ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సంబరాలు ఘనంగా జరపాలన్నారు. 1949 లో మెటల్ వర్కర్స్ అంతర్జాతీయ కార్మిక సంఘం ఏర్పాడిందని 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య సోషలిస్టు, కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్ లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. 8 గంటల పని దినం కోసం కదం తొక్కిన కార్మికులు, పెట్టుబడిదారులు గుండాలు, పోలీసులు జరిపిన తుపాకీ కాల్పులలో చనిపోయిన మహిళా నాయకురాలు తన కొంగు చీరను రక్తంలో తడిపి ఎర్రని జెండాగా ఎగరవేశారని ఆయన అన్నారు. అనేక మంది కార్మికులు మరణించారని, అమెరికా ప్రభుత్వం దిగివచ్చి ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను విద్యుత్ బిల్లులను బలవంతంగా రైతుల పై ప్రజల పై రుద్దే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు. రైతులు నల్ల చట్టాల రద్దు చేయాలని వాసను లెక్క చేయకుండగా రైతులు కొనసాగించిన పోరాటానికి మోడీ మోకాళ్ల పై కూర్చొని క్షమాపణ కోరుతూ రైతు వ్యతిరేక చట్టాలను వద్దు చేయాల్సి వచ్చిందని ఆయన అన్నారు. ఇలాంటి ప్రభుత్వాలను గద్దిర్జించాల్సిన అవసరం కార్మిక వర్గం పై ఉన్నదని ఆయన అన్నారు. అందుకు కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని 29 కార్మిక చట్టాలు పునరుద్ధరణ కై బిజెపి ని ఓడిద్దాం దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటియుసి అనుబంధ సంఘాలు మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని భూత్పూర్ మండల కేంద్రంలో గ్రామ గ్రామాన మేడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర నర్సింలు జిల్లా కోశాధికారి ఆంజనేయులు భూత్పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు వై శ్రీనివాసులు వై తిరుపతయ్య ఉపాధ్యక్షులు సోమ్లా నాయక్ ఏఐటియుసి నాయకులు రంగన్న బచ్చన్న దివాకర్ బద్రి బంగి నరసింహా అశోకు ఆ రవి నల్లకుంట రవి అమిస్తాపూర్ రవికుమార్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరము 138వ మేడే వాల్ పోస్టర్లను విడుదల చేశారు.



## వీపనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 61.62 శాతం మొదటి సంవత్సరంలో 44.28 శాతం

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 61.62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 86 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జానకీ రాముడు అనే విద్యార్థి 1000 మార్కులకు 886 మార్కులు సాధించగా, జ్ఞానేశ్వరి అనే విద్యార్థిని 846 మార్కులు సాధించడం జరిగిందని, బైపీసీలో అమృత అనే విద్యార్థిని 849 మార్కులు, నేహ అనే విద్యార్థిని 848, సిఈసీలో పూజిత 858 , రజిత 735 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం పరీక్షలకు 70 మంది విద్యార్థులు హాజరు కాగా , 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ రామిరెడ్డి వివరించారు. 24న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, సప్లమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఫీజ్ చెల్లించే అవకాశం ఉందని ప్రిన్సిపల్ తెలిపారు.

## పెబ్బేరు మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం / పెబ్బేరు :** బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలులో పెబ్బేరు ఆదర్శ పాఠశాల , కళాశాల విద్యార్థిని విద్యార్థులు విజయ దుందుబి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హిమజ 980 మార్కులు, బైపీసీలో రేణుక 981 మార్కులు , ఎంఈసిలో విజయ లక్ష్మి 895, సిఈసీలో నాగజ్యోతి 913లతో , మొదటి సంవత్సరం ఎంపీసీలో శ్రీజ 462, బైపీసీలో కళ్యాణి 430 , ఎంఈసిలో కవిత 478, సీఈసిలో హేమలత 391 మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రాయిస్ ఫాతిమా , అధ్యాపక బృందం అభినందించారు.

## గొర్రెపొట్టేల దొంగలు అరెస్టు



**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ఆరు గొర్రెపొట్టేళ్లను దొంగిలించిన వ్యక్తులను గుర్తించి కేసు నమోదుచేసి రిమాండుకు పంపామని ఎస్ఐ సతీష్ తెలిపారు.ఈనెల 19నరాత్రి సమయంలో మండలంలోని సాతాపూర్ గ్రామానికిచెందిన సంగనమోని సలేశ్వరం ఆరుగొర్రెపొట్టేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించగా సలేశ్వరం ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తుచేయగా పెద్దగళ్ల సాయికుమార్, గాలిగళ్ల బాలకృష్ణ, వెన్నచర్లగ్రామానికిచెందిన కావలిమహేష్ అనే ముగ్గురిని బుధవారం గుర్తించి ఆరుగొర్రెపొట్టేళ్లను, ఒక టవేరాబండిని సీజ్‌చేసి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదుచేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు.



## పెండ్లి వేడుకలలో పాల్గొన్న మంత్రి జూపల్లి

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** మండలకేంద్రంతోపాటు మండలపరిధిలోని జొన్నలబొగుడ, దేవుల్‌తిర్మలాపూర్, వెన్నచర్ల, ముష్టిపల్లి, మరికల్ గ్రామాలలోని పలు పెళ్లివేడుకలలో టూరిజం ఎక్సైజ్‌శాఖమంత్రి జూపల్లికృష్ణారావు, ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్‌పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈవివాహ వేడుకలలో పెద్దకొత్తపల్లి మండలం జడ్పిటిసి మేకలగౌరమ్మ చంద్రయ్య, పెద్దకొత్తపల్లి మాజీసింగిల్‌విండోచైర్మన్ బాలస్వామి, వెన్నచర్ల గ్రామ ఎంపిటిసి రవికుమార్, పెద్దకొత్తపల్లిమాజీ ఎంపిపి వరదరాజుల వెంకటేశ్వరరావు, గోపాల్‌రావు, రమేష్‌రావు, డాక్టర్ కురుమూర్తి, ఓయూ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, కవిగాయకుడు గాదారి చంద్రశేఖర్, బాలింగచారి, రాముడు, పెద్దనాగరాజు, ముచ్చిపోతుశంకర్ పాల్గొన్నారు.




## ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ పట్టణంలో బుధవారం నాడు మున్సిపల్, మెప్మా సిబ్బంది చే ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆదేశాల ననుసరించి మెప్మా మహిళలు బస్టాండు చౌరస్తా నుండి ర్యాలీలో పాల్గొని ఎన్నికల్లో అందరూ తప్పనిసరిగా ఓటేయాల్సిందిగా పలువురు నినాదాలిచ్చారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని వయోధికులు పోలింగ్ విధానాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. 85 సం.దాటిన వయోధికులకు వారి ఇంటివద్దే ఓటు వేసుకునేలా హోంఓటింగు సౌకర్యం కలదని అన్నారు. ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరో ఓటింగులో పాల్గొనాలని అన్నారు. 18 సం.దాటిన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్ల కొరకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పలు నినాదాలిచ్చారు. 1.ఎన్నికల పర్వం దేశానికి గర్వం 2.ఓటు హక్కు ప్రజల హక్కు 3. నిర్భయంగా ఓటేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం, 4.ఓటేసే బాధ్యత... మనందరి బాధ్యత 5.ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కళాజాత బృంద వారు పలు ఆకర్షణీయమైన పాటలతో ఆకట్టుకున్నారు. ఎన్నికల పర్వం, దేశానికి గర్వం అనే నినాదంతో ఓటర్లందరూ ఓటింగులో పాల్గొనేలా తమ బంధువులు, సమీప ఓటర్లను చైతన్యం చేయాలని పాటలతో, గీతాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సునీల్, మెప్మా ఇంచార్జి శివ, మాసూం బాబా, సాధిక్, 40 మందికి పైగా సీనియర్ సిటిజన్ ఓటర్లు పాల్గొన్నారు.



## కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన వంశీ

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో బుధవారం పట్టణ కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , బిసి కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తో కలిసి ఎంపీ అభ్యర్థి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు సంజీవ్ కుమార్ ముదిరాజ్, వినోద్‌కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నర్సింహ్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ ఉద్యమనేత మున్నూరు రవి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులను ఆయన చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కపి ఆహ్వానించారు.



## రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**ప్రజాపక్షం/జడ్చర్ల:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలని పోస్ట్ కార్డ్ ఉత్తరాలు వ్రాసిన పెద్దఅదిరాల రైతులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన వాగ్దానాలు, ప్రతి రైతుకు రెండు లక్షల ఋణమాఫి,క్వింటాలుకు ఐదు వందల బోనస్, ఎకరాకు 15000, రైతు భరోసా, కౌలు రైతులకు ఇస్తానన్నా రైతు భరోసా, 200 ఉచిత కరెంట్, అమలు చేయనందున, ఇచ్చిన మాట నిలుపుకోలేదని పెద్ద అదిరాల గ్రామ రైతులు, కుర్వ బీరయ్య, మాల నర్సింహ, పర్శనాయక్, దానం చెన్నయ్య, బాలయ్య, కుర్వ రామచంద్రయ్య, మల్లయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తరాలు వ్రాశారు.



## అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన, బోనాలు

**ప్రజాపక్షం/ మహ్మదాబాద్:** మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి జాతర ఉత్సవంలో భాగంగా బుధవారం రోజు ఉదయం 7:30 నుండి 11: 30 వరకు బోడ్రాయి లా ప్రతిష్టాపన జరిగింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత వీరాంజనేయ స్వామి గుడి ముందల ధ్వజస్తంభన ప్రతిష్టాపన జరిగింది . తదనంతరం మధ్యాహ్నం భోజనాలు నిర్వహించారు. ఈ యొక్క బోడ్రాయి పండుగ నంచర్ల గ్రామంలోని మూడు రోజుల్లోని పురస్కరించుకొని బుధవారం రోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి పోచమ్మ తల్లిబోనాల జాతర ఊరంతా రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంచర్ల గ్రామానికి చెందిన అన్ని వర్గాల వారు కలిసిమెలిసి ఈ యొక్క బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన నాయకులు గ్రామానికి చెందిన ఆడపడుచులు అక్కలు, చెలెళ్లు అందరూ కలిసి ఎంతో సంతోషంగా ఈ మూడు రోజులు బోడ్రాయి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## రాష్ట్రస్థాయిలో 6వర్యాంకు



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థిని పేదింటిరైతుబిడ్డ కొండగొర్ల ప్రవళిక హెచ్ఇసి సెకండియర్ విభాగంలో 927మార్కులతో స్టేట్ 6వర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంకితభావంతో గురువులుచెప్పిన ప్రకారం చదివి స్టేట్‌ర్యాంకు సాధించిన ప్రవళిక కళాశాలకు, తల్లిదండ్రులకు ,గురువులకు మంచిపేరుతెచ్చిందని ఆనందం వ్యక్తంచేశారు.



## నాలుగు నామినేషన్లు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గస్థానానికి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి జిల్లాకలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. 01) విద్యార్థుల రాజకీయపార్టీ అభ్యర్థిగా ఒగ్గు వినయ్ ఒకసెట్ నామినేషన్‌పత్రాలు, 02)ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థిగా విసనకర్ర అమర్‌నాథ్ ఒకసెట్ నామినేషన్‌పత్రాలు, 03)ఇండిపెండెంట్ అభ్యర్థిగీత తన రెండోసెట్ నామినేషన్ 04)ఇండిపెండెంట్ అభ్యర్థి లందబిక్షపతి తన రెండెసెట్ నామినేషన్‌పత్రాలు దాఖలుచేశారని తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గస్థానానికి ఇప్పటివరకు 15మంది అభ్యర్థులు మొత్తం 23 నామినేషన్లు దాఖలుచేశారని తెలిపారు. గురువారం 3గంటలవరకు మాత్రమే నామినేషన్లు దాఖలుచేసేందుకు తుదిగడువు ఉంటుందని తెలిపారు. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/కల్వకుర్తి : పట్టణంలోని కల్యాణ్‌నగర్‌కాలనికి చెందిన కృష్ణయ్యగౌడ్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. కృష్ణయ్యగౌడ్ పట్టణంలో కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. అద్దెభవనంలో నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న తాలుకాగౌడ యువజన సంఘం అధ్యక్షులు రుక్కుల్‌గౌడ్, తాలుకాగౌడ యువజనవర్కింగ్‌ప్రెసిడెంట్ ఆనంద్‌గౌడ్‌వారి కుటుంబసభ్యులను ఓదార్చి రూ.5వేల ఆర్థికసహాయం అందజేశారు.వారితోపాటు గౌడయువజన తాలుకా ఉపాధ్యక్షులు నరేష్‌గౌడ్, పట్టణకార్యదర్శి నాగరాజుగౌడ్ ఉన్నారు.



## ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** మండలంలోని కల్వకోల్ గ్రామంలో శ్రీసత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ఇంగ్లీష్, కంప్యూటర్‌శిక్షణ ఇస్తున్నట్లు సేవాసమితి కన్వీనర్‌పుల్లయ్యశెట్టి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. 8వతరగతి చదివిన విద్యార్థులనుంచి పిజీవరకు చదివిన విద్యార్థులు అర్హులని ఈనెల 25నుంచి ప్రారంభమవుతాయన్నారు. శిక్షణ తరగతులు 30రోజులు ఉంటాయని ఆప్లికేషన్లు ప్రారంభమయ్యాయని , మరింత సమాచారంకోసం సెల్‌నెం.9959912696కు సంప్రదించాలన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పగిడాల

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** వివాహవేడుకలల్లో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని పలువురి వివాహ వేడుకలలో గురువారం డాక్టర్ పగిడాలశ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలువేసి ఆశీర్వదించారు. ఆయనవెంట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.



## ఐస్‌క్రీమ్ తయారీ యూనిట్లపై దాడులు

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలో పలు ఐస్‌క్రీమ్‌తయారీ యూనిట్లపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐస్‌క్రీమ్‌తయారిచేసే విధానంలో కృత్రిమ కలర్స్ డిస్ప్లాయ్‌చేసి విక్రయిస్తున్నారు. వేసవికాలంలో చిన్నపిల్లల నుండి పెద్దవారివరకు అందరూ ఇష్టపడే ఒక చల్లటిపదార్థం ఐస్‌క్రీమ్ పదార్థాలను కల్తీచేసి అమ్ముతున్న కల్తీ వ్యాపారులపై ఐస్‌క్రీమ్‌యూనిట్లపై కేసు నమోదుచేసి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. రాజాఐస్‌క్రీమ్, వాణి ఐస్‌క్రీమ్ రమేష్, అనూజ్‌వారిపై కేసునమోదుచేసి సీజ్ చేశామన్నారు. వేసవికాలంలో ప్రజల ప్రాణాలకు ఆటంకం కలిగించే పదార్థాలను అమ్మిన కల్తీచేసిన అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్కడ ఎలాంటి కల్తీ జరిగిన అపరిశుభ్రంగా విక్రయించిన మాదృష్టికి తీసుకురావాలని వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎన్నికలకు జిల్లా వ్యయ పరిశీలక అధికారుల నియామకం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలకు వ్యయ పరిశీలకులుగా వ్యయ సాధారణ, పోలీస్ పరిశీలకులుగా అధికారులను ఎన్నికల సంఘం నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతం తెలిపారు. వ్యయ పరిశీలక అధికారులుగా ఐఆర్ఎస్, ధృవ్ భోళా ఐఏ అండ్ ఏఎస్, సాధారణ అబ్జర్వర్‌గా డాక్టర్ ఎంఎస్ ప్రియాంక శుక్లా ఐఏఎస్,పోలీస్ అబ్జర్వర్‌గా రామేశ్వర్‌సింగ్ ఐపిఎస్‌లు నియమితులయ్యారన్నారు. సంబంధించి జిల్లా ప్రాంత అంశాలపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోటీ అభ్యర్థులు సలహాలు, సూచనలు, ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అదే విధంగా ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉంటే వ్యయ పరిశీలకులను ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు సంప్రదించవచ్చన్నారు.

## అభివృద్ధి కొనసాగింపునకు అవకాశం ఇవ్వండి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** బిజెపి పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్‌లో పర్యటించారు. బుధవారం ఉదయం పట్టణంలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల మైదనంలో వాకర్స్‌తో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. మోదీ సారథ్యంలోజరుగుతున్న అభివృద్ధి కొనసాగింపునకు అవకాశం ఇవ్వాలన్నారు. అనంతరం గెరిగెట్ పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13న బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మధవరెడ్డి ,వడ్ల నందు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పైసా ఇవ్వని బిజెపికి ఓటెందుకు వేయాలి..

### బిఆర్ఎస్‌కు 12 ఎంపి స్థానాలు గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాల్లో కెసిఆర్ చక్రం తిప్పుతాడు

### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా ఇవ్వని నరేంద్రమోదీకి ఎందుకు ఓటు వేయాలని, రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపిని తొక్కుదాం బిఆర్ఎస్‌ని గెలిపిద్దామని తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా తూంకుంట మున్సిపాలిటి దొంగల మైసమ్మ చౌరస్తాలోని ఓ వెంచర్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్నర్ సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు. గత పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని పెట్రోల్. డిజిల్, నిత్యవసర వస్తువుల ధరలు అమాంతం పెంచి మధ్య తరగతి ప్రజలను నిలువెల్లా మోసం చేశాడని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హైద్రాబాద్‌లో 36 ఫ్లైఓవర్‌లు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం రెండు ఫ్లైవర్‌లు కూడ కట్టలేదని చేతగాని మోదీకి ఓట్లు అడగడానికి సిగ్గుండాలని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో ఎదైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నిస్తే జైశ్రీరామ్ అంటున్నారని రాముడితో మాకు ఏలాంటి పంచాయతి లేదని దేవుడి పేరుతో బిజెపి రాజకీయం చేస్తుందని విమర్శించారు. మేము కట్టలేదా ఆలయాలు, పూజలు చేయడం లేదా.. ప్రధాని మోదీ ఇంటింటికి అక్షింతలు పంపిస్తే కేసిఆర్ దేశానికి 3.5 కోట్ల బియ్యాన్ని పంపిణి చేశారని గుర్తు చేశారు. నల్లధనం వెలికి తీస్తానని ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ. 15 లక్షలు, సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు, ఇళ్లు లేనివారికి ఇళ్లు, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని మాట ఇచ్చి మోసం చేసి గద్దెనెక్కింది మోదీ కాదా అని ప్రశ్నించారు. మోదీ వచ్చిననాడు సిలిండర్ దర రూ.400 ఉంటే ప్రస్తుతం 1100 ఉందని, ఉప్పు, పప్పు, చింతపండు బస్సు, రైలు ప్రతి దానికి రేటు పెంచిన మోదీ ప్రియమైన మోదీ కాదని పిరమైన ప్రధాని అన్ని వ్యాఖ్యానించారు. మల్కాజ్‌గిరి ప్రజలు ఆశీర్వదించి రేవంత్‌రెడ్డిని ఎంపిగా గెలిపిస్తే మల్కాజ్‌గిరి ప్రజలకు ఏమి చేసిందేమి లేదని అన్నారు. ఇక్కడి ప్రజల ఓట్లతో గెలిచి మొదటిసారి మోసం చేశాడని, మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిచి మరోసారి ప్రజలను మోసం చేసిండని మోసం చేయడం ఆయన నైజమైతే మోసపోవడం మనవంతా అని ప్రశ్నించారు. కేంద్రంలో బడేబాయ్, రాష్ట్రంలో చోటేబాయ్‌లు పార్టీల వారిగా ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని 12 ఎంపి స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే రాష్ట్ర రాజకీయాలను కేసిఆర్ శాసిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డిఎ కూటమికి 200 సీట్లు దాటవని, ఇండియా కూటమికి 150 సీట్లు రావని జోస్యం చెప్పారు. అందుకే బిఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు ఇస్తే మనల్ని వారే బతిమాలుకుంటు వస్తారని చెప్పారు. రాష్ట్రంలో చాల చోట్ల మోదీకి మేలు చేయడానికి కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను పెట్టిందన్నారు. బిజెపిని అడ్డుకునే దమ్ము ధైర్యం ఒక్క కేసిఆర్‌కే ఉందని అన్నారు. 2014, 2019లో బిజెపిని అడ్డుకుంది ఒక్క బిఆర్ఎస్ అని గుర్తు చేశారు. కొందరు బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తున్నారని అలా ఒక్కటైతే కేసిఆర్ కూతురు జైల్లో ఉండేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పిన పథకాలు అమలు కావాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంఎల్ఏలు చామకూర మల్లారెడ్డి, వివేకనందా, కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, ఎంఎల్‌సిలు శంబీపూర్ రాజు, వాణిదేవి, నందికంటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించండి



**ప్రజాపక్షం / కొడంగల్ :** కొడంగల్ ఆర్‌టీసీ బస్టాండ్‌ను బుధవారం హైద్రాబాద్ జోన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఈడి) పురుషోత్తమ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాండూర్ డిపో మెనెజర్ సమత, అసిస్టెంట్ మెనెజర్ నిర్మలతో కలిసి పర్యవేక్షించారు. ఉచిత ఆర్‌టీసీ బస్సు ప్రయాణం కారణంగా విపరీతమైన రద్దీ పెరగడం బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకార్యాలు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రయాణికులకు కూలర్‌ల ద్వారా చల్లనీ నీళ్లు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఉచిత మరుగుదోడ్లు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఆహ్లాదాకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు గాను ఖాళీ స్థలాలలో గ్రీన్ పార్కులను ఏర్పాటు చేస్తామని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. కొడంగల్ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు కార్గో కొరియర్ సేవలను కూడా సద్వినియగం చేసుకోవాలని సూచించారు. వీరితో పాటు ఆర్‌టీసీ కంట్రోలర్ చారి, సిబ్బంది తదితరులున్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా




**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాని ఇంటర్మీడియట్ ఫలితల్లో గురుకుళ కళశాల లోని సంఘం లక్మీబాయి, విద్యార్థులు ఫస్టియర్‌లో 96.4శాతం ఉత్తీర్ణత సాంధించారు. సెకండ్ ఇయర్‌లో 98.79 శాతం ఉత్తీర్ణత సాధించారిన కళాశాల ప్రిన్సిపల్ రమణమ్మ తెలిపారు. మొదటి సంవత్సరంలో 85మంది విద్యార్థులకు గాను 82మంది విద్యార్థులు పాసైనారు. ద్వితియ సంవత్సరంలోని విద్యార్థులు 79 మంది విద్యార్థులకు గాను78మంది పాసైనాట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎంపిసి హేమవతి 470కి 466 ,భార్గవి465,మయూరి465,స్వర్ణ 464 మార్కులు సాధించారు. బైపిసిలో 440కి సంధ్యారాణి 436 , కావేరి 435, స్పందన 434 , కృష్ణ వేణి 434 మార్కులు సాదించారు. మొత్తం 96.4శాతం ఉత్తీర్ణిత సాదించారు. సెకండ్‌ఇయర్‌లో బైపిసిలో 1000గాను జాహ్నవి 982 , అశ్విని 982 , రాధ 980, భార్గవి 979, ఎంపీసీలో 1000గాను అక్షయ 988 , దీక్షత 982 యస్వీత981 ,మొత్తం ఇందులో 98.7శాతం ఉత్తీర్ణత సాదించారు. మంచి బోధన అందించిన అధ్యాభకులకు సహకరించిన తల్లి దండ్రులకు కృజ్ఞతలు తెలిపారు. ఇంటర్మీయట్ విద్యా విద్యార్థి బంగారు భావిష్యత్తుకు మైలురాయి. వంటిదని అన్నారు.

## 'అభాగ్యులకు అండగా ఉంటాం'



**ప్రజాపక్షం/దుండిగల్ :** ఆసరా లేని అభాగ్యులకు కొండంత అండగా నిలిచి వారికి సహాయ సహకారాలలో ముందుంటామని యువ నాయకులు వై.ఉమామహేశ్వర్ అన్నారు. దుండిగల్ మున్సిపల్ పరిధి గండి మైసమ్మ లోగాలా పల్లవి అనాధ ఆశ్రమంలో బట్టలు దుప్పట్లు పండ్లు అనాధలకు పంపిణీ చేశారు. తమ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమంలో ముందు ఉంటామని వృద్ధులకు అనాధలకు సేవా కార్యక్రమాలు చేస్తూ వారిని ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్నీ, సత్య సాయి నారాయణ, శివ, బాలాజీ, భవాని ప్రసాద్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు సర్వం సిద్ధం



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** నేడు ఎక్ మామిడిలో హజరత్ సయ్యద్ సాహెబ్ హుస్సేన్ షాహి ఖాదిరి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని దర్గా నిర్వాహకులు ఎండి వహీద్ తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం ఎక్ మామిడి గ్రామంలో హజరత్ సయ్యద్ సాహెబ్ హుస్సేన్ షాహి ఖాదిరి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా నిర్వాహకులు ఎండి వహీద్ తెలిపారు. సాయంత్రం సంధల్ కార్యక్రమం ఉంటుందని, గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సాహెబ్ హుసేని దర్శించుకోవడానికి హైదరాబాద్ నుంచే కాకా దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని అన్నారు. అన్నదాన కార్యక్రమం పాటుగా అని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఈటల సమక్షంలో చేరికలు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:**మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూలపల్లి జగదీష్ యాదవ్, ఒగ్గు మురళీకృష్ణ, గిరితో పాటు మరో 60 మంది అనుచరులతో కల్సి బుధవారం బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్‌ల సమక్షంలో బిజెపిలో చేరారు. ఈటెల వారికి పార్టీ కండువాలకు కప్పి మల్కాజిగిరి ప్రాంత పురోగతి కోసం పార్టీ విజయానికి కృషి చేస్తూ ఈ స్థానంలో విజయ ఢంకా మోగించాలని కోరారు. పార్టీ రాష్ట్ర యువజన మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్, చంద్రశేఖర్ యాదవ్, మల్కాజిగిరి కన్వీనర్ డిఎస్ వెంకటేష్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు సాయిబాబు, మేకల మోహన్ యాదవ్, శివగౌడ్, భరత్ భూషణ్ యాదవ్, రమణ జాంగీర్ , సత్యనారాయణ, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'సమస్యలు పరిష్కరించండి'



**ప్రజాపక్షం/దుండిగల్ :** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను సిహెచ్.విక్రమ్ చౌదరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

## గౌతంనగర్‌లో కరపత్రాల పంపిణీ

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అనేక ప్రజా సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకుడు వి.రాంబాబు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌతం నగర్‌లో స్థానిక నాయకులు దేవదాస్, మహేష్, లక్ష్మణ్, ధనరాజ్, వికాస్, మంజుల తదితరులతో ఇంటింటికి తిరుగుగూ కరపత్రాలను పంపిణీ చేయటం ద్వారా బుధవారం ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంటు ప్రాంత అభివృద్ధి విషయంలో అనేక ఏళ్లుగా గత ప్రజా ప్రతినిధుల వల్ల నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న ఈటెల రాజేందర్‌ను గెలిపించాలని ఆయన కోరారు.



# పట్టపగలే జోరుగా అక్రమ ఇసుక రవాణా

### అధికారుల అండదండలతో జోర్దార్



**ప్రజాపక్షం/ కొడంగల్:** పట్టపగలే ఎలాంటి అనుమతులు లేకుండా జోరుగా జోర్ధార్‌గా ఇసుకను రవాణా చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తాండూర్ కాగ్నా వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలో కొడంగల్ పట్టణానికి అక్రమ రవాణా చేస్తున్నారు కొందరు అక్రమార్కులు. పట్టణానికి చెందిన కొంత మందిని మచ్చిక చేసుకుని ఆర్డర్‌లు ఇస్తే వారికి కమీషన్ బేసిక్‌గా ఏర్పాటు చేసుకుని రాత్రి అనక పగలు అనక నిత్యం పదుల సంఖ్యలో ఎలాంటి అనుమతులు లేకుండా తోడిన కాడికి కాగ్నా నదిలో ఇసుకను తోడి అందిన కాడికి దోచుకుంటున్నట్లు పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. తాండూర్ నుంచి కొడంగల్‌కు రావాలంటే తాండూర్, యాలాల్, ఇటు కొడంగల్‌కు సంబందించిన సంబందిత శాఖ అధికారులను, పోలీసులను తమవైపు తిప్పుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపారాలను సాగిస్తున్నారంటు ఆరోపిస్తున్నారు. గత మూడు రోజులుగా విచ్చల విడిగా వ్యాపారం సాగుతున్న దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చిన ఎవ్వరు పట్టించుకున్న దాఖాలాలు లేవని వాపోతున్నారు. అక్రమ వ్యాపారులు కూడా బహర్గటంగా మాముళ్లు ఇస్తున్నామని పోలీసులు కూడా ఎవ్వరు ఏమి చేయలేరని బెదిరింపులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా స్థాయి అధికారులు, పోలీసులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# వివాదాస్పద స్థలంపై అక్రమ నిర్మాణం

### కాంగ్రెస్ కార్పొరేటర్ అండదండలతో యథేచ్ఛగా కట్టడం..

### పట్టించుకోని అధికారులు

### మున్సిపల్ కమిషనర్‌కు పలువురు ఫిర్యాదు



**ప్రజాపక్షం/బోడుప్పల్:** వివాదంలో ఉన్న స్థలంలో 8వ డివిజన్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్ అండదండలతో యధేచ్ఛగా రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం చేసి ఓ న్యాయవాది కార్యాలయం తెరవడం.. గతంలో మున్సిపల్ అధికారులు కూల్చిన స్థలంలో తెల్లారేసరికి షెట్టర్లు వెలవడంతో కాలనీవాసులంతా అవాక్కయ్యారు. దీనిపై బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌కు ఫెడరేషన్ అధ్యక్షుడు చెంచల నర్సింగరావు ఆధ్వర్యంలో అనుమతి లేని నిర్మాణాన్ని కూల్చి వేయాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ రాజశేఖర్ కాలనీ ప్రధాన రహదారిలో 206 సర్వే నెంబర్‌లోని ప్లాట్ వివాదంలో ఉంది. దీనిపై ఇరువర్గాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గతంలో ఉప్పల్ బిఆర్ఎస్‌కు చెందిన నేర్ధం భాస్కర్ గౌడ్ వివాదంలో ఉన్న స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తే మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. కొన్ని నెలల అనంతరం ప్రధాన రహదారిపై భూగర్భ డ్రైయినేజీ వేస్తుండగా అదును చూసి కాంగ్రెస్ కార్పొరేటర్ అండదండలతో రాత్రికి రాత్రే నిర్మాణం చేశాడని ఆరోపించారు. అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాన్ని కూల్చివేసి నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

### ఆ స్థలం మాదే : బొమ్మక్ సాయి కిరణ్

206 సర్వే నెంబర్లోని రాజశేఖర్ కాలనీ ప్రధాన రహదారిలో ఉన్న ప్లాట్ యజమాని మేమేనని, గతంలోనే దీనిపై న్యాయస్థానానికి వెళ్లామని తెలిపారు. కోర్టులో వివాదం నడుస్తోందని అన్నారు. అక్రమంగా రాత్రికి రాత్రి దౌర్జన్యంగా నిర్మాణం చేయడమేటన్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే కూల్చి వేశారని అన్నారు. మరలా రాత్రికి రాత్రే నిర్మాణం చేశారు. దీని వెనుక కాంగ్రెస్ కార్పొరేటర్ అండదండలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూల్చి వేయాలని డిమాండ్ చేశారు.

## సునీత మహేందర్‌రెడ్డిని గెలిపిస్తాం



**ప్రజాపక్షం/బోడుప్పల్:** మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిని రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపిస్తామని ఫిర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సునీత మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఏవిలోని విజయగణపతి, పురాతన శివాలయంలో సునీత ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరిస్తూ ఎంపి ఎన్నికల్లో భారీ మెజార్టీతో సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ జిల్లాలో ఓటర్లను చైతన్యపరిచి ఓటింగ్ శాతం పెంచే దిశగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు పట్టణ పేదరిక నిర్మూలన విభాగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపట్టారు. ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలార్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తూ, ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓటు ప్రాధాన్యత తెలుపుతున్నారు. వ్యాపార కూడళ్ళు, పార్కులు, బ్యాంకులు, షాపింగ్ మాల్స్, కళాశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద, మార్కెట్లలో, హోటళ్లు, బస్తీలలో వివిధ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్ వైజర్‌లు ఓటరు అవగాహన కార్యక్రమంలో పాల్గొని, పలు చైతన్య కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నారు. చిరు వ్యాపారులకు, మార్కెట్‌లలో, పలు వ్యాపార కూడళ్లలో పెద్ద ఎత్తున ర్యాలీలు, సమావేశాలు, వివిధ వినూత్న కార్యక్రమాలు నిర్వహించి, ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఓటింగ్ పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరించారు.

# ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధిని చాటండి

### కాంగ్రెస్ పార్టీ 30 ఏళ్ల భవిష్యత్తును వెనక్కి నెట్టింది..

### ప్రజలను బిఆర్ఎస్ మోసం చేసింది



**ప్రజాపక్షం/కోట్‌పల్లి :** బీజేపీ చేస్తున్న అభివృద్దిని ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగుతు ప్రచారం చేయాలని కార్యకర్తలకు జిల్లా పార్టీ అధ్యక్షులు మాదవ్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం కోట్‌పల్లి మండలంలో పార్టీ కార్యాలయ ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ... గతంలో దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ 30 ఏళ్ళ భవిష్యత్తును వెనక్కి నెట్టిందన్నారు. గత 10 ఏళ్ళుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచి తమ కుటుంబాలను బంగారు మయం చేసుకుని రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజన్ సర్కారు రావాలని అన్నారు. దేశంలోని బిజేపీకి తిరుగు లేదని, మనం ఇంటింటికి బిజేపి చేస్తున్న అభివృద్దిని వివరిస్తు రాష్ట్రంలో అధికారంలోకి రావాలని అన్నారు. అందుకు త్వరలో జరిగే ఎన్నికల్లో చెవెళ్ళ నుండి బరిలో ఉన్న బిజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి ఎంపీని గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టయాదవ్, శివకుమార్, చెంద్రయ్య, రవి, రాజు,నాయకులు, తదితరులున్నారు.

# కర్రుకాల్చి వాతపెట్టినా... కెసిఆర్‌కు బుద్ధి రావడంలేదు

### టిడిపి సికింద్రాబాద్ అధ్యక్షుడు సాయిబాబా



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ టివి కార్యక్రమంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి గెలుస్తారని జోస్యం చెప్పడం విడ్డూరంగా ఉందని టిడిపి సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. జరగబోయే ఎన్నికల్లో జగన్ గెలుస్తాడని మాట్లాడటం కెసిఆర్ అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని విమర్శించారు. దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ తన వ్యాఖ్యాల ద్వారా గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నమేనని దుయ్యబట్టారు. గత అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్‌కు కార్రుకాల్చి వాత పెట్టిన బుద్ధి రా వడం లేదని మండిపడ్డారు. దాన్ని మరిచిపోయి తిరిగి అదే విధంగా అహంకార పూరితంగా పొగరుబోతు మాటలు మాట్లాడటం కెసిఆర్‌కే చెల్లిందన్నారు. కెసిఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. తెలుగుదేశం కూటమి మాత్రమే గెలుస్తుందని సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. ప్రధానకార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 'జస్ట్ ఎ మెర్సెనరీ?' పుస్తకావిష్కరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పూర్వ భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్, కౌటిల్యాలోని విశిష్ట విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు రచించిన 'జస్ట్ ఎ మెర్సెనరీ? నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్' ఆంగ్లం పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ సభలో సుబ్బారావుతో సంభాషణను కౌటిల్యాలోని విజిటింగ్ ఫ్యాకల్టీ, ఇండిపెండెంట్, ముల్టీమీడియా జర్నలిస్టు స్మితా శర్మ నేర్పుగా నిర్వహించగా, కౌటిల్యా ప్రోగ్రామ్ మేనేజర్ శివంగి శర్మ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లేవనెత్తిన సందేహాలను సుబ్బారావు నివృత్తి చేశారు. కాగా డాక్టర్ సుబ్బారావు ఐదేళ్ల (200813) పాటు భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా పని చేశారు. అంతకు ముందు, ఆయన భారత ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శిగా (2007 08),ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (2005/07) కార్యదర్శిగా తదితర పదవులను ఆయన నిర్వహించారు.

## క్రీడ



### పంత్, అక్షర్ మెరుపులు

# గుజరాత్‌పై ఢిల్లీ విజయం

**న్యూఢిల్లీ :** ఐపిఎల్ 2024లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. 225 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. ఫలితంగా ఢిల్లీ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ (39 బంతుల్లో 7 ఫోర్లు 2 సిక్స్‌ల సాయంతో 65 పరుగులు), డేవిడ్ మిల్లర్ (23 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 55 పరుగులు), వృద్ధిమాన్ సాహా(25 బంతుల్లో 1 సిక్స్, 5 ఫోర్ల సాయంతో 39 పరుగులు) స్కోర్లు చేశారు. షారుక్ ఖాన్(8), రాహుల్ తెవాతియా(4), రషీద్ ఖాన్(21), రవి శ్రీనివాస్ సాయి కిశోర్(13) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో రాసిఖ్ దర్ సలామ్ 3, కుల్దీప్ యాదవ్ 2, అన్రిచ్ నోర్జే, ముకేశ్ కుమార్, అక్సర్ పటేల్ తలో వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 224 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో పంత్‌తో పాటు అక్షర్ పటేల్(43 బంతుల్లో 5 ఫోర్లు 4 సిక్సల సాయంతో 66 పరుగులు), స్టబ్స్(26) పరుగులతో రాణించారు. కెప్టెన్ పంత్ అయితే విధ్వంసం సృష్టించాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన అతడు గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అక్షర్ పటేల్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా ఆఖరి ఓవర్ వేసిన మొ హిత్ శర్మను బెంబేలెత్తించాడు. 20 ఓవర్‌లో పంత్ 4 సిక్స్‌లు, ఒక ఫోరుతో 31 పరుగులు చేశాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో కేవలం 43 బంతులు ఎదుర్కొన్న పంత్ 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 88 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు. ఇక పంత్ బ్యాటింగ్ చూసిన క్రికెట్ అభిమానులు వరల్డ్‌ప్‌న్‌కు పంత్ రెడీ అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గుజరాత్ బౌలర్లలో సందీప్ వారియర్ 3 వికెట్లు తీయగా నూర్ అహ్మద్ ఒక్క వికెట్ దక్కించుకున్నాడు.

# టి20 వరల్డ్ కప్ అంబాసిడర్‌గా ఉసేన్ బోల్ట్




**న్యూఢిల్లీ :** మరో నెల రోజుల్లో మొదలుకానున్న పొట్టి క్రికెట్ వరల్ కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 1 నుంచి 29 వరకు ఈ మెగా టోర్నీ జరుగనుంది. ఐసిసి టి20 వరల్డ్ కప్ 2024కు యూఎస్, వెస్టిండీస్ ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దాదాపు అన్ని దేశాలు తమ వరల్డ్‌కప్ టీమ్‌ల ఎంపికలో బిజీగా ఉన్నాయి. ఈ సమయంలో ఐసిసి నుంచి టి20 వరల్డ్ కప్‌కి సంబంధించి బుధవారం కీలక అప్‌డేట్ వచ్చింది. టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఒలింపిక్ లెజెండ్ ఉసేన్ బోల్ట్‌ను ఎంపకి చేసినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ప్రకటించింది. బోల్ట్ అంబాసిడర్‌గా ఎంపిక చేయడం వల్ల, టీ20 వరల్డ్‌కప్ మరిన్ని దేశాలకు పరిచయం అవుతుందని భావిస్తున్నట్లు తెలిపారు టోర్నీ నిర్వాహకులు. విభిన్న రకాల స్పోర్ట్స్ ఫ్యాన్స్‌ను టీ20 క్రికెట్ వరల్డ్ కప్ ఆకర్షిస్తుందని నమ్ముతున్నారు. కాగా, 2008 బీజింగ్‌లో జరిగిన ఒలంపిక్ గేమ్స్‌లో బోల్ పేరు ప్రపంచానికి పరిచయం అయింది. ఈ ఒలింపిక్స్‌లో బోల్ట్ 100 మీ, 200 మీ, 4x100 మీ రేసులను అతి తక్కువ సమయంలో పూర్తి చేసి ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఇప్పటికీ అతి తక్కువ సమయంలో రేసులు పూర్తి చేసిన రికార్డులు బోల్ పేరు మీదే ఉన్నాయి. 100 మీ, 200 మీ, 4x100 మీటర్ల రేసులను వరుసగా 9.58 సెకన్లు, 19.19 సెకన్లు, 36.84 సెకన్లలో పూర్తి చేశాడు. వరుసగా మూడు ఒలింపిక్స్‌లో మూడు బంగారు పతకాలు గెలిచి రికార్డు సృష్టించాడు. ప్రచార గీతంతో మొదలు టీ20 ప్రపంచ కప్ అంబాసిడర్‌గా, ప్రచారాల్లో బోల్ట్ కీలక పాత్ర పోషించనున్నాడు. వచ్చే వారం వరల్డ్‌కప్ అధికారిక ప్రచార గీతం మ్యూజిక్ వీడియోను ఐకానిక్ ఆర్టిస్టులు సీన్ పాల్, కేస్‌తో కలిసి విడుదల చేయనున్నాడు. వెస్టిండీస్‌లో జరిగే టి20 ప్రపంచ కప్ మ్యాచ్‌లకు కూడా హాజరవుతాడు. యునైటెడ్ స్టేట్స్‌లో క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగమవుతాడు. బోల్ట్ తన కొత్త రోల్‌పై మాట్లాడుతూ 'రాబోయే ఐసిసి మెన్స్ టి20 ప్రపంచ కప్‌కు అంబాసిడర్‌గా వ్యవహరించడంపై ఆత్రుతతో ఉన్నాను. క్రికెట్ జీవితంలో భాగమైన కరేబియన్ నుంచి వస్తున్నాను. ఈ క్రీడకు నా హృదయంలో ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంది. వెస్టిండీస్ మ్యాచ్‌లకు హాజరయ్యేందుకు నేను ఎదురుచూస్తున్నాను. ప్రపంచ కప్, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ వృద్ధికి నా వంత సహకారం అందిస్తాను. నేను ప్రపంచ కప్‌లో వెస్టిండీస్‌కు మద్దతు ఇస్తాను. అయితే క్రికెట్‌ను యూఎస్‌లో ప్రోత్సహించడం కీలకం. యూఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద స్పోర్టట్స్ మార్కెట్. టి20 ప్రపంచ కప్‌కు మేము తీసుకొచ్చే ప్రచారం, 2028లో ఎల్ఏ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడానికి దారితీసే గొప్ప అవకాశం' అని తెలిపాడు.

## పాక్‌కు టీమ్ ఇండియా వెళ్తుందా?



**న్యూఢిల్లీ :** వచ్చే ఏడాది తమ దేశంలో జరగాల్సి ఉన్న ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్‌ను ఎలాగైనా రప్పించాలని పిసిబి చేస్తున్న ప్రయత్నాలు ఫలించేలా కనిపించడం లేదు. రీసెంట్‌గానే పిసిబి చైర్మన్ మోసీన్ నఖ్వీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు టీమ్‌ఇండియా పాకిస్థాన్‌కు వస్తే ద్వైపాక్షిక సిరీస్‌లపై దృష్టి సారించొచ్చని అన్నారు. కానీ తాజాగా బిసిసిఐ వర్గాల ప్రకారం అది సాధ్యం కాదని మరోసారి స్పష్టమైంది. ఈ మెగా టోర్నీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియాకప్ స్టైల్‌లోనే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై చర్చలు జరుగుతున్నాయని ఓ బిసిసిఐ అధికారి తెలిపారు. అలానే సమీప భవిష్యత్‌లో పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా జరగడం కష్టమేనని పేర్కొన్నారు. 'ద్వైపాక్షిక సిరీస్‌లు మరిచిపోవడమే. కనీసం ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా టీమ్ ఇండియా పాకిస్థాన్ గడ్డకు వెళ్లే ఛాన్స్ లేదు. అవసరమైతే వేదిక మారుస్తారు. లేదంటే హైబ్రిడ్ మోడల్‌ను ప్రతిపాదిస్తారు. టీమ్‌ఇండియా పాకిస్థాన్ వెళ్లాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి కచ్చితంగా కావాల్సిందే. ప్రస్తుతం పాకిస్థాన్‌తో సత్సంబంధాలు సరిగ్గా లేవు. ఛాంపియన్స్ ట్రోఫీ అంటే ఐసిసి ఈవెంట్. కాబట్టి దీన్ని బిసిసిఐ డీల్ చేయడం కాస్త కష్టమే. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏమీ చేయలేదు. ఇక ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా సమీప భవిష్యత్‌లో ఉండటం కష్టమే. అది అసాధ్యం.'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

## రీల్



# ఓటిటిలో ఫ్యామిలీ స్టార్

సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కించిన అవైటెడ్ లేటెస్ట్ చిత్రం ది ఫ్యామిలీ స్టార్. మరి ఎన్నో అంచనాలు పెట్టుకున్న ఈ చిత్రం వాటిని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ఫైనల్ గా ఓటిటి రిలీజ్ కి సిద్ధం అయ్యింది. ఈ సినిమా ఓటిటి హక్కులు ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అందులో ఈ చిత్రం ఈ ఏప్రిల్ 26న వస్తున్నట్టుగా కొన్ని రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు వీటిని నిజం చేస్తూ అఫీషియల్ క్లారిటీ వచ్చేసింది. ప్రైమ్ వీడియోలో ఇదే ఏప్రిల్ 26న వస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ చిత్రం అందులో తెలుగు సహా తమిళ్ మరియు మళయాళ కన్నడ భాషల్లో కూడా అందుబాటులోకి రానుంది అని కన్ఫర్మ్ అయ్యింది. అయితే హిందీలో మాత్రం కొన్నాళ్ల తర్వాత స్ట్రీమింగ్ కి రానుంది. ఇక ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందించగా దిల్ రాజు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

## కార్తీ సర్దార్ 2 పై లేటెస్ట్ అప్డేట్.!



కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ హీరోగా నటించిన పలు హిట్ చిత్రాల్లో సాలిడ్ స్పీ యాక్షన్ థ్రిల్లర్ సినిమా సర్దార్ కూడా ఒకటి. దర్శకుడు పి ఎస్ మిత్రన్ తెరకెక్కించిన ఈ చిత్రం కార్తీ కెరీర్ లోనే భారీ హిట్ గా నిలవగా దీనికి మేకర్స్ సీక్వెల్ కూడా ప్లాన్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం కోసం కూడా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఇప్పుడు ఈ సీక్వెల్ పై లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. కోలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం ముహుర్తాన్ని మేకర్స్ వచ్చే నెలలో అంటే మే లో కానుంది అని టాక్. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో రాశి ఖన్నా హీరోయిన్ గా నటించగా సామ్ సి ఎస్ సంగీతం అందించాడు అలాగే మేకర్స్ ఈసారి పార్ట్ ని మొదటి దాని కంటే భారీ లెవెల్లో ప్లాన్ చేస్తున్నట్టుగా సమాచారం.




## మరో 2 భాషల్లో భీమా..

టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా మాళ్వికా శర్మ హీరోయిన్ గా కన్నడ దర్శకుడు ఏ హర్ష తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ యాక్షన్ అండ్ మాస్ డ్రామా భీమా. మాస్ ఆడియెన్స్ కి ఒక ఫీస్ట్ లాంటి ఈ చిత్రం ఈ ఏడాది మహా శివరాత్రి కానుకగా వచ్చి ఆడియెన్స్ ని మెప్పించింది. అయితే ఈ చిత్రం డెఫినెట్ గా అందులో ఉన్న కంటెంట్ థియేటర్స్ లో పూర్తి స్థాయి రెస్పాన్స్ ని అందుకోలేకపోయింది. మాస్ ఆడియెన్స్ కి గోపీచంద్ అభిమానులని థియేటర్స్ లో చూసిన వారిని మెప్పించిన ఈ చిత్రం ఇప్పుడు ఓటిటి డెబ్యూ కి సిద్ధం అయ్యింది. అయితే ఈ చిత్రంని డిస్నీ+ హాట్ స్టార్ వారు కొనుగోలు చేయగా అందులో ఈ చిత్రం గురువారం నుంచి రానుంది. తాజాగా ఈ చిత్రం తెలుగు సహా మరో రెండు భాషల్లో స్ట్రీమ్ అయ్యేందుకు సిద్ధం అయ్యింది. తమిళ్, మళయాళ భాషల్లో కూడా అందుబాటులోకి రానుంది. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే చాలా చిత్రాలు థియేటర్స్ లో ఇంకా ఎక్కువ ఆదరణ అందుకోవాల్సింది ఓటిటిలో వచ్చాక రిగ్రెట్ అయ్యినవారు చాలా మంది లేకపోలేరు. అయితే ఈ కోవలోకి భీమా వెళ్లే ఛాన్స్ లు ఉన్నాయని చెప్పవచ్చు.

## దేశంలో 12 రకాల మానవ హక్కుల ఉల్లంఘన

**న్యూఢిల్లీ :** భారతదేశంలో డజన్‌కు పైబడిన వివిధ రకాల మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నట్లు విశ్వసనీయ నివేదికలు స్పష్టం చేశాయని అమెరికా విదేశాంగ విభాగం 2023 మానవ హక్కుల నివేదిక పేర్కొంది. వివిధ దేశాలలో మానవ హక్కుల అమలుపై ఈ నివేదికలో పేర్కొన్నారు. అందులోభారతదేశానికి సంబంధించి మానవ హక్కుల ఉల్లంఘనల గురించి పేర్కొంటూ, డజనకు పైగా ఉన్నాయని తెలిపింది. వాటిలో బలవంతపు అదృశ్యాలు, అక్రమ హత్యలు, అక్రమంగా అరెస్టులు చేయడం, అదుపులోకి తీసుకోవడం, హింస ద్వారా బలవంతాన నేరాన్ని ఒప్పించడం, పదే పదే ఇంటర్నెట్‌ను నిలిపివేయడం, టెలికామ్ సేవలను ఆపివేయడం, పౌర సమాజం కార్యకర్తలు, జర్నలిస్టులపై నిఘా, నేర పూరిత హింస, లక్షిత జాతులు, కులాలు, మైనారిటీలపై దాడులకు బెదిరింపు వంటివి ఉన్నట్లు పేర్కొంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ విడుదల చేసిన ఈ నివేదికలో ప్రధానంగా కుకీ, మైతేయిల మధ్య తలెత్తిన జాతుల సంఘర్షణ ఫలితంగా మానవ హక్కుల ఉల్లంఘన ప్రముఖంగా జరిగిందని వివరించారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన అధికారులను గుర్తించి, శిక్షంచడంలో ప్రభుత్వం కనీస స్థాయిలో విశ్వసనీయ చర్యలు తీసుకున్నదని నివేదిక తెలిపింది. ప్రభుత్వం, దాని యంత్రాంగం అక్రమ, చట్ట వ్యతిరేక హత్యలకు పాల్పడినట్లు అనేక నివేదికలు ఉన్నాయని, వాటిలో అత్యధికంగా ఛత్తీస్‌గఢ్‌లో 2016 నుండి 2022 మధ్యలో 813 చట్టవ్యతిరేక హత్యలు జరిగినట్లు నివేదిక పేర్కొంది. ఆ తరువాత స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అంతర్జాతీయ అణిచివేత పేరుతో నివేదికలోని మరో అధ్యాయంలో జర్నలిస్టులు, పౌర సమాజ కార్యకర్తలు, మానవ హక్కుల పరిరక్షకులకు వ్యతిరేకంగా ప్రభుత్వం అణిచివేత పాల్పడుతున్నట్లు పలు నివేదికలను పేర్కొనబడింది.

## మొబైల్ టవర్‌ఎక్కి రైతుల ఆందోళన



**న్యూఢిల్లీ :** నదుల అనుసంధానం, పంటలకు తగిన మద్దతుధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తమిళనాడుకు చెందిన రైతులు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో బుధవారం ఓ మహిళ సహా కొంత మంది రైతులు మొబైల్ టవర్‌పైకి ఎక్కారని అధికారులు చెప్పారు. దజన్లకొద్ది తమిళ రైతులు జంతర్‌మంతర్‌కు చేరుకుని సమీపంలో ఉన్న చెట్లపైకి, మొబైల్ టవర్లపైకి ఎక్కి కూర్చున్నారని పోలీసులు తెలిపారు. దీంతో అగ్నిమాపక విభాగం ఉపయోగించే క్రేను తీసుకువచ్చి రైతులను కిందకు దించామన్నారు. నదులు అనుసంధానం చేయాలని దాదాపు 50 మంది రైతులు జంతర్‌మంతర్‌కు వచ్చారని, అందులో ఇద్దరు మొబైల్ టవర్ ఎక్కేందుకు ప్రయత్నించి, అనంతరం తిరిగి కిందకు దిగారని ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ దేవేష్ కుమార్ మహ్లా చెప్పారు. మరికొంత మంది చెట్లు ఎక్కేందుకు ప్రయత్నించారన్నారు. అయితే దాదాపు 100 మంది ఆందోళనలో పాల్గొన్నారని రైతులు తెలిపారు. తాము పండించిన పంటలకు రెట్టింపు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రతి ఒక్క రైతులు వ్యక్తిగతంగా రూ. 5 వేల ఇన్సూరెన్స్ కల్పించాలని, దేశంలో నదులను అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తమన డిమాండ్లను నెరవేర్చకపోతే మోదీకి వ్యతిరేకంగా వారణాసి నియోజకవర్గంలో పోటీ చేస్తామని హెచ్చరించారు. కాగా, ఢిల్లీ అగ్నిమాపక విభాగ అధికారి మాట్లాడుతూ రైతులు ఆందోళన చేస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, దీంతో తాము భారీ క్రేన్‌ను తీసుకెళ్లి మొబైల్ టవర్ ఎక్కిన రైతులను కిందకు దింపామన్నారు. మొదటగా కొంతమంది రైతులు మొబైల్ టవర్ ఎక్కినట్లు ఉదయం 9.34 గంటలకు ఫోన్ వచ్చిందని, వెంటనే తమ రెస్క్యూ టీమ్ ఘటనాస్థలికి చేరుకొని తొలుత ఇద్దరిని కిందకు తీసుకువచ్చిందన్నారు.

# రెండో దశ ఎన్నికల ప్రచారానికి తెర



**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా 13 రాష్ట్రాల్లోని 89 స్థానాల్లో జరిగే లోక్‌సభ ఎన్నికల రెండో దశ పోలింగ్‌కు సంబంధించిన హైవోల్టేజీ ప్రచారానికి బుధవారం సాయంత్రం తెరపడింది. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మొదటి దశలో ఈనెల 19వ తేదీన 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. మొదటి ఘట్టంలో దాదాపు 65.5 శాతం ఓటింగ్ నమోదైంది. కేరళలోని మొత్తం 20 స్థానాలతో పాటు, కర్ణాటకలోని 28 స్థానాల్లో 14, రాజసాన్‌లో 13, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో చెరి 8, మధ్యప్రదేశ్‌లో 7, అస్సాంలో 5, బీహార్‌లో 3 స్థానాలకు ఈనెల 26న పోలింగ్ జరగనుంది. ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, జమ్మూకశ్మీర్‌లో ఒక్కో సీటు కోసం కూడా అదే రోజు ఎన్నికలు జరుగుతాయి. రెండో విడతలో పోటీపడుతున్న ప్రముఖుల్లో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ (తిరువనంతపురం), బిజెపికి చెందిన తేజస్వి సూర్య (కర్ణాటక), హేమమాలిని, అరుణ్ గోవిల్ (ఇద్దరూ ఉత్తర ప్రదేశ్), కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ (వయనాడ్), శశి థరూర్ (తిరువనంతపురం), కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ సోదరుడు డికె సురేష్ (కాంగ్రెస్), కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి (జెడిఎస్) తదితరులు ఉన్నారు. కాగా, ఆదివారం రాజస్థాన్‌లోని బన్స్‌వారాలో జరిగిన ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు కట్టబెట్టాలని యోచిస్తున్నదని విమర్శించడం ప్రకంపనలు సృష్టిస్తున్నది. 2006లో, అప్పటి ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మన్మోహన్ సింగ్ ప్రసంగంలోని కేవలం ఒక భాగాన్ని మాత్రమే ఆయన ప్రస్తావించిన మోదీ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు కురిపించారు. దీనిపై కాంగ్రెస్ కూడా దీటుగానే స్పందించింది. ఓటమి భయంతోనే మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడింది. మొత్తం మీద ప్రధాని వ్యాఖ్యలతో వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో, రెండోదశ పోలింగ్ చివరి క్షణం వరకూ ఉత్కంఠగా కొనసాగింది. ఇలావుంటే, రెండో దశలో జరిగే 89 స్థానాల్లో 2019 ఫలితాలను ఉపరిశీలిస్తే, ఎన్‌డిఎ 56, యుపిఎ 24 స్థానాలను గెల్చుకున్నాయి. వీటిలో ఆరు స్థానాలను పునర్విభజన ప్రక్రియలో భాగంగా పునర్నిర్మించారు. కాగా, పోలింగ్‌కు 48 గంటల ముందు బయటి వ్యక్తులెవరూ ఈ ప్రాంతాల్లో ఉండకుండా చూడాలని ఆయా నియోజకవర్గాల్లోని అధికారులను ఇసిఐ ఆదేశించింది. ఎలక్ట్రానిక్ లేదా ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచారం, బహిరంగ సభలు, రాజకీయ పార్టీల విలేకరుల సమావేశాలు, ఇంటర్వ్యూలు, ప్యానెల్ చర్చలను నిషేధించింది. 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 94 స్థానాలకు మూడో దశ పోలింగ్ మే 7న జరగనుంది.

# ఎన్నికల ప్రక్రియను నియంత్రించలేం

### ఇవిఎంలను సందేహించినంత మాత్రాన ఉత్తర్వు ఇవ్వలేం
### అలాంటి వారి ఆలోచనలు మార్చలేం
### సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** ఇవిఎంల ద్వారా ఓటర్లు వేసిన అన్ని ఓట్లనూ వివిప్యాట్ రశీదులతో క్రాస్ చెకింగ్ చేయాలని కోరుతూ దాఖలైన కేసులో సుప్రీంకోర్టు తీర్పు రిజర్వు చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై సందేహాలు వ్యక్తం చేసినంతమాత్రాన అందుకు అనుగుణంగా తాము ఉత్తర్వులు జారీచేయలేమని, ఎన్నికలను నియంత్రించలేమనీ బుధవారంనాడు సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియను తాము నియంత్రించలేమని ప్రకటించింది. ఇవిఎంల పనితీరుపై దాఖలైన పలు పిటిన్లపై సుప్రీంకోర్టు ఇరుపక్షాల వాదనలు ఆలకించి విచారణ పూర్తి చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలవల్ల కలుగుతున్న ప్రయోజనాలను ప్రశ్నించేవారి ఆలోచనా ప్రక్రియను, తిరిగి బ్యాలెట్ పత్రాల విధానం అమలులోకి తీసుకురావాలని కోరేవారి ఆలోచనా ప్రక్రియను తాము మార్చలేమని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలా తీర్పును తమవద్దే ఉంచుకోవడానికి ముందుగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఎన్నికల సంఘం ప్రతినిధులకు అనేక ప్రశ్నలు సంధించింది. ఇవిఎంలలో మైక్రో కంట్రోలర్స్ ఏమైనా ఏర్పాటు చేశారా? వాటి ప్రోగ్రామింగ్‌లో మార్పులు చేర్పులు చేయడానికి ఏమైనా అవకాశాలు ఉంటాయా? అని ధర్మాసనం ప్రశ్నించింది. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ కుమార్ వ్యాస్ కేసు విచారణకు ముందుగానే ధర్మాసనం అవసరం నిమిత్తం ఒక ప్రెజెంటేషన్ షో చేసి వివరణలు ఇచ్చారు. తర్వాత మధ్యాహ్నం నుండీ సందేహాల నివృత్తి కార్యక్రమం జరిగింది. ఒకసారి ప్రోగ్రామింగ్ జరిగిన తర్వాత దానిని మార్చడం కుదరని వ్యాస్ వివరణ ఇచ్చారు. అదేవిధంగా ఇవిఎంలకు సంబంధించి ఎక్కువమంది తరుచుగా అడిగిన ప్రశ్నలపై ఎన్నికల సంఘం అధికారులు ఇచ్చిన సమాధానాలలో కొంత గందరగోళం (కన్ఫ్యూజన్) ఉందని కూడా తొలుత పేర్కొంది. వారి నుండి ధర్మాసనం క్షుణ్ణమైన సమాధానాలు రాబట్టింది. తాము కనుగొన్న విషయాలను ఒకటికి రెండుసార్లు నిర్ధారణ చేసుకోవడం కోసమే ప్రశ్నలు సంధిస్తున్నామని పేర్కొంది. ''మాకు ఇంకా కొన్ని సందేహాలు ఉన్నాయి, వాటిపై వివరణలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, అందువల్ల కొన్ని మార్గదర్శకాలు తీసుకోవడం కోసం వాయిదా వేశాం'' అని ధర్మాసనం వివరణ ఇచ్చింది. ఇవిఎంలలో నిక్షిప్తమయ్యే ఓట్లన్నీ క్రాస్ చెక్ చేయాలని, ఓటర్ల సందేహాలు నివృత్తి చేయాలని కోరుతూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలు కాగా వాటన్నింటిపైనా ఒకేసారి ధర్మాసనం విచారణ చేసింది.

# అవినీతిపరులు బిజెపిలోకి వస్తే మంచి వారవుతారా?






**కేరళ/కర్నాటక :** ఒకవైపు అవినీతిని మోదీ సహించబోరంటూనే ఇతర పార్టీలకు చెందిన 444 మంది ఎంఎల్ఏలకు ఎర వేశారని ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ , ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన 23 మంది పెద్ద నాయకులను బిజెపిలో చేర్చుకున్నారని, వారిలో ముఖ్యమంత్రులు, కాంట్రాక్టర్‌లు, ఇతరులు ఉన్నారని తెలిపారు. వారంతా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అవినీతిపరులుగా చిత్రీకరించి, కాషాయ పార్టీలో చేరిన వెంటనే మంచి వారవుతున్నారని ఎద్దేవా చేశారు. బిజెపికి స్వంతంగా 400 స్థానాలు వస్తాయని వారికి విశ్వాసం ఉంటే, ఎందుకు అవినీతి పరులను వారి పార్టీలో చేర్చుకుంటున్నారని నిలదీశారు. తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ మొదటి దశ ఎన్నికల్లో తమ మనోగతాన్ని బైట పెట్టని ఓటర్‌లకు మోదీ భయపడుతున్నారని, అందుకే ఆయన పదే పదే కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏమి లేనప్పుడు ప్రధాని మోదీ ఎందుకు తమ పార్టీని చూసి ఇబ్బంది పడుతున్నారని ప్రశ్నించారు. తాను సుమారు 10 నుండి 12 రాష్ట్రాలలో పర్యటించానని, కాంగ్రెస్ పార్టీకి ఓటర్ల నుండి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. దేశాన్ని పదేళ్ళ పాటు, గుజరాత్ రాష్ట్రాన్ని పదమూడున్నర సంవత్సరాల పాటు పరిపాలించిన వ్యక్తి ఎవరు అవినీతిపరులు, ఎవరు మంచి వారు, ఎవరు చెడ్డవారు అని తేడా తెలుసుకోలేకపోతున్నారని చెప్పారు. ఇలాంటి వ్యక్తి దేశాన్ని పాలించడం దురదృష్టకరమని, అవినీతి పరులను కడిగేసేందుకు మోదీ, అమిత్‌షాలు అతి పెద్ద వాషింగ్ మిషన్లుగా మారారని అన్నారు.

### వాగ్దానాలను అమలు చేయకపోవడమే మోదీ గ్యారంటీ

చోటామోటా రాజకీయ నాయకుడి మాదిరిగానే మోదీ 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానాలన్నిటినీ మరిచిపోయారని, ఆయన వాగ్దానం చేసిన యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ఖర్గే ప్రశ్నించారు. నల్లధనం తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇస్తామని, రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న వాగ్దానాలు ఏక్కడికి పోయాయన్నారు. అబద్ధాలు చెబుతున్నది మోదీనా, కాంగ్రెస్ పార్టీనా అనేది ప్రజలే నిర్ణయించాలని అన్నారు. మోదీ గ్యారంటీ అనే నినాదాన్ని ప్రధాని, బిజెపి ఉపయోగిస్తున్నాయని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడమే మోదీ గ్యారంటీ అని చెప్పారు. ప్రధాని తీవ్ర నిరాశలో ఉన్నారని,అందుకే కాంగ్రెస్ పార్టీ హిందువుల ధనం, ఆస్తులను తీసుకొని ముస్లింలకు ఇస్తుందని అంటున్నారని చెప్పారు. అధిక సంతానాన్ని ఒక మతానికి ఆపాదిస్తూ మోదీ చేసిన విమర్శలకు స్పందిస్తూ అంబేద్కర్ సైతం వారి కుటుంబంలో 14వ సంతానమని, తనకు ఐదుగురు సంతానం ఉన్నారని అన్నారు. ప్రతి అంశాన్ని మతాన్ని ముడిపెడుతూ మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారని ఖర్గే మండిపడ్డారు.

### అదానీ, అంబానీల కోసమే జీవిస్తున్న మోదీ, షా

మోదీ, షా ద్వయం దేశ ప్రజల కోసం కాకుండా అదానీ, అంబానీల కోసమే జీవిస్తున్నారని మల్లిఖార్జున ఖర్గే అన్నారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీలకు మోదీ, షాలు అమ్మేస్తున్నారని చెప్పారు. కర్నాటకలోని ఆయన స్వంత జిల్లా కలబుర్గిలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రచార సభలో ఖర్గే ప్రసంగించారు.

## పిట్రోడా వ్యాఖ్యలు అనుకూలంగా మలుచుకునేందుకు మోదీ యత్నం

న్యూఢిల్లీ : వారసత్వ పన్నుపై భారత టెలికాం విప్లవ రూపశిల్పి శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సంపద పునఃపంపిణీ అంశాన్ని రెండు మతాల అంశంగా చిత్రీకరిస్తూ గత మూడు, నాలుగు రోజులుగా ప్రధాని ప్రచారాస్త్రంగా ఉపయోగించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ఆ అంశంపై కాంగ్రెస్ ఓవర్సీస్ అసోసియేషన్ అమెరికా అధ్యక్షులు శామ్ పిట్రోడా ఒక ఛానల్‌లో కొన్ని వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఒక వ్యక్తి మరణం అనంతరం ఆయన సంపాదించిన ఆస్తిపై కొంత పన్ను విధించి, మిగతాది వారసులకు ఇస్తారని చెప్పారు. దీనిని ఆధారం చేసుకొని ఛత్తీస్‌ఘడ్‌లో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ తల్లిదండ్రుల నుండి వచ్చే వారసత్వ ఆస్తులను 'హస్తం' (కాంగ్రెస్ ఎన్నికల గుర్తు) వారి పిల్లలకు చెందకుండా లాగేసుకుంటుందని ఆరోపించారు. తాను అమెరికాలో ఉన్న వారసత్వ పన్ను గురించి మాత్రమే వ్యక్తిగత హోదాలో చెప్పానని శామ్ పిట్రోడా 'ఎక్స్' ఖాతాలో వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో గురించి మోదీ ఆడుతున్న అబద్ధాల నుండి దృష్టి మరల్చేందుకే గోదీ మీడియా తన వ్యాఖ్యలను తప్పుడు పద్ధతుల్లో అన్వయించిందన్నారు.మంగళసూత్రాలను, బంగారాన్ని లాగేసుకుంటారనే మోదీ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని చెప్పారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ సైతం పిట్రోడా వ్యాఖ్యలతో కాంగ్రెస్‌కు సంబంధం లేదని, అవి ఆయన వ్యక్తిగతమైనవని స్పష్టతనిచ్చారు.

## మే డేకు అన్ని వర్గాలు సెలవు పాటించాలి

అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు ఎఐటియుసి నేతల వినతి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** కార్మిక దినోత్సవం పురస్కరించుకుని మే డే నాడు అన్ని వర్గాలు బంద్ పాటించేలా చూడాలని ఎఐటియుసి నాయకులు వెన్న సురేష్, కిరణ్‌కుమార్, కోరుకంటి శ్రీనివాస్ ఎండి అథిక్‌లు అధికారులను కోరారు. బుధవారం ఈ మేరకు కార్మిక శాఖ సహాయ కమిషనర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. మే 1న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు దుకాణాలు అలాగే కార్మికులు పనిచేసే ప్రాంతాలు మూసి ఉండేలా కార్మికశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు ఉల్లఘించిన వారిపై చట్టఫరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/బోథ్ :** ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం విడుదల అయిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గురుకుల కళాశాల విద్యార్థినులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. 79 మంది విద్యార్థులకు గాను 78 మంది విద్యార్థినులు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణులు కాగా ఒకరు బి గ్రేడ్‌లో ఉత్తీర్ణులు అయ్యారు. బైపిసి విభాగంలో డి.పావని 980/1000, సి.హెచ్.సంజన 977/1000 అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. ఇందులో 78 మంది విద్యార్థినులు ఏ గ్రేడ్, ఒకరు బి గ్రేడ్‌లో ఉత్తీర్ణులు అయ్యారు. బైపిసి విభాగంలో బి.హాసిని 430/440, జి.ఐశ్వర్య 430/440 సాధించారు.గత 10 సంవత్సరాల నుంచి 100 శాతం ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ స్వర్ణలత అన్నారు. విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ





**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు సత్ఫలితాలను సాధించినట్లు ఎస్ ఓ కమల తెలిపారు. కళాశాలలో ప్రథమ సంవత్సరం 87శాతం మంది ఉత్తీర్ణులయ్యారని, ద్వితీయ సంవత్సరం 90 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ఎస్ ఓ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో బైపిసిలో మాట్ల శ్రావ్య 969 మార్కులు, మార్కులు, సిఇసిలో తోటపల్లి రజిత 952 మార్కులు సాధించినట్లు ఎస్ ఓ కమల వివరించారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో సాత్విక 471 మార్కులు, వరలక్ష్మి 471 మార్కులు సాధించారని చెప్పారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కస్తూర్బా గాంధీ అధ్యాపక బృందం అభినందించారు. అలాగే ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, ద్వితీయ సంవత్సరంలో 58 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన మెట్‌పల్లి విద్యార్థి

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మ్యాన శ్రీనివాస్, జయలక్ష్మి ల కుమారుడు మ్యాన మణితేజ, బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఎంపిసి ఫస్టియర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు 470 మార్కులకు 467 మార్కులను సాధించాడు. ఈ సందర్భంగా మ్యాన మణితేజ ని పట్టణ పలువురు ప్రజలు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో బాలికలదే పైచేయి

**ప్రజాపక్షం/ధర్మపురి :** బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో బాలికలదే పై చేయిగా నిలిచింది. మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం 123 మందికి 110 మంది ఉత్తీర్ణులైయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 122 మందికి 105 మంది ఉత్తీర్ణులైయ్యారు. అదే విధంగా మైనార్టీ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం 47 మందికి 45 మంది, ద్వితీయ సంవత్సరంలో 34 మందికి 34 మంది ఉత్తీర్ణులైయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 98 మందికి 33 మంది పాస్, ద్వితీయ సంవత్సరంలో 107 మందికి 76 మంది ఉత్తీర్ణులైయ్యారు.

**మండల టాపర్లుగా మోడల్ స్కూల్**

ఇంటర్ ఫలితల్లో మండల టాపర్లుగా మగ్గిడి మోడల్ స్కూల్ విద్యార్థులు నిలిచినట్లుగా ప్రిన్సిపాల్ బుచ్చన్న తెలిపారు. వారిలో సాత్విక ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో 984/1000 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అఖిల ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో 981/1000 మార్కులు సాధించింది. నక్షత్ర ఎంపిసి ఫస్ట్ ఇయర్‌లో 462/470 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదే విధంగా ధర్మపురిలో మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన రిమాస్, ఎం.డి ఆఫ్రీన్ ఇద్దరు సిఈసి మొదటి సంవత్సరం గ్రూప్‌లో 482/500 మార్కులు సాధించారు. మండల టాపర్లను ఆయా కళాశాలలకు చెందిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు అభినందించారు.

## కరీంనగర్‌లో బాలికలదే హవా

ప్రథమలో 63.41 శాతం, ద్వితీయలో 74.39 శాతం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన 2023–24 సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో కరీంనగర్ జిల్లాలో బాలికలదే హవా కొనసాగింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 15058 మంది జనరల్ విద్యార్థులు పరీక్షలు రాయగా మొత్తంగా 63.41 శాతం ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ విద్యార్థులు 1543 మందిలో 42.64 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 13407 మంది జనరల్ విద్యార్థులు పరీక్షలు రాస్తే 74.39 శాతం ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్‌లో 1437 మందికి 57.62 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో బాలురు 56.13 శాతం ఉత్తీర్ణత సాదించగా బాలికలు 71.64 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో బాలురు 69.14 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 76.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా రాష్ట్రంలో మొదటి సంవత్సరం ఫలితాల్లో కరీంనగర్ జిల్లాకు 5వ స్థానం రాగా ద్వితీయ సంవత్సర ఫలితాల్లో నాలుగో స్థానం వరించింది.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. బుధవారం ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపిసి మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 466 మార్కులతో బాషబోయిన ప్రణీత, గుండేటి నాగ లక్ష్మి ప్రసన్న డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు 435 మార్కులతో జంపాల హర్షిణి డివిజన్‌లో రెండవ స్థానంలో, సిఈసి విభాగంలో 500 మార్కులకు తంగెళ్ల వైష్ణవి 457 మార్కులు సాధించింది. అలాగే ద్వీతీయ సంవత్సరంలో 1000 మార్కులకు 984 మార్కులతో మోతె జీవన లక్ష్మి, సిహెచ్ అమూల్య డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. 983 మార్కులతో షగుప్తానాస్ ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపిసి ద్వితీయ సంవత్సరంలో సోఫియా తరుణమ్ 976 మార్కులు, సిఈసి విభాగంలో సబియా ఫారుక్ 969 మార్కులు , జక్కుల రాధిక 963 మార్కులు సాధించారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన వేణు మాధవ్, కళాశాల డైరెక్టర్లు చల్మల్ల రాజేశ్వర్ రెడ్డి, కవ్వ ప్రవీణ్ రెడ్డి, జున్నూతుల ప్రకాష్ రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ ప్రభంజనం




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి బుధవార విద్యార్థులను అభినందించారు. మొదటి సంవత్సరం ఎంపిపి విభాగంలో 470 మార్కులకు గాను పట్నం వర్నిత్ 467, శ్రీపతి సిద్దార్థ 467, తన్నీరు కృష్ణవేని 467, రాజారపు లహారిక 467 అల్లే నిషిత 467, బోగ భార్గవి 467, ఇనుగుర్తి అంకిత్ సాయి 466 మార్కులు సాధించి ఆల్ఫోర్స్ కళాశాలకు వన్నె తెచ్చారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు నగునూరి హర్షిత 437, సలేహా టబసుమ్ 436 మార్కులు, సిఈసి విభాగంలో5 00 మార్కులకుగాను కుమ్మరాజుల శివచరణ్ 490 అతిగా అన్నం 489 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను ఆడ్డగట్ల అన్విత 990, యాస కీర్తిరెడ్డి 988, ముస్కాన్ మెహేక్ 988, సంకీల రవి 987, కడారి రమ్య 987, గుండి సమన్విత 987, అఖిల 987, కాసారపు గాయత్రి 986, చల్ల లావణ్య 986, బైపిసి విభాగంలో వెయ్యి మార్కులకుగాను కొమురవెల్లి సార్వాని 979, సిఈసి విభాగంలో వెయ్యి మార్కులకు గాను మదీహా నజీర్ 976 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉతమ్త మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులకు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేంధర్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి ఎంపి స్థానానికి ఒక్కరోజే 13 సెట్ల నామినేషన్లు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** 02పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి బుధవారం 12 మంది 13 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా రాచర్ల రాజేశం (రెండవ సెట్), నీరటి శంకర్, నవీన్ నూకల (రెండవ సెట్), దుర్గం రాజ్ కుమార్ (రెండవ సెట్), కుర్మ మహేందర్, మోటం రవీందర్, బూడిద తిరుపతి, కాశీ సతీష్ కుమార్, చందనగిరి శ్రీనివాస్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఇరుగురాల భాగ్య లక్ష్మి, యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్ (రెండవ సెట్) తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను , బిజేపి పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసె రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఆరు రోజులు కలుపుకొని 41 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్‌లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు






**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 43.36, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6, ప్రైవేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్.శ్రీనిధి జిల్లా టాపర్‌గా నిలిచి 1000/985 మార్కులు సాధించిందని, అదే విధంగా మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్ కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని 500/493 మార్కులు, మరో విద్యార్థిని కే.స్ఫూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు. అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ప్రథమ సంవత్సరంలో ఎంపిసి సిహెచ్.సాహిత్య, ఆర్. వైష్ణవిలకు 441 మార్కులు, టి.సౌజన్య 430 మార్కులు, బైపిసి 440 మార్కులకు గాను బి.మనుష, ఎన్.హర్షిత, ఎం.లిపిక 432 మార్కులు, కే.గ్రేస్ 430 మార్కులు సాధించారని అన్నారు. ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 1000 మార్కులకు ఎన్.అక్షిత 972 మార్కులు, కె.లతా దేవి 935 మార్కులు, బైపిసిలో ఎం.డి సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని ఆ ప్రకటనలో తెలిపారు.

## పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండల కేంద్రంలో, దొంగతుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగో లు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి



**ప్రజాపక్షం /రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ప్రముఖ నాయకులు బుధవారం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సయ్యద్ సయిాద్ అన్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, మాజీ సింగల్ విండో చైర్మన్ సుతారి రాజేందర్ గుండారం గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ఇనగంటి బాస్కర్ రావు, ఉమ్మడి జిల్లామాజీ రైస్ మిల్ ల అధ్యక్షుడుకోలేటి మారుతి, అన్వర్ ,సయ్యద్ ఇక్బాల్ గాండ్ల మోహన్, మల్యాల తిరుపతి, రంగు సత్యంఆకుల ఓదేలు, శిలారపు మల్లయ్య,ఆడపు రమేష్ ముస్తాక్,మాజీ కో ఆప్షన్ రఫీక్ సాయిరామ్ గౌడ్, మహేష్ గౌడ్‌గట్టయ్య,లల్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేయడం మన బాధ్యత

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఓటు వేయడం మనందరి బాధ్యత అని..అర్హత గల ప్రతి ఒక్కరు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ తమ ఓటు వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షేక్ యాస్మీన్ భాషా ఆదేశాల మేరకు మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళ సంక్షేమశాఖ సహకారంతో ట్రాన్స్ జెండర్‌లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సంక్షేమశాఖ అధికారి వాణిశ్రీ స్వీప్ అధికారులు ఎస్‌సి కార్పోరేషన్ ఇడి కె లక్ష్మీ నారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి చిత్రు, స్వీప్ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్‌తో పాటు అంగన్‌వాడీ ఉద్యోగులు, బిఎల్‌ఒలు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఉద్యోగులు, జిల్లా ఎన్నికల ఐకాన్, ట్రాన్స్ జెండర్ నిహారిక, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఒక ర్యాలీ నిర్వహించిన అనంతరం 3న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లను వినియోగించుకోవచ్చని అన్నారు. కాగా అంతకుముందు సమావేశం లో ట్రాన్స్ జెండర్లు తమ జీవనోపాధి, వారు ఎదుర్కోంటున్న సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి పెట్టి పరిష్కరించి, తమకు ఉపాధి కల్పించాలని కోరారు.

## కరీంనగర్ ఎంపి స్థానానికి 19 సెట్ల నామినేషన్లు దాఖలు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు బుధవారం అభ్యర్థులు, వారి తరపున ప్రతిపాదకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. 13 మంది అభ్యర్థులు, వారి తరపున ప్రతిపాదకులు 19 సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. ఈ మేరకు వారి నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు సతీమణి వెలిచాల రేఖ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తరపున మంగ రాంచంద్రం ఒక సెట్ నామినేషన్ వేశారు. టిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరపున కరీంనగర్ సిరిసిల్ల జడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, న్యాలకొండ అరుణరాఘవరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కొత్తపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పిల్లి శ్రీలతమహేష్, అక్కన్నపేట జడ్పిటిసి భూక్యా మంగ రెండో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. అదే విధంగా వినోద్ కుమార్ తరపున మూడవ సెట్ నామినేషన్‌ను సుధగోని శ్రీనాథ్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి వచ్చి దాఖలు చేశారు. వీరితో కలిపి బుధవారం కొత్తగా ఇండిపెండెంట్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎనిమిది మంది నామినేషన్లు వేశారు. ఐదుగురు 2,3 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

## మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి :** గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురిలోని లక్ష్మి నర్సింహ కాలనీలో నూతనంగా నిర్మించనున్న రామాలయానికి సంబంధించిన కమాన్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అభివృ ద్ధి పనులు చేపట్టుటకు తన వంతు కృషి చేస్తానని అన్నా రు. అనంతరం పట్టణంలోని నిరంకారి భవన్‌లో సంత్ నిరంకార్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విప్ చేతుల మీదు గా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, కాంగ్రెస్ నాయకులు ఎస్. దినేష్, వేముల రాజు, జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్, ఆశెట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో జిల్లాకు 13వ ర్యాంక్

సెకండ్ ఇయర్‌లో 16వ ర్యాంక్

డిఐఇఒ సిహెచ్ మోహన్






**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 13వ ర్యాంక్ వచ్చిందని డిఐఇఒ సిహెచ్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 16వ ర్యాంకు వచ్చిందని వెల్లడించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు 1331 మంది హాజరుకాగా, 599 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 45 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 272 మంది హాజరు కాగా, 87 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 31.99 ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలికలు 2211 మంది హాజరుకాగా, 1448 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.49 ఉందని తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 191 మంది హాజరు కాగా, 134 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 70.16 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో బాలురు, బాలికలు కలిసి 3542 మంది పరీక్షలకు హాజరు కాగా, 2047 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 57.79 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 463 మంది పరీక్షలకు హాజరు కాగా, 221 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 47.73 ఉందని వివరించారు.

**సెకండ్ ఇయర్‌లో :** ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు బాలురు 1154 మంది హాజరుకాగా, 596 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 51.65 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో సెకండ్ ఇయర్ పరీక్షలకు 235 మంది హాజరు కాగా, 117 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 49.79 ఉందని పేర్కొన్నారు. పరీక్షలకు బాలికలు 2026 మంది హాజరుకాగా, 1487 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 73.04 ఉందని డీఐఈఓ తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు 204 మంది హాజరు కాగా, 160 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 78.43 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ సెకండ్ ఇయర్ లో బాలురు, బాలికలు కలిసి 3180 మంది పరీక్షలకు హాజరు కాగా, 2083 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.5 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 439 మంది పరీక్షలకు హాజరు కాగా, 277 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 63.1 ఉందని వివరించారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ముత్యంపేట పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఎఫ్ఏ క్యూబ్ ప్రకారం తూకం వేసిన బస్తాలను వెనువెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని, రైతుల నుండి ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను తీసుకుని వెంటనే ఓపిఎంఎస్‌నందు వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈయన వెంట సంఘ అడాప్షన్ ఆఫీసర్ నిజాముద్దీన్, ఎమ్మార్వో వీర్ సింగ్, డిటీ ఉమాపతి, పిఎసిఎస్ సిఈవో రమేష్ తదితరులు ఉన్నారు.



### వినోద్ కుమార్‌తోనే

# కరీంనగర్ అభివృద్ధి

బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్ తరపున నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** విద్యావంతుడు, ప్రజా సమస్యలపై కొట్లాడే దమ్మున్న నాయకుడు, ఆపదలో అండగా కొండంత ధైర్యం చెప్పే మనసున్న నాయకుడు బోయినపల్లి వినోద్ కుమార్‌ను కరీంనగర్ ఎంపిగా గెలిపించాలని బిఆర్ఎస్ విద్యార్థి ఉద్యమ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, కెంసారం తిరుపతి, సుధగోని శ్రీనాథ్‌గౌడ్‌లు అన్నారు. బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరపున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కేవలం మత రాజకీయాలు చేస్తుంటారని, అభివృద్ధిపై బండి సంజయ్‌కి అసలు సోయి లేదన్నారు. విద్యార్థులు, యువత మేల్కొని పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకయినటువంటి బోయినపల్లి వినోద్‌కుమార్‌నే భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కరీంనగర్‌కు బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చి హైదరాబాద్ మహానగరంతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేశాడన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిపై విజన్ కలిగిన వ్యక్తి వినోద్ కుమార్ మాత్రమేనన్నారు. బండి సంజయ్ ఐదేళ్ల పదవి కాలంలో ఒక్క బడి కానీ గుడి కానీ తేలేదన్నారు. వినోద్ కుమార్ వస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. బడుగు బలహీన నిరుపేద వర్గాల ప్రజలకు వినోద్ కుమార్ అండగా ఉంటారన్నారు.

